# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 14, జనవరి 2026 16 పేజీలు





# సీతక్క ఆదేశాలు.. బేఖాతర్!

## డిప్యూటీ సీఎం పర్యటన సాక్షిగా ప్లాస్టిక్ వ్యర్థాలకు నిప్పు

అటవీ ప్రాంతాన్ని కాపాడాల్సిందేనన్న మంత్రి సీతక్క ఆదేశాలకి అధికారులు తూట్లు.

2 లో..

- జాతరలో ప్లాస్టిక్ నియంత్రణకు పూర్తిస్థాయి బ్రేక్ లేనట్టేనా..
- ప్లాస్టిక్ రహిత మేడారం జాతర నిర్వహణ ఉత్తి మాటలేనా...
- జాతర పరిసర ప్రాంతాల్లో ప్లాస్టిక్, గాజు వ్యర్థాలకి నిప్పు.
- పారిశుధ్యం పట్టని పంచాయతీ అధికారులది కాదా తప్పు..
- అటవీ సంరక్షణపై అటవీశాఖ అధికారులకి కలగదా కనువిప్పు..
- "ప్లాస్టిక్ రహిత మేడారం" నినాదాలు గోడపత్రికలకే పరిమితమా..?



ములుగు జిల్లా క్రైమ్, బ్యూరో ప్రభాతవార్త



2 లో..

# ముమ్మాయమ్మ దేవాలయానికి మోక్షమెప్పుడు

- దేవాలయ నిర్మాణంలో కాకతీయుల ఆనవాలు
- ప్రతాప రుద్రుడు కాలంనాటిదిగా ప్రచారం
- నేడు భూమిలో కుచుంచుకు పోతున్న ఆలయం
- దేవాలయ చరిత్ర వెలికి తీయాలంటున్న గ్రామస్థులు
- మంత్రి, ప్రభుత్వ సలహాదారుడు సందర్శించినా లేని ఫలితం
- ప్రభుత్వం ఆదేశాలు పెడచెవిన పెట్టిన పురావస్తు అధికారులు

వరంగల్ సిటి, ప్రభాతవార్త

కాకతీయుల పరిపాలనలో భక్తులతో విరాజిల్లిన ముమ్మాయమ్మ దేవాలయం. గుడి నిర్మాణంలో దర్శనం ఇస్తున్న కాకతీయులను పోలిన రాతి కట్టడాలు. కాకతీయుల రాజ్య పరిపాలనలో యుద్ధాలకు వెళ్లే సమయంలో ముమ్మాయమ్మ దేవతను దర్శించుకుని పూజలు పురస్కారాలు చేసి వెళ్ళే వారని నానుడి. ప్రతాపరుద్రుడు కాలం వరకు పూజలతో మొక్కులతో ఉండేదని దేవాలయానికి ప్రత్యేక చరిత్ర కలదు. ముమ్మాయమ్మ దేవాలయం ఆనవాళ్లు లేకుండా పోతున్నాయని స్థానిక మండల ప్రజలు చేస్తున్నారు. గతంలో పురావస్తు శాఖ మంత్రి, తెలంగాణ ప్రభుత్వ సలహాదారుడు దేవాలయాన్ని సందర్శించిన



2 లో..

# 2047 వికసిత్ భారత్ లక్ష్యంగా బీజేపి ప్రభుత్వం

## కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్

హన్మకొండ బ్యూరో.జనవరి13.(ప్రభాత వార్త)

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి వారిని కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ దర్శించుకున్నారు. స్వామివారికి ప్రీతి పాత్రమైనడి గుమ్మడికాయ మొక్కు చెల్లించుకొని మీడియాతో మాట్లాడారు. కోరిన కోరికలు తీర్చే కొరమీసాలతో కొలువైన దేవుడు వీరభద్రస్వామి అని, ఏ కష్టాలు, కోరికలు ఉన్న స్వామి వారిని మొక్కుకుంటే తీరుతాయన్నారు. సమాజానికి, దేశానికి, ప్రజలకు ద్రోహం చేసే వారిని సంహారం చేసి గుణపాఠం చెప్పి, అలాంటి వారిని మార్చే దేవుడు వీరభద్రస్వామి అన్నారు. రాష్ట్రంలో ,దేశంలో ప్రజలందరూ సుభిక్షంగా సంతోషంగా ఉండాలని నిండు మనసుతో స్వామి వారిని మొక్కుతున్ననన్నారు. ఎలాంటి చెడు లేకుండా, ఎలాంటి శత్రుత్వం లేకుండా దేశం,

# మంత్రి సీతక్క ఆదేశాలు భేఖతార్..

**ములుగు జిల్లా క్రైమ్, బ్యూరో ప్రభాతవార్త**

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుద్దిల్ల శ్రీధర్ బాబు, సీతక్క, కొండా సురేఖ,అడ్లూరి లక్ష్మణ్ లు ఆదివారం(జనవరి 11) మేడారం జాతర అభివృద్ధి పనుల పర్యవేక్షణకు వచ్చారు.ఆ సమయంలో మేడారం ఆర్టీసీ బస్టాండ్ వెనుక ఉన్న ప్రాంతంలో ప్లాస్టిక్ గాజు వ్యర్థాలకు నిప్పు పెట్టిన వైనం మేడారం వచ్చిన భక్తులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసింది.అటవీ ప్రాంతాన్ని కాపాడాల్సిందేనని మంత్రి సీతక్క స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ, మేడారం జాతరలో అవి అధికారుల వద్ద నీటి మీద రాతలుగా మారుతున్నాయన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.జాతర సందర్భంగా ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నియంత్రించాల్సిన అవసరం ఉన్నా, క్షేత్రస్థాయిలో ఆచరణ కనిపించడంలేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**జాతరలో ప్లాస్టిక్ నియంత్రణకు పూర్తిస్థాయి బ్రేక్ లేనట్టేనా..**

మేడారం అటవీ ప్రాంతంలో శనివారం ఏ.ఎస్.ఆర్ సేవా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో“ప్లాస్టిక్ వాడకండి – పర్యావరణాన్ని పరిరక్షి ంచండి” అనే గోడపత్రికలు,“జాతరకు వచ్చే భక్తులు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకండి” అనే కరపత్రాలను మంత్రి సీతక్క శనివారం (జనవరి 10) ఆవిష్కరించింది. ఈ ఆవిష్కరణ జరిగిన 24 గంటలకే మంత్రి సీతక్క ఆదేశాలకు తూట్లు పొడిచిన పంచాయతీ అధికారులపై భక్తులు అసహనంగా ఉన్నారు.ఆదివారం మంత్రుల పర్యటన సందర్భంగా మీడియా కవరేజ్ గా వచ్చిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు,వివిధ శాఖల అధికారులకు మధ్యాహ్నం హరిత హోటల్ ప్రాంగణంలో ప్లాస్టిక్ కవర్లతో కూడిన ప్లేట్లు, ప్లాస్టిక్ గ్లాసుల్లో మంచినీరు అందించడం అధికారుల చిత్తశుద్ధికి అద్దం పడుతోందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**వనదేవతల సాక్షి గా కాలుష్యం కోరల్లో మేడారం..**

ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయిన అటవీ ప్రాంతంటోర్నడో సైక్లోన్ ప్రభావంతో ఇప్పటికే మేడారం ప్రాంతంలో గత సంవత్సరం వందల ఎకరాలలో వేలకొద్ది చెట్లు నేలమట్టమయ్యాయి.ఈ పరిస్థితుల్లో లక్షల టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు అటవీ ప్రాంతాన్ని మరింతగా కలుషితం చేస్తున్నాయని పర్యావరణవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ప్లాస్టిక్ వ్యర్థాల కారణంగా మేడారం గ్రామంతో పాటు చుట్టుపక్కల పల్లెల ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారని స్థానికులు వాపోతున్నారు.క్యాన్సర్, టీబీ, శ్వాస కోశ వంటి వ్యాధులు ప్రభలుతున్నాయి.,భూగర్భ జలాలు కలుషితం అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**“ప్లాస్టిక్ రహిత మేడారం“ కేవలం నినాదాలకే పరిమితమా...?”**

ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలకి ప్రతీకగా నిలిచిన మేడారం భవిష్యత్తును పంచాయతీ అధికారుల నిరక్ష ్య ధోరణి ప్రశ్నార్థకం చేస్తున్నదని మేడారం సమ్మక్క సారలమ్మ భక్తులు పేర్కొంటున్నారు.ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించేందుకు విస్తృత ప్రచారం చేయాల్సిన జిల్లా పంచాయతీ అధికారులు పట్టనట్టు వ్యవహరిస్తుండడంపై భక్తులు, స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.పర్యావరణ పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాల్సిన శాఖలే విధుల పట్ల నిరక్ష ్యం, బాధ్యతారాహిత్యంతో వ్యవహరించడం వల్ల మేడారం పరిసర పచ్చని వనాలు కాలుష్యపు కోరల్లోకి నెట్టబడుతున్నాయని ఆందోళన చెందుతున్నారు. ప్లాస్టిక్ రహిత మేడారం“ కేవలం నినాదాలకే పరిమితమా..? అని వనదేవతల దర్శనానికి వచ్చే భక్తులు సంబంధిత శాఖ అధికార యంత్రాంగాన్ని ప్రశ్నిస్తున్నారు.

**పర్యావరణం పచ్చగా ఉంటేనే చరిత్రపుటల్లో మేడారం వెయ్యేళ్లు**

కోటి మందికి పైగా భక్తులు రానున్న మేడారం జాతరకు ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన అభివృద్ధి పనులు చేపడుతోంది.మంత్రి సీతక్క మేడారంలోనే మకాం వేసి పనుల పర్యవేక్షణ చేస్తున్నారు.జిల్లా కలెక్టర్ దివాకరా టి.ఎస్ ఎప్పటికప్పుడు అధికారులను ఆదేశిస్తూ ఉన్నప్పటికీ అది వారికి చెవిటోడి చెవిలో శంఖం ఊడినట్టుగా వ్యవహరించడంతో సర్వత్రా విమర్శలు వెలువెత్తు తున్నాయి.చరిత్రపుటల్లో మేడారం మూలవాసుల చరిత్రను శిలలపై సజీవంగా చెక్కించిన మహోన్నత ఘనత మంత్రి సీతక్కకి దక్కుతుందని భక్తులు అంటున్నారు.మేడారం పేరు మరో వెయ్యేళ్లు చరిత్ర పుటల్లో నిలవాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయాలకు, సమ్మక్క సారలమ్మ జాతరను ప్రపంచానికి చాటి చెప్పాలన్న ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యలకు,ఆదివాసీ చరిత్రకు ప్రతిరూపమే మేడారమన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాటలకు ఈ చర్యలు విరుద్ధంగా ఉన్నాయని వారు పేర్కొంటున్నారు.త్యాగం, తెగువకు ఆదివాసీ ఆత్మగౌరవ ప్రతీకగా నిలిచిన సమ్మక్క సారలమ్మల చరిత్రను శిలా రూపంలో నేటి తరాలకు అందించాలన్న మంత్రి సీతక్క ఆశయాలకు కూడా అధికారుల రూపంలో గ్రహణం పడుతోంది.

# శ్రీరాం నగర్ ఎల్ ఐ జి ఫ్లాట్లకు 20 వరకు దరఖాస్తుల స్వీకరణ

## 23న లాటరీ ద్వారా కేటాయింపు

**ఖమ్మం, జనవరి 13, ప్రభాత వార్త:**

స్థానిక శ్రీరాం నగర్ లో సుప్రభాత్ ఇన్ ఫ్రా ప్రాజెక్ట్స వారి భాగస్వామ్యంతో హౌసింగ్ బోర్డు నిర్మించిన ఎల్ ఐ జి ఫ్లాట్ల కోసం జనవరి 20 వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరిస్తామని, 23 వ తేదీన లాటరీ ద్వారా కేటాయిస్తామని హౌసింగ్ బోర్డు చీఫ్ ఇంజనీర్ జి.వి.రమణా రెడ్డి తెలిపారు. ఈ ఫ్లాట్లను అల్పాదాయ వర్గాల ప్రజలకు మాత్రమే కేటాయించాలన్న ప్రభుత్వం నిర్ణయం మేరకు, ప్రజల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తూ డిసెంబర్ నెలలో నోటిఫికేషన్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈ నెల 10 వ తేదీన వీటికి లాటరీ నిర్వహించాల్సి ఉన్నప్పటికీ అనివార్య కారణాల వల్ల వాయిదా వేశారు. ఈ ప్రాజెక్టులోని ఎల్ ఐ జి ఫ్లాట్లకు సంబంధించిన అప్రోచ్ రోడ్డు విషయంలో ఏర్పడిన సమస్య కారణంగా , అనేక మంది దరఖాస్తు చేయడానికి ముందుకు రాలేదని, ఈ నేపథ్యంలో ఫ్లాట్ల కేటాయింపు ప్రక్రియను తాత్కాలికంగా వాయిదా వేసి, సుప్రభాత్ ప్రాజెక్ట్స నుంచే ఎల్ ఐ జి బ్లాక్ లకు రాకపోకలు సాగించేందుకు వీలుగా, కొన్ని కట్టడాలను అధికారులు కూల్చి వేశారని తెలిపారు. అర్హులైన వారి నుండి మరోసారి దరఖాస్తులను స్వీకరిస్తున్నామని చీఫ్ ఇంజనీర్ పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న వారు జనవరి 20 వరకు మీ సేవా కేంద్రాల్లో తమ దరఖాస్తులను సమర్పించవచ్చన్నారు. కేటాయింపు ప్రక్రియకు సంబంధించిన లాటరీని బ్లాక్ ల వారీగా కాకుండా ఈ ప్రాజెక్టులోని అన్ని ఫ్లాట్లకు కలిపి ఒకేసారి నిర్వహిస్తామన్నారు. తమకు నచ్చిన బ్లాక్ పేరును దరఖాస్తులో పొందుపరచాల్సిన అవసరం లేదని తెలియచేశారు. సుదీర్ఘ కాలం తరువాత అల్పాదాయ వర్గాల ప్రజల కోసమే ప్రత్యేకంగా అందుబాటులోకి తెచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# చిత్తడి నేలలను గుర్తించాలి

## పటిష్ట కార్యాచరణతో అమలు చేయాలి

## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద దేవి

వరంగల్ కలెక్టరేట్ జనవరి 13 ప్రభాతవార్త



చిత్తడి ననేలలను గుర్తించడానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద దేవి అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్లో జరిగిన వెట్ ల్యాండ్ గుర్తింపు, పరిరక్షణకు వివిధ శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశం జిల్లా అటవీశాఖ అధికారి అనుజ్ అగర్వాల్ తో కలిసి కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు జిల్లాలో చిత్తడి నేలలు, దాని ప్రాముఖ్యత చిత్తడి నేలల నోటిఫికేషన్ ఆవశ్యకత గురించి వివరించారు. కమిటీ సభ్యులు క్షేత్ర స్థాయిలో పర్యటించి చిత్తడి నేలల డేటాను సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వెట్ ల్యాండ్ పరిమితి స్పష్టంగా తెలిసేలా సర్వే శాఖ సహకారంతో పట్టా భూములు సర్వే నంబర్లు స్పష్టంగా తెలిసేలా పొందుపరచాలని అన్నారు. ఇళ్లల్లో స్వభావ మార్పు చేయకుండా నిర్మాణ వ్యర్థాలు శుద్ధి చేయని వ్యర్థాలు వేయకుండా పర్యవేక్షించాలని అన్నారు. డీఎఫ్ఓ అనూజ్ అగర్వాల్ మాట్లాడుతూ చిత్తడి భూముల జియో ట్యాగింగ్ చేస్తున్నామని, ఆయా భూముల్లో నిర్మాణాలు పరిశ్రమల ఏర్పాటుకు అనుమతి ఉండదని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, ఆర్డీవోలు, తదితరులు పాల్గొన్నారు

# ముమ్మాయమ్మ దేవాలయానికి మోక్షమెప్పుడు

(మొదటి పేజీ తరువాయి..)

పునఃరాభివృద్ధికి అడుగు ముందుకు పడలేదని చెబుతున్నారు. పురావస్తు శాఖ వారు ఈ దేవాలయానికి సంబంధించిన పరిశోధనలు జరిపి గుడికి సంబంధించిన చరిత్రను వెలికి తీయాలని ఆదేశాలిచ్చారని అంటున్నారు. పురావస్తు శాఖ మాత్రం ప్రభుత్వ ఆదేశాలను పెడ చెవిన పెట్టడంతో నేడు ముమ్మాయమ్మ దేవాలయం భూమిలో కుదించుకుపోతూ దర్శనం ఇస్తోంది.

**దేవాలయ చరిత్ర**

ఖిలా వరంగల్ మండలం మామునూరు (కుమారుపల్లి) గ్రామంలో కాకతీయుల కాలం నాటి ముమ్మయమ్మ దేవాలయం నేడు కనుమరుగవుతుంది. దాదాపు కొన్ని శతాబ్దాల(900 సంవత్సరాలు)చరిత్ర కలిగినదిగా దేవాలయానికి పేరు ఉందని గ్రామాస్తులు తెలుపుతారు. కాకతీయుల రాజైన ప్రతాప రుద్రుడు వరకు పూజలతో విరాసిల్లిన దేవాలయం నేడు భూమి లోపలికి కృంగిపోవడంతో ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

**పురావస్తు శాఖ నిర్లక్ష ్యం**

దాదాపు 40 సంవత్సరాల క్రితం అప్పటి పురావస్తు శాఖ మంత్రి పివి రంగారావు(1984లో) దేవాలయాన్ని సందర్శించారు. పురావస్తు శాఖ చొరవ చూపి దేవాలయం యొక్క చరిత్రను వెలికి తీయాలని ఆదేశాలిచ్చారు. అతని అనంతరం తెలంగాణ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ సలహాదారుడు డా.పాపారావు (201617లో) కూడా ముమ్మాయమ్మ దేవాలయాన్ని సందర్శించి భూమిలో కుదించుకుపోతున్న దేవాలయం ఆధారాలు సేకరించాలని తెలిపారు. పురావస్తు శాఖ తూతూ మంత్రంగా పనులను మొదలుపెట్టి మధ్యలోనే వదిలేసి, ఇంతవరకు గుడికి సంబంధించిన చరిత్ర ఆనా వాళ్ళను వెలికి తీసే పని చేయడం లేదని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. దాదాపు 1000 సంవత్సరాలు చరిత్ర గలిగిన దేవాలయం వాస్తవాలు తెలుసుకోవాలని గ్రామస్తులు ఉత్తేజంగా ఉన్న పురావస్తు శాఖ వాళ్ళు అటువైపు కూడా తొంగి చూడకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది.

**దేవాలయ చరిత్ర కోసం ఎంతో శ్రమించాను : ఎర్ర విజయ్ కుమార్ మాజి సర్పంచ్**

ముమ్మాయమ్మ దేవాలయం పేరుతోనే ఈ ఊరికి మామునూరు పేరు వచ్చిందని చరిత్ర ఉంది. దేవాలయ చరిత్ర కోసం ఎంతో కష్ట పడ్డాను, గ్రామ సర్పంచ్ గా ఉన్న సమయంలో చాలా మంది అధికారులను కలువడం జరిగింది. 2003 సంవత్సరం లో వరంగల్ పురావస్తు శాఖ అధికారి జయప్రద చూసి వెళ్ళారు. ఎలాంటి ప్రయత్నం చేయలేక తర్వాతి కాలంలో తెలంగాణ ప్రభుత్వ సలహాదారుడు డాక్టర్ పాపారావు సందర్శించారు. ఆ సమయంలో గుడి చరిత్ర వెలికి తీసే ప్రయత్నంలో ఊరు ప్రజలను వారితో పని చేయడానికి,సహాయం కోసం ఏకం చేసానని జ్ఞాపకాలను పంచుకున్నారు.

# 2047 వికసిత్ భారత్ లక్ష్యంగా బీజేపి ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి..)

సమాజం మంచిగా ఉండాలని ఆకాంక్షి ంచారు. 2047 వికసిత్ భారత్ లక్ష ్యంగా దృఢ సంకల్పంతో పనిచేస్తున్న ప్రధాని మోడీకి స్వామి వారి ఆశీర్వాదం ఉండాలని కోరారు. అగ్ర రాజ్యాల్లో భారత దేశాన్ని చేర్చాలని ప్రయత్నం చేస్తున్న ప్రధానికి స్వామి వారు శక్తిని, సామర్థ్యాన్ని ఇవ్వాలన్నారు. స్వామివారి ఆశీస్సులతో భారతదేశం అభివృద్ధి



చెందిన దేశంగా ఎదగాలన్నారు. వీరభద్ర స్వామి ఈ ప్రాంతానికే దేవుడు కాదని తెలంగాణ, ఆంధ్రా, ఇతర రాష్ట్రాల నుండి వేలాది మంది భక్తులు వస్తారన్నారు. దేవాలయంలో ఉన్న చిన్న చిన్న సమస్యలు పరిష్కరించి, దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. సంక్రాంతి అంటే పంటల పండుగే కాదు సనాతాన ధర్మంతో ముడిపడిన పండుగ అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు పెట్టిన వారికి, గెలిచిన వారికి, పాల్గొన్న వారికి అభినందలు తెలిపారు.

# జనగామకు రాజకీయ వలసపక్షి పల్లా..!

**- జిల్లాను కాకుండా ప్రయత్నించింది మీపార్టీ, మీ ఎమ్మెల్యేకాదా..!!**
**- కడియంపై అబండాలు వేస్తే సహించేది లేదు**
**- కాంగ్రెస్ అడ్డా జనగామ**
**- జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు**



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

జనగామ జిల్లా తరలిపోయేందుకు కడియం శ్రీహరి ప్రయత్నిస్తున్నాడని అడ్డగోలు మాటలు మాట్లాడుతూ అబండాలు వేస్తున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి వ్యాఖ్యలను జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు తీవ్రంగా ఖండించారు. మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతితో కలిసి మారజోడు రాంబాబు మాట్లాడుతూ పల్లా రాజేశ్వర్‌రెడ్డి రాజకీయ వలసపక్షి అని, జనగామను అభివృద్ధి చేయడానికి ఒక కంకణం కట్టుకుని వచ్చినట్టు లేరని, జనగామను రాజకీయ ప్రయోగశాలగా గత కొన్నిసంవత్స రాలుగా వివిధపార్టీలు వినియోగించుకుని స్థానికేతరులతో ఈ ప్రాంతం ఎమ్మెల్యేలుగా కొనసాగబడుతుందన్నారు. అందులో భాగంగా కేసీఆర్‌కు దగ్గరైన పల్లా రాజేశ్వర్‌రెడ్డి నల్గొండ జిల్లాలో ఎంపీగా నిలబడి ఆతరువాత రెండుసార్లు ఎమ్మెల్సీగా ఉండి ఎమ్మెల్సీ పదవి ఉండగానే ఎమ్మెల్సీ కంటే ఎమ్మెల్యేగా ఎక్కువలాభం ఉంటుందని, తిరిగి కేసీఆర్ సీఎం అవుతాడనే ఆశతోనే కోట్లరూపాయలు ఖర్చుపెట్టి రాజకీయచదరంగం ఆటఆడి జనగామ టికెట్ తెచ్చుకున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి వందలకోట్లు ఖర్చుపెట్టి గెలిచిన సంగతి మనందరికి తెలిసిన విషయమే నన్నారు.

ఐతే వందలకోట్లు ఖర్చుపెట్టినవాడు వేలకోట్లు సంపాదించుకోవడానికి వస్తాడే తప్పా అభివృద్ధి చేయడన్నారు. అభివృద్ధి పేర నియోజకవర్గ ప్రజలను మభ్యపెట్టేందుకే ఆయన మాట్లాడుతారన్నారు. కాగా, విద్యావంతులైన పల్లా రాజేశ్వర్‌రెడ్డి.... సాధనసమితి ఆధ్వర్యంలో అన్నిపార్టీల వారు జేఏసీ వేసుకుని సాధన సమితి ఆధ్వర్యంలో సాధించుకున్న జిల్లా జనగామ అని, జనగామ జిల్లాకు అన్నిసరిపోను మండలాలు ఉన్నాకూడా మీపార్టీకి చెందిన ముత్తిరెడ్డి సిద్దిపేట జిల్లా కావడానికి అమ్ముడుపోయి జనగామ జిల్లా కురుమ సామాజిక వర్గానికి, జిల్లా ప్రజలకు చెందిన కొమురవెల్లి మల్లన్నను దానంచేసిన ఘనత బీఆర్ఎస్‌పార్టీకి, ముత్తిరెడ్డికి దక్కిందన్నారు. కొమురవెల్లి, మద్దూరు, చేర్యాల మండలాలను సిద్దిపేట జిల్లాలో కలిపిన మూర్ఖులు మీ బీఆర్ఎస్‌పార్టీ వారన్నారు. తపాస్‌పల్లి రిజర్వాయర్‌ను కూడా చుక్కనీరు అందకుండా తరలించింది మీ పార్టీకి చెందిన ముత్తిరెడ్డికాదా అని ప్రశ్నించారు.

జనగామ జిల్లాను కాకుండా మరొక జిల్లాకు మీ ప్రాంతానికి చెందిన మండలాలను ఇచ్చింది మీ ఎమ్మెల్యే, మీ పార్టీ అని ఆగ్రహం వ్యక్తంచేశారు. కానీ కడియం శ్రీహరి పెద్దమనుసుతోటి ఉపముఖ్యమంత్రి హోదాలోఉండి స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ప్రజలు హన్మకొండ దగ్గరలో ఉంటుందని, జనగామకు జఫర్‌గడ్, చిల్పూరు మండల ప్రజలు వ్యతిరేకించినా కూడా వారికి నచ్చచెప్పి స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గాన్ని కడియం శ్రీహరి జనగామ జిల్లాలో కలపడానికి ఒప్పుకున్న తరువాతనే జనగామ జిల్లా సాంకేతికంగా ఏర్పడడానికి కారణమైన విషయాన్ని పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఒకసారి గుర్తెరగాలన్నారు. కానీ, కడియం శ్రీహరి కుట్రచేస్తున్నారని, జిల్లాను తీసేయడానికి ప్రయత్నిస్తున్నాడని అబండాలు వేస్తే ఈమేజ్ పెరుగుతందనుకుంటున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారని, ఒక్కసారి కడియం శ్రీహరి కావాల్సుకుని పదినిముషాలు సమయం తీసుకుని జనగామ నియోజకవర్గంపై దృష్టిపెడితే మున్సిపల్ ఎన్నికల్లో మీ బీఆర్ఎస్‌పార్టీ ఎక్కడ ఉంటుందో గుర్తుంచుకోవాలని హెచ్చరించారు.

అభివృద్ధి ప్రధాత అయిన కడియంశ్రీహరిపై లేనిపోని అబండాలువేయడం, అవగాహనలేని స్థాయికి మించిన మాట్లాడడం సరికాదని, కేటీఆర్ వచ్చినప్పుడు కూడా ఒకటి రెండు మూడు స్థానాలు మావే అని చెబుతున్నారని, మీ స్థానం ఏమిటో మున్సిపల్ ఎన్నికల్లో చూద్దాం అన్నారు. కాంగ్రెస్ గడ్డ అయిన జనగామ ఇది అని, ఇంకోసారి కడియం శ్రీహరిని జనగామ జిల్లా పోతుందని మున్సిపల్ ఎన్నికల్లో దుష్ప్రచారం చేస్తే సహించేది లేదని, కాంగ్రెస్‌పార్టీ తరుపున తీవ్రంగా హెచ్చరించారు.

సమావేశంలో టిపిసిసి మెంబర్ చెంచారపు శ్రీనివాసరెడ్డి, అధ్యక్షులు లోక్కుంట్ల ప్రవీణ్, మాజీ మార్కెట్ ఛైర్మెన్, ఎర్రమల్ల సుధాకర్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ వేమళ్ల, సత్యనారాయణ రెడ్డి, డాక్టర్ రాజమౌళి, ఆర్‌టీఏ మెంబర్ అభి గౌడ్, మహిళాకాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికేఇందిరా,వంగాల మల్లారెడ్డి, ఆలేటి సిద్ది రాములు, కొత్త కరుణాకర్‌రెడ్డి, ఉడతరవి, జక్కుల వేణు, బోట్ల శ్రీనివాస్, బీసీ బోట్ల నర్సింగరావు, పిట్టల సతీష్, చింతకింది మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## అశ్వరావుపల్లిలో జేసీ పర్యటన



**రఘునాథపల్లి, జనవరి 13 ప్రభాతవార్త :**

ఇందిరా మహిళాశక్తి పథకంలో భాగంగా రెండుమెగావాట్ల సోలార్ పవర్‌ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు సోమవారం అడిషనల్ కలెక్టర్ బెన్‌షాలోమ్ క్షేత్రస్థాయిలో భూమిని పరిశీలించారు. మండలంలోని అశ్వరావుపల్లి గ్రామంలో భూమిని పరిశీలించి భూమి కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ ఫణికిషోర్ తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు భద్రత కొత్త చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**చిట్యాల, జనవరి 13 ప్రభాతవార్త**

: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలుపరుస్తున్న రోడ్డు భద్రత కొత్త చట్టాలపై వాహనదారులు అవగాహన కలిగి ఉండాలని సిఐ మల్లేష్ అన్నారు. మంగళవారం ఎస్సై శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ ప్రోగ్రాం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చేప్పారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి, ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంచడానికి తెలంగాణ పోలీస్ శాఖ రూపొందించిన ఒక భారీ ప్రచార ఉద్యమం అని పేర్కొన్నారు. యంత్రాలు పాడైతే రిపేర్ అవుతాయనీ , ప్రాణాలు పోతే తిరిగి రావని గుర్తు చేశారు ప్రధానంగా ప్రమాదాల కారణంగా తెలంగాణలో ఏటా సుమారు 7,500 మంది రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారనీ పేర్కొన్నారు. హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ పెట్టుకోవడం వంటి ప్రాథమిక నియమాలపై పౌరులను చైతన్య పరచడం జరుగుతుందని వ్యాఖ్యానించారు. డిఫెన్సివ్ డ్రైవింగ్ రక్షణాత్మక డ్రైవింగ్ విధానాన్ని ప్రోత్సహించడం జరుగుతుందని చెప్పారు. కార్యక్రమాలలో సాంకేతి కత వినియోగం, ట్రాఫిక్ ఉల్లంఘనలను గుర్తించడానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఏఐ ఆటోమేటిక్ చలాన్ల విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టడం జరిగిందని చెప్పారు. చలాన్లపై డిస్కౌంట్లు ఉండవనీ,ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారికి జరిమానాలపై ఇకపై ఎటువంటి రాయితీలు ఉండవని పేర్కొన్నారు. ఆటోమేటిక్ జరిమానాల, నిబంధనలు అతిక్రమిస్తే జరిమానా సొమ్ము నేరుగా వాహనదారుడి బ్యాంక్ ఖాతా నుండి లూటీ అయ్యేలా టెక్నాలజీని తీసుకువచ్చినట్లు సిఐ వివరించారు. రోడ్డు భద్రత నియమాలపై పాఠ్యాంశంగా చేర్చబోతుందని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుప రాదని, సెల్ఫోన్ వాడుతూ డ్రైవింగ్ చేయరాదని సూచనలు చేశారు. ప్రభుత్వ ఆదేశాలను ఖాతరు చేయని వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సమ్మిరెడ్డి ,హెడ్ కానిస్టేబుల్ యాకయ్య, కానిస్టేబుల్స్ సందీప్, లాల్ సింగ్, రంజిత్ లు గ్రామ పాలకవర్గం , వాహనదారులు, యువకులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## క్రీడలతో దేహదారుఢ్యం..



**నర్మెట, జనవరి 13 ప్రభాతవార్త :**

చదువుతోపాటు అన్ని రంగాల్లో యువత రాణించాలని, క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు దేహదారుఢ్యం కలుగుతుందని శివశంకర్ ఫర్టిలైజర్ యజమాని ప్రసాద్, టిఆర్ఎస్ నాయకుడు, రజక సంఘం అధ్యక్షుడు ప్రజ్ఞాపురం అంజయ్య అన్నారు సంక్రాంతి వేడుకల్లో భాగంగా మోడల్ స్కూల్లో ఏర్పాటుచేసిన క్రికెట్ క్రీడల సందర్భంగా క్రీడాకారులకు ప్రసాద్ 50 దుస్తులు అంజయ్య 25వేల రూపాయలు క్రికెట్ కిట్ కోసం మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కమలాకర్‌రెడ్డి, మహేశ్వరం రాధాకృష్ణ, కల్లూరి గణేష్, ప్రజ్ఞాపురం నరసింహులు, రొయ్యలరాజు, కొండం హరీష్, చిలుమోజు రాజు, కందకట్ల బిక్షపతి, బాపిరాజు, యూత్ సభ్యులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## చైనా మాంజాలపై నిషేధం ఉంది..

**బచ్చన్నపేట, జనవరి 13 ప్రభాతవార్త :**



చైనా మాంజాలపై నిషేదం ఉందని, ఎవరైనా అమ్మకం చేసినా.. వాడినా.. వారిపై కఠిన మైన చర్యలను తీసుకుంటామని ఎస్ఐ హమీద్ హెచ్చరించారు. మంగళవారం ఎస్ఐ హమీద్ మాట్లాడుతూ చైనీస్ మాంజా అంటే నైలాన్, సింథటిక్, గాజు పూత పూసిన దారం, ఈ చైనా మాంజాలపై నిషేధం ఉందని, చాలా పదునుగా ఉండడం వల్ల మెడలకు, ముఖాలకు తగిలితే తీవ్ర గాయాలు చేసి ప్రాణాలు తీస్తుందని తెలిపారు. వీటి వల్ల పక్షులు వీటికి చిక్కుకుని తీవ్రంగా గాయపడి చనిపోతాయని, దీనిపై దేశవ్యాప్తంగా నిషేధం ఉందని, దీనిని ఉపయోగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పతంగులను కాటన్ దారలతోనే ఎగురవేయాలని ఎస్ఐ సూచించారు.

## వెల్దిలో మండలస్థాయి కబడ్డీక్రీడలు ప్రారంభం



**రఘునాథపల్లి, జనవరి 13 ప్రభాతవార్త :**

రఘునాథపల్లి మండలం వెల్దిగ్రామంలో మండలస్థాయి కబడ్డీ క్రీడలను సర్పంచ్ సింగిరెడ్డి సునిత శ్రీనివాస్‌రెడ్డి మంగళవారం ఘనంగా ప్రారంభించారు. గ్రామీణ యువత శారీరక దృఢత్వం, క్రీడాస్ఫూర్తిని పెంపొందించుకోవడానికి కబడ్డీ వంటి సంప్రదాయ క్రీడలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు అలవడతాయని పేర్కొన్నారు. మండలస్థాయి కబడ్డీ పోటీలను ఏర్పాటు చేసిన నిర్వాహకులు, గ్రామపెద్దలు, యువకులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా క్రీడలకు పూర్తిస్థాయిలో తమ మద్దతు అందిస్తామని సర్పంచ్ సింగిరెడ్డి సునిత శ్రీనివాస్ హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ ఏడ్ల బాలరాజు, వార్డు సభ్యులు జీడికంటి నాగరాజు, సింగపురం అఖిల్, కావటి చందు తదితరులు పాల్గొన్నారు.

## దబ్బగుంటపల్లి గ్రామాభివృద్ధికి కృషి

**బచ్చన్నపేట, జనవరి 13 ప్రభాతవార్త :**

దబ్బగుంటపల్లి గ్రామం అభివృద్ధికి కృషి చేస్తానని సర్పంచ్ కొంతం చంద్రకళస్వామి అన్నారు. దబ్బకుంటపల్లి గ్రామంలో సర్పంచ్ కొంతం చంద్రకళస్వామి గ్రామానికి నూతన స్ట్రీట్ లైట్స్ వేయించారు. ఇందులో భాగంగా బిఆర్ఎస్ గ్రామఅధ్యక్షులు బండకింది చంద్రమౌళి, వార్డు సభ్యులు నీలంసిద్దులు, ఎలక్ట్రీషియన్ రాములు, వాటర్ మెన్ యాదయ్య, శంకరయ్య, ఎదు అశోక్, చంద్రయ్య, సోమయ్య గ్రామస్థులు పాల్గొన్నారు.

# కాటారం వార్త

## ప్రతి ఇంటిలో సంక్రాంతి సిరిసంపదలు నింపాలి

**-రైతన్నను గౌరవించే గొప్ప పండుగ సంక్రాంతి**

**-కొత్త వెలుగులతో ప్రజల జీవితాలు వికసించాలి**

**-జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



జిల్లా ప్రజలందరికీ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ భోగి, సంక్రాంతి మరియు కనుమ పండుగలను పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలుగువారి అతిపెద్ద పండుగ అయిన సంక్రాంతి ప్రతి ఇంటిలో సిరిసంపదలు, ఆయురారోగ్యాలు నింపాలని ఆకాంక్షి ంచారు. ప్రకృతిని ప్రేమించే, రైతన్నను గౌరవించే గొప్ప పండుగ సంక్రాంతి అని ఆయన తెలిపారు. కొత్త ఆశలు, కొత్త వెలుగులతో ప్రజలు జీవితాలను ప్రారంభించాలని కోరారు. పంట చేతికి వచ్చిన ఆనందంలో రైతులు జరుపుకునే ఈ పండుగ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు మరింత పునరుత్తేజాన్ని అందించాలని ఆకాంక్షి ంచారు. పండుగను కుటుంబ సభ్యులు, స్నేహితులతో ఆనందంగా జరుపుకుంటూనే భద్రతా నియమాలు పాటించాలని సూచించారు. కొత్త ఏడాదిలో జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ భోగి, సంక్రాంతి, కనుమ పండుగలు జిల్లా ప్రజలందరి జీవితాల్లో కొత్త కాంతులు నింపాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకాంక్షి ంచారు.

## నాణ్యతతో పనులు చేపట్టాలి

**-సర్పంచ్ లంగారి రాజు ఆదేశాలు**

**-సర్వాయిపేటలో ఉపాధి హామీ పనుల పరిశీలన**

**-కూలీల సమస్యపై ఆరా..**

పలిమెల, జనవరి 13, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలంలోని సర్వాయిపేట గ్రామ పంచాయతీ పరిధిలో కొనసాగుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఇజిఎస్) పనులను మంగళవారం స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామ సర్పంచ్ లంగారి రాజు, ఉప సర్పంచ్ కుమ్మరి శంకరమ్మ, పంచాయతీ కార్యదర్శి దుర్గం రాంబాబు కలిసి పనులు జరుగుతున్న తీరును పర్యవేక్షించారు. ఈసందర్భంగా సర్పంచ్ రాజు పని స్థలంలో ఉన్న కూలీలతో ముఖాముఖి మాట్లాడారు. కూలీల రోజువారీ హాజరు, వేతనాల చెల్లింపులో ఏవైనా జాప్యం జరుగుతుందా..? అని ఆరా తీశారు. పని స్థలంలో కూలీలకు తాగునీరు, నీడ వంటి కనీస సౌకర్యాల కల్పనపై మేట్లకు దిశానిర్దేశం చేశారు. కూలీలకు ఏవైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే తమ దృష్టికి లేదా పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకురావాలని సూచించారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి దుర్గం రాంబాబు మాట్లాడుతూ..ఉపాధి మహీ పనులను నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాల ప్రకారం చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. రికార్డులను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని, పనుల్లో పారదర్శకత పాటించాలని సూచించారు. ఈసందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ..ఉపాధి హామీ పథకం గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆర్థికంగా అండగా నిలవడమే కాకుండా, గ్రామాభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ

## ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు పటిష్ఠమైన చర్యలు

**-ఇసుక కోసం "మన ఇసుక వాహనం" యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి..**

**- ట్రాన్స్‌పోర్ట్ అధికారులు నిరంతరం తనిఖీలు చేపట్టి ఓవర్ లోడింగ్‌లను గుర్తించాలి..**

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**-ఇసుక అక్రమ రవాణా చేపడితే కఠిన చర్యలు తీసుకుంటాం..**

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**

ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు పటిష్ఠమైన చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం ఐడీఓసీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఎస్పీ సిరిసెట్టి సంకీర్త్‌తో కలిసి రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్, రవాణా, టీజీఎండీసీ తదితర శాఖల అధికారులతో ఇసుక అక్రమ రవాణాపై చేపట్టాల్సిన చర్యలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి గతంలో మాన్యువల్ కూపన్ల ద్వారా ఉచితంగా ఇసుక అందించామని, ఇకపై ఆ విధానాన్ని పూర్తిగా నిలిపివేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ఇకపై జిల్లాలో ఇసుక అవసరమైన లబ్ధిదారులు తప్పనిసరిగా "మన ఇసుక వాహనం" యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఈ విధానం ద్వారా ఇసుక పంపిణీలో పారదర్శకత పెరుగుతుందని తెలిపారు. త్వరలోనే తహసీల్దార్లు, టీజీఎండీసీ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలపై విశ్లేషణ చేస్తామని అన్నారు. జిల్లాలోని ఇసుక రీచ్‌లను గుర్తించేందుకు ఇరిగేషన్, టీజీఎండీసీ అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించాలని ఆదేశించారు. ట్రాన్స్‌పోర్ట్ అధికారులు నిరంతరం తనిఖీలు చేపట్టి ఓవర్‌లోడింగ్‌లను గుర్తించి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇసుక అక్రమ రవాణా, అక్రమ నిల్వలు, అక్రమ విక్రయాలపై కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీ సంకీర్త్ మాట్లాడుతూ..ఇసుక అక్రమ రవాణా చేపడితే కఠిన చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు. జిల్లాలోని వాగుల నుంచి అక్రమంగా ఇసుక తరలించినా, అక్రమ డంపులు ఏర్పాటు చేసినా చర్యలు తప్పవని తెలిపారు. పోలీసులతో కలిసి నిరంతరం తనిఖీలు చేపడతామని, చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు మరింత ముమ్మరం చేస్తామని తెలిపారు. ఇసుక రీచ్‌లు, వాగుల నుంచి ఇసుక తరలించే ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షి స్తామని, అక్రమ ఇసుక రవాణా చేస్తే వాహనంతో పాటు సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో అటవీశాఖ అధికారి నవీన్ రెడ్డి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ పడాల అశోక్ కుమార్, రవాణా అధికారి సంధాని, ఆర్డీఓ హరి కృష్ణ, ఇరిగేషన్ శాఖ ఈఈ బసవ ప్రసాద్, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ గంద్ర నవీన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక బాధ్యత చాటుకున్న ఎర్రగుంటపల్లి యువత

**-స్పీడ్ బ్రేకర్లకు రంగులు వేసి ప్రమాదాల నివారణకు కృషి**

**-కాటారం జాతీయ రహదారిపై ఎర్రగుంటపల్లి యువత వినూతన్న కార్యక్రమం..**

**-అధికారుల నిర్లక్ష్యాన్ని బాధ్యతగా మార్చుకున్న ఎర్రగుంటపల్లి యువత**

కాటారం, జనవరి 13, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం గ్రామ పంచాయతీ పరిధిలోని జాతీయ రహదారిపై ఎర్రగుంటపల్లి యూత్ ఆధ్వర్యంలో మంగళవారం అభినందనీయమైన సామాజిక సేవా కార్యక్రమంను మంగళవారం నిర్వహించారు. ఎర్రగుంటపల్లి యూత్ అధ్యక్షుడు ఇప్పలపల్లి దేవేందర్ నేతృత్వంలో యువకులు రోడ్డుపై ఉన్న స్పీడ్ బ్రేకర్లకు తెల్ల రంగువేసి వాహనదారుల క్షేమం కోసం పాటుపడ్డారు. కాటారం మీదుగా భూపాలపల్లి, కాళేశ్వరం, మంథని వెళ్లే ప్రధాన రహదారిపై ఇటీవల స్పీడ్ బ్రేకర్‌లను ఏర్పాటు చేశారు. అయితే వీటికి ఎటువంటి ప్రమాద హెచ్చరిక బోర్డులు లేకపోవడంతో పాటు రంగులు వేయకపోవడంతో రాత్రి వేళల్లో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా స్పీడ్ బ్రేకర్‌లు ఉన్న విషయం గమనించక వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయి. ప్రస్తుతం ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర అయిన మేడారం సమ్మక్క–సారలమ్మ జాతర సమీపిస్తుండడంతో ఈ రహదారి గుండా భక్తుల తాకిడి విపరీతంగా పెరగనుంది, దీనిని దృష్టిలో ఉంచుకుని, వాహనదారులు ఎటువంటి ప్రమాదాలకు గురికాకుండా ఉండాలని, ఎర్రగుంటపల్లి యూత్ సభ్యులు నడుం బిగించారు. సొంత ఖర్చులతో స్పీడ్ బ్రేకర్లకు తెల్లటి రంగులు వేసి, దూరం నుంచే అవి వాహనదారులకు తెలిసేలా ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు రామిళ్ల కిరణ్, వార్డు సభ్యులు మానెం రాజబాబు, కొండపర్తి జ్యోతి–రవి పాల్గొని యువతను అభినందించారు. రోడ్డు భద్రతపై యువత చూపిన ఈ చొరవను స్థానిక ప్రజలు, వాహనదారులు ప్రశంసిస్తున్నారు. వీరితో పాటు మైనార్టీ సెల్ మండల యూత్ అధ్యక్షుడు ఎండి ముబీన్, మాచర్ల రాజనారాయణ, శ్రీరాముల రజనీకాంత్, రహీం, సమర్పన్, ఇతర యువజన సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఆదర్శ విద్యార్థుల ఎంపిక

కాటారం, జనవరి 13, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలో ఇటీవల జరిగిన అథ్లెటిక్స్ పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచి మండలకేంద్రంలోని ఆదర్శ హై స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. 60 మీటర్ల రన్నింగ్‌లో అండర్ 8 ఇయర్స్ విభాగంలో హర్షిత్ విజేతగా నిలువగా, అండర్ 10 ఇయర్స్ విభాగంలో రిషి ద్వితీయ స్థానంలో, అండర్ 12 ఇయర్స్ విభాగంలో రఘు ద్వితీయ స్థానం, అండర్ 14 ఇయర్స్ విభాగంలో అభి కుమార్ విజేతగా నిలిచారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ పూతల సమ్మయ్యలు బహుమతులు అందజేశారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులను, కోచ్ కార్తీక్, వెంకటేష్‌లను ఆదర్శ విద్యా సంస్థల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ కృషితలు అభినందించారు.

## బాధిత కుటుంబాలకు చెక్కులను అందజేత



నల్లబెల్లి, జనవరి 13, ప్రభాతవార్త

మండల కేంద్రానికి చెందిన పత్తి సమ్మక్కతో పాటు మడిపెద్ది సరస్వతి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందడంతో ఇందిరాక్రాంతి పథకం ద్వారా మథర్‌థెరిస్సా మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఆ బాధిత కుటుంబాలకు స్థానిక నాగెల్లి జ్యోతి ప్రకాష్ చేతుల మీదుగా చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుమ్మడి వేణు, గ్రామైఖ్య సంఘాల సహాయకులు రవీందర్, ప్రసాద్, అరుణ, కమ్యూనిటి కోఆర్డినేటర్ యాకుబ్, వివిధ గ్రామాల గ్రామైఖ్య సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన గ్రామాభివృద్ధి కమిటిని ఏర్పాటు చేయాలి



నల్లబెల్లి, జనవరి 13, ప్రభాతవార్త

నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన గ్రామాభివృద్ధి కమిటి కాలం తీరిపోయి నెలలు గడుస్తున్నాయని వెంటనే సర్పంచ్ నూతన గ్రామాభివృద్ధి కమిటిని ఏర్పాటు చేయాలని కోరుతూ సర్పంచ్ నాగెల్లి జ్యోతి ప్రకాష్‌లకు కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బత్తిని మహేష్ ఆధ్వర్యంలో మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా మహేష్ మాట్లాడుతూ ప్రస్తుతం కొనసాగుతున్న గ్రామాభివృద్ధి కమిటి కాల పరిమితి తీరి సుమారు సంవత్సర కాలం గడుస్తుందని ఇది గమణించి నూతన సర్పంచ్ వెంటనే నూతన గ్రామాభివృద్ధి కమిటిని ఏర్పాటు చేయాలని కోరినట్లు ఆయన పేర్కొన్నారు. వీరి వెంట స్థానిక నాయకులు మాసంపెల్లి ప్రభాకర్, కొండి అశోక్, గాజు బిక్షపతి, కోల లింగయ్య, పరికి పవన్, మాసంపెల్లి అఖిల్, పొడేటి కిషోర్, కోడూరి సిద్దు, కన్నెబోయిన సురేష్, బత్తిని హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన తక్కళ్లపల్లి



నర్సంపేట, జనవరి 13, ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి, నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపల్లి రవీందర్‌రావు మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. తక్కళ్లపల్లి రవీందర్‌రావును కేటిఆర్ సాదరంగా బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఆయనతో పాటు పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు పార్టీలో చేరారు. అనంతరం మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావును మర్యాదపూర్వకంగా కలిశారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అవినీతి, అరాచకాలకు చెక్‌పెట్టాలని, ప్రజాప్రభుత్వం పేరుతో ప్రజలను కాంగ్రెస్ నాయకులు దోపిడి చేస్తున్నారన్నారు.

## ఘనంగా దేవాలయ వార్షికోత్సవ వేడుకలు



చెన్నారావుపేట, జనవరి 13, ప్రభాతవార్త

మండలంలోని లింగగిరి గ్రామంలోని శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఆలయం ఏర్పడి పది సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా వేడుకలను కన్నుల పండుగగా చేపట్టారు. ఆలయ నిర్మాణ దాత స్వర్గీయ దొడ్డ మోహన్‌రావు బందువులు అయిన దొడ్డ కవిత విజయ్‌కుమార్, ఉడుత అన్నపూర్ణ సాంబశివుడు దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామికి అభిషేకం నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే ప్రతి యేట మాదిరిగానే జాతర నిర్వహణకు తమ వంతు సహకారం ఉంటుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మెడబోయిన రజిత కుమారస్వామి, ఉపసర్పంచ్ సప్పిడి హైమ, మాజీ సర్పంచ్ భాస్కర్, రాజన్న, ప్రభాకర్, బాబు, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## కోనాపురంలో విద్యుత్ సమస్యల పరిష్కారం



చెన్నారావుపేట, జనవరి 13, ప్రభాతవార్త

మండలంలోని కోనాపురం గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలను అధికారులు పరిష్కరించడంతో రైతులు సంతోషం వ్యక్తం చేశారు. స్థానిక ఎడ్ల రంగారెడ్డి వ్యవసాయ బావి వద్ద ట్రాన్స్‌ఫార్మర్, ఇతర సమస్యలు ఏర్పడ్డాయి. దీంతో రైతులు ఇబ్బందులు పడసాగారు. కాగా ఇట్టి విషయంపై ఇదే గ్రామానికి చెందిన దొంగల రాజ్‌కుమార్ అనే రైతు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు స్పందించిన కలెక్టర్ సంబంధిత విద్యుత్ శాఖను ఆదేశించింది. దీంతో నర్సంపేట డీఈ తిరుపతి, నెక్కొండ ఎడిఇ శ్రీధర్, వరంగల్ ఏడిఇ నాగమల్లీశ్వరి, ఇంచార్జి ఏడిలు మంగళవారం గ్రామానికి చేరుకున్నారు. పాత ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించి వంద హెచ్‌పి గల నూతనట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. సమస్య తెలవగానే స్పందించి అధికారులు గ్రామానికి చేరుకొని చర్యలు తీసుకోవడంతో గ్రామస్తులు, రైతులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్‌మెన్, సిబ్బంది ప్రవీణ్, బుచ్చిబాబు, రైతులు బోనాల భద్రయ్య, అన్నెబోయిన శ్రీనివాస్, బాబు, సారంగం, దొంగల అశోక్, మండల సాంబయ్య, బోనాల మల్లయ్య, ఉన్నారు.

## పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు...

మొగుళ్లపల్లి, జనవరి13: ప్రభాత వార్త:



మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలలో రోడ్డు నియమ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గతంలో రోడ్డు ప్రమాదం వల్ల తమ కుటుంబంలోని వ్యక్తులను కోల్పోయిన వారిచే మండల ప్రజలకు యాక్సిడెంట్ గల కారణాలు యాక్సిడెంట్ అయిన తర్వాత వాళ్ళ కుటుంబం లో ఎదుర్కొంటున్న ఇబ్బందులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అశోక్లా సర్పంచ్ విజయరవీందర్, పంచాయతీ కార్యదర్శి నరేష్, పోలీసు సిబ్బంది వెంకటయ్య, విజయ్ పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరమార్శించిన బిఆర్ఎస్ నాయకులు.



చిట్యాల, జనవరి 13 ప్రభాతవార్త:

మండలంలోని నవాబుపేట గ్రామానికి చెందిన ఓర్స్ కొండయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ నాయకులు మంగళవారం పరామర్శించి, ఓదార్చారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులకు నిత్యవసర సరుకులు, బియ్యం పంపిణీ చేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో బి ఆర్ఎస్ నాయకులు సాదా రాజు, దేవునూరి మనోహర్, పర్లపల్లి భద్రయ్య, నరేష్, మహేష్, బిక్షపతి, సారయ్య, హైమత్, రఫీ, రాములు, రహీం, శ్రీనివాస్, రాంబాబు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వం గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలి. మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి.



చిట్యాల, జనవరి 13 ప్రభాతవార్త:

మండలంలోని గోపాలపురం గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడి ఆధ్వర్యంలో కబడ్డీ క్రీడలను ఏర్పాటు చేశారు. ఈ మేరకు మంగళవారం మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి కబడ్డీ క్రీడలను ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకుని, కబడ్డీ ఆడి ఆకట్టుకున్నారు. గెలుపొందిన ఎస్ వి పి ఎస్ ఓడి తల స్కూల్ క్రీడాకారులకు రూ 10 0116, ద్వితీయ స్థానంలో నిలిచిన జడలు పేట జట్టుకు రూ 5016 నగదు బహుమతిని అందజేశారు. కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో డిసీసీ అధ్యక్షునికి ఘన సన్మానం..

మహదేవపూర్, జనవరి 13, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బట్టు కరుణాకర్‌ను కాళేశ్వరంలో మహాదేవపూర్ మండల యూత్ నాయకులు ముల్కాల మనోజ్ రెడ్డి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అక్బర్ ఖాన్, మండల ఎస్సి సెల్ అధ్యక్షులు లేతకరి రాజబాబు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కామిడి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మేడారం మహాజాతరకు మహా ప్రణాళిక

**రూ.251 కోట్లతో అభివృద్ధి పనులు.**

**3 కోట్ల మంది భక్తుల రాకకి సన్నాహాలు.**



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** ఈనెల 28 నుంచి 31వ తేదీ వరకు జరిగే మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు ఈసారి దాదాపు మూడు కోట్ల మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉందని రాష్ట్ర మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మంత్రి సీతక్క వెల్లడించారు. కుంభమేళాకు మించి ఘనంగా జాతర నిర్వహించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం అన్ని శాఖల సమన్వ యంతో విస్తృత ఏర్పాట్లు చేస్తోందన్నారు. డా. బీ.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్ష సమావేశంలో మంత్రులు మాట్లాడుతూ, జాతర ఏర్పాట్లకు మొత్తం రూ.251 కోట్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంజూరు చేశారని తెలిపారు. మౌలిక వసతులు, రహదారులు, రవాణా, భద్రత, పారిశుద్ధం, తాగునీరు, వైద్య సేవలు వంటి అన్ని విభాగాల్లో పకడ్బందీ ఏర్పాట్లు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, గత జాతరతో పోలిస్తే ఈసారి భక్తుల సంఖ్య భారీగా పెరిగే అవకాశం ఉందని, ఏ ఒక్క భక్తుడికీ ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జాతరను రాష్ట్ర ప్రభుత్వానికి జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చే విధంగా నిర్వహించా లని సూచించారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ, జాతరతో పాటు గద్దెల పునరుద్ధరణ పనులను కూడా వేగవంతంగా పూర్తి చేస్తున్నామని తెలిపారు. రోజుకు కనీసం 40 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నం దున టాయిలెట్లు, తాగునీరు, శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అన్ని శాఖల కార్యదర్శులతో ప్రత్యేక వాట్సాప్ గ్రూప్ ద్వారా నిరంతర పర్యవేక్షణ చేస్తున్నామని చెప్పారు. ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు మాట్లాడుతూ, జాతర ఏర్పాట్లను ముఖ్యమంత్రి స్వయంగా పర్యవేక్షిస్తున్నా రని, పనులు సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ట్రాఫిక్ నియంత్రణకు డ్రోన్ల వినియోగం, భక్తుల సమాచారం కోసం ప్రత్యేక యాప్, క్యూ.ఆర్ కోడ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

ములుగు వార్త

## సమ్మక్క సారక్క జాతర లోగో ఆవిష్కరణ.

ములుగు జిల్లా బ్యూరో ప్రభాతవార్త.



మేడారం సమ్మక్క సారలమ్మ జాతర లోగోను మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సీతక్క, సి.ఎస్ రామకృష్ణారావు, పలు శాఖల అధికార యంత్రాంగం హైదరాబాదులోని బిఆర్ అంబేద్కర్ భవన్ లో మంగళవారం ఆవిష్కరించారు.

# సీఎం మేడారం పర్యటనను విజయవంతం చేయాలి

**ములుగు కాంగ్రెస్ నేతల పిలుపు.**

**జనవరి 18, 19న జాతర శాశ్వత పనుల పునర్నిర్మాణ ప్రారంభం**



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** మేడారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని ములుగు జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షుడు వంగ రవి యాదవ్, ములుగు మండల ఇంచార్జి బొక్క సత్తిరెడ్డి పిలుపు నిచ్చారు. మంగళవారం ములుగు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ములుగు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండీ. చాంద్ పాషా ఆధ్వర్యంలో మండల ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన నేతలు, జనవరి 18, 19 తేదీల్లో మేడారం జాతర శాశ్వత పనుల పునర్నిర్మాణ ప్రారంభోత్స వానికి ముఖ్యమంత్రి రానున్న నేపథ్యంలో కార్యకర్తలు, ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా మాట్లాడిన రాజేందర్ గౌడ్, రవి యాదవ్, సత్తిరెడ్డి మాట్లాడుతూ మేడారం జాతరను ప్రపంచ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చేలా అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. సమ్మక్క-సారలమ్మల పోరాట స్ఫూర్తి ప్రతి ఒక్కరిలో ఉద్యమ భావనను నింపాలని అన్నారు. జాతర వైభవం ప్రపంచం నలుమూలల చేరేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పల్లె జైపాల్ రెడ్డి, మత్స్యశాఖ జిల్లా అధ్యక్షుడు కంబాల రవి, జిల్లా అధికార ప్రతినిధి, సర్పంచ్ మునిగేపల్లి కుమార్ గౌడ్, ములుగు మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గుంటోజు పావని తదితర జిల్లా, మండల, గ్రామస్థాయి నాయకులు పాల్గొన్నారు.

## జీవంతరావుపల్లిలో ముగ్గుల పోటీలు

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.



సంక్రాంతి పండుగ సంద ర్భంగా ములుగు మున్సిపాలిటీ పరిధి లోని జీవంతరావుపల్లి గ్రామంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ ఆధ్వర్యంలో మహిళలు, యువ తులు, చిన్నారులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. గ్రామ మహిళలు, యువతులు, చిన్న పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆకట్టుకునే ముగ్గులు వేశారు. పోటీల్లో విజేతలను అనుభవం కలిగిన వారితో ఎంపిక చేసి, గెలుపొందిన వారికి మంత్రి సీతక్క చేతుల మీదుగా బహుమతులు అందజేస్తామని భానోత్ రవిచందర్ తెలిపారు. పోటీల్లో పాల్గొన్న వారందరికీ బహుమతులు అందజేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ అలోత్ దేవ్ సింగ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి ఆంగోత్ వంశీ, యూత్ నాయకులు కిషోర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క-సారక్క సీతక్క పాట.. ప్రీ లాంచ్ వేడుక

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.



హైదరాబాద్ ప్రజాభవన్ లో మంత్రి సీతక్క చేతుల మీదుగా ప్రీ లాంచ్ ఈవెంట్..2026 మేడారం మహా జాతర పై పాట సీడీని ఆవిష్కరించిన మంత్రి సీతస్కమ్మక్క-సారలమ్మ జాతరను ప్రతిబింబించే పాట సీడీని రాష్ట్ర మంత్రి సీతక్క మంగళవారం ప్రజాభవన్‌లో ఆవిష్కరించారు. మనసు పొరలను తాకే పల్లె మట్టి పదాలతో, జానపద రీతిలో పాటకి ప్రాణం పోసి.. గజ్జ కట్టిన ప్రముఖ జానపద కళాకారుడు, గాయకుడు సింగారం చిన్నోడు గద్దం సంతోష్ తన బృందంతో కలిసి సమ్మక్క-సారక్క జాతర సందర్భంగా ప్రత్యేకంగా "సమ్మక్క సారక్క సీతక్క పాట" ను రచించి, పాడి, వీడియో రూపంలో చిత్రీకరించారు. తెలంగాణ కుంభమేళాగా పేరొందిన ఈ మహా జాతర ఆత్మస్వరూపాన్ని ప్రతిబింబించేలా ఈపాట రూపొందినట్లు తెలిపారు. ఈ పాటలో మంత్రి సీతక్క స్వయంగా తన గాత్రం కలిపి, సమ్మక్క-సారక్కలపై తనకు ఉన్న అపార భక్తి భావోద్వేగాన్ని వ్యక్తపరిచారు. గద్దం సంతోష్ బృందం రూపొందించిన ఈ పాటను రాష్ట్ర ప్రజలంతా ఆదరించాలని ఆకాంక్షిస్తూ, కళాకారులకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గద్దం సంతోష్, బత్తుల నందకుమార్, విజయ్, బృందంలోని కళాకారులు పాల్గొన్నారు.

## పసర గ్రామపంచాయతీ ఆవరణంలో ముగ్గుల పోటీలు

**సర్పంచ్ భూక్య సుమల**

**గోవిందరావుపేట ప్రభాతవార్త** మంగళవారం నాడు సంక్రాంతి పండుగ సందర్భంగా, పసర గ్రామపంచాయతీ ఆవరణంలో గ్రామ సర్పంచ్ భూక్య సుమలత, ఉప సర్పంచ్ సప్పిడి సంజన ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా,పసర హై స్కూల్ టీచర్ కుమ్మరిపాలెం జ్యోతి, తాడ్వాయి స్కూల్ టీచర్ బానోత్ సునీత, పసర ఇరువై ఐదు సంవత్సరాలుగా అనుభవం ఉన్న సీనియర్ అంగన్వాడి టీచర్ కొంజేటి పద్మ లు జడ్జిలుగా నిర్వహించడం జరిగింది. ముగ్గుల పోటీలలో గ్రామ మహిళలు ఎంతో ఉత్సాహంగా పాల్గొని,తమ కళా ప్రతిభను ప్రదర్శించారు. ఈ పోటీలో మొదటి బహుమతి మోపిదేవి నాగమణి, ద్వితీయ బహుమతిగా రాయబారపు అనూష, తృతీయ బహుమతిగా చల్ల పద్మ, వీరితోపాటు మొదటి వరుసలో ఉన్న వీరికి, అలాగే పసర గ్రామ మహిళలకు 20 మంది మహిళలకు షీల్డను షీల్డ్ లను సర్పంచ్ సుమలత, ఉప సర్పంచ్ సప్పిడి సంజన చీరలు అందజేశారు. ఈ సందర్భంగా సుమలత మాట్లాడుతూ, పసర వర్తక సంఘం అడిగిన వెంటనే ముగ్గుల పోటీల ఈ కార్యక్రమానికి సహకరించారని, వర్తక సంఘానికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో ఇలాంటి ఉత్సాహాన్ని ఇచ్చే కార్యక్రమాలు చేసినప్పుడు గ్రామంలో ఉన్న వివిధ షాప్ యజమానులు గ్రామపంచాయతీకి సహాయంగా ఉండడం, సంక్రాంతి పండుగ సందర్భంగా చీరలను బహుమానం చేయడం చాలా సంతోషంగా ఉందని ఆమె అన్నారు. అదేవిధంగా భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించేటప్పుడు మహిళలు ఎక్కువగా సంఖ్యలో పాల్గొని, ఇంకా విజయవంతం చేస్తూ మహిళల ముగ్గులు వేయడంలో మన తెలుగు సంస్కృతిని తెలియజేస్తూ, మన పాడి పంటలను కాపాడుకునే విధంగా నలుగురికి తెలియజేసే లాగా ఉండాలని, తెలుగు వారికి గౌరవాన్ని తెచ్చే విధంగా ఉండాలని, సంక్రాంతి పండగపసర నాగారం గ్రామ ప్రజలు ఆనందంగా జరుపుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పసర నాగారం గ్రామపంచాయతీ సెక్రటరీ శరత్, జూనియర్ అసిస్టెంట్ శ్వేత,వార్డ్ మెంబర్స్ గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం

### సిఐ ముత్యం రమేష్
### అరైవ్ అలైవ్-2026 పై వెంకటాపురం
### పోలీసుల అవగాహన కార్యక్రమం

**వెంకటాపురం ప్రభాత వార్త** రోడ్డు భద్రత పై అవగాహన కల్పించేందుకు అరైవ్ అలై వ్ కార్యక్రమం చేపట్టినట్లు సిఐ ముత్యం రమేష్ ఎస్సై కొప్పుల తిరుపతి అన్నారు. మంగళవారం వెంకటాపురం రోడ్డు భవనాల విశ్రాంతి భవనం యందు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించ బడుతున్న అరైవ్ అలైవ్2026 రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ను ఉద్దేశించి సి ఐ ముత్యం రమేష్ మాట్లాడారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, ప్రాణ నష్టాన్ని నివారించడం, ప్రతి పౌరుడిలో బాధ్యతాయుతమైన డ్రైవింగ్ ప్రవర్తనను పెంపొందించ డమేనని తెలిపారు. రోడ్డు ప్రమాదాల కారణంగా అనేక కుటుంబాలు తమ కుటుంబ సభ్యులను, బంధువులను కోల్పోతున్న దురదృష్టకర పరిస్థితులు ఎదురుకుంటున్నారన్నారు.ఎస్సై కొప్పుల తిరుపతి మాట్లాడుతూ ప్రయాణం సురక్షితంగా – ప్రతి వ్యక్తి సజీవంగా గమ్యానికి చేరుకోవాలి" అనే ముఖ్య లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహించబడుతోందని స్పష్టం చేశారు. రోడ్లపై ప్రయాణించే వాహనదారులు, ప్రయాణికులకు ముఖ్య సూచనలు తెలియ జేశారు:.. ద్విచక్ర వాహనదారులు , వెనుక కూర్చునే వ్యక్తి తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి... కారులో ముందు వెనుక సీట్లలో ప్రయాణించే వ్యక్తి హెల్మెట్ ధరించాలి. .. వాహనం నడుపుతున్న సమయంలో మొబైల్ ఫోన్ వినియోగించరాదు. .. మద్యం సేవించి వాహనం నడపరాదు. .. సిగ్నల్ జంపింగ్, తప్పుదారి ప్రయాణం అధిక వేగంతో వాహనాలు నడపరాదు. .. పాదచారుల భద్రతను గౌరవిస్తూ జీబ్రా క్రాసింగ్‌ను తప్పనిసరిగా



వినియోగించాలని సూచించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ ప్రజలందరూ రోడ్డు భద్రతా నియమాలను స్వచ్ఛందంగా పాటించాలని తెలియచేసారు. ఒక చిన్న నిర్లక్ష్యం ఒక కుటుంబాన్ని జీవితాంతం బాధలో ముంచుతుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.అత్యవసర పరిస్థితుల్లో వెంటనే 112 నంబర్‌కు కాల్ చేసి సహాయం పొందవచ్చని తెలిపారు. ప్రమాదం జరిగిన తరువాత తొలి "గోల్డెన్ అవర్" సమయంలో సరైన వైద్య సహాయం అందితే అనేక ప్రాణాలు రక్షించబడతాయని ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు.ప్రతి పౌరుడు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించినప్పుడే ప్రమాద రహిత సమాజం సాధ్యమవుతుందని తెలిపారు. "హెల్మెట్ – సీట్‌బెల్ట్ – సురక్షిత ప్రయాణం = సజీవంగా గమ్యం" అనే నినాదంతో అరైవ్ అలైవ్-- 2026 కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో పోలీస్ శాఖతో కలిసి ప్రతి ఒక్కరూ సహకరించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమం లో పోలీస్ శాఖ తో పాటు వెంకటాపురం సర్పంచ్ తాటి సరస్వతి, ఉప సర్పంచ్ షేక్ సన్నీ, నూగూరు సర్పంచ్ ఇండ్ల శ్రీను, మీడియా మిత్రులు, రాజకీయ నాయకులు, ఆటో డ్రైవర్ యూనియన్ మరియు ద్విచక్ర వాహనదారులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం

### ప్రతి ప్రయాణం సురక్షితంగా గమ్యం
### చేరడం రోడ్డు ప్రమాదాల అవగాహన కార్యక్రమంలో
### ఎస్ ఐ రాజ్ కుమార్



**ప్రభాతవార్త ఏటూర్ నాగారం జనవరి 13 ;** రోడ్డు ప్రమాదాల నివార ణే లక్ష్యమని , ప్రతి ప్రయాణం సురక్షితంగా గమ్యం చేరుకోవడమే ముఖ్య మని ఎస్సై రాజ్ కుమార్ అన్నారు . తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడుతున్న "తిళిళి।జుని తిలి।జుని – 2026" రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం స్థానిక గ్రామపంచాయతీ వద్ద నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్ఐ రాజ్ కుమార్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, ప్రాణ నష్టాన్ని నివారించడం మరియు ప్రతి పౌరుడిలో బాధ్యతాయుతమైన డ్రైవింగ్ ప్రవర్తనను పెంపొందించడమేనని తెలిపారు. రోడ్డు ప్రమాదాల కారణంగా అనేక కుటుంబాలు తమ కుటుంబ సభ్యులను, బంధువులను కోల్పోతున్న దురదృష్టకర పరిస్థితుల నేపథ్యంలో, "ప్రతి ప్రయాణం సురక్షితంగా – ప్రతి వ్యక్తి సజీవంగా గమ్యానికి చేరుకోవాలి" అనే ముఖ్య లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహించబడుతోందని స్పష్టం చేశారు. రోడ్లపై ప్రయాణించే వాహనదారులు మరియు ప్రయాణికులకు పలు సూచనలు చేశారుద్విచక్ర వాహనదారులు మరియు వెనుక కూర్చునే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి.కారులో ముందు మరియు వెనుక సీట్లలో ప్రయాణించే వారు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలి.వాహనం నడుపుతున్న సమయంలో మొబైల్ ఫోన్ వినియోగించరాదు.మద్యం సేవించి వాహనం నడపరాదు. సిగ్నల్ జంపింగ్, తప్పుదారి ప్రయాణం మరియు అధిక వేగంతో వాహనాలు నడపరాదు. పాదచారుల భద్రతను గౌరవిస్తూ జీబ్రా క్రాసింగ్‌ను తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు.ప్రజలందరూ రోడ్డు భద్రతా నియమాలను స్వచ్ఛందంగా పాటించి, తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఒక చిన్న నిర్లక్ష్యం ఒక కుటుంబాన్ని జీవితాంతం బాధలో ముంచుతుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.అత్యవసర పరిస్థితుల్లో వెంటనే 112 నంబర్‌కు కాల్ చేసి సహాయం పొందవచ్చని తెలిపారు. అలాగే, ప్రమాదం జరిగిన తరువాత తొలి "గోల్డెన్ అవర్" సమయంలో సరైన వైద్య సహాయం అందితే అనేక ప్రాణాలు రక్షించబడతాయని ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు.ప్రతి పౌరుడు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించినప్పుడే ప్రమాద రహిత సమాజం సాధ్యమవుతుందని తెలిపారు. "హెల్మెట్ – సీట్‌బెల్ట్ – సురక్షిత ప్రయాణం = సజీవంగా గమ్యం" అనే నినాదంతో తిళిళి।జుని తిలి।జుని – 2026 కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో పోలీస్ శాఖతో కలిసి ప్రతి ఒక్కరూ సహకరించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఆటో డ్రైవర్ యూనియన్ మరియు ద్విచక్ర వాహనదారులు పాల్గొన్నారు.

## వార్త పత్రిక 2026 క్యాలెండర్ ఆవిష్కరించిన జంగా

**ధర్మసాగర్ జనవరి 13 (ప్రభాత వార్త):**

వార్త పత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాఠకులకు ఉపయోగపడే విధంగా సమాచారంతో పాటు సమాజ హితాన్ని ప్రతిబింబించేలా క్యాలెండర్‌ను రూపొందించడం అభినందనీయమని తెలిపారు.ప్రజలతో పత్రికకు మరింత సన్నిహిత సంబంధం ఏర్పడేలా ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొంటూ, నూతన సంవత్సరంలో వార్తాపత్రిక మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా వార్త బ్యూరో చెరుకు వేణు ప్రసాద్, హనుమకొండ టౌన్ రిపోర్టర్ శ్రీనివాసరావు, కాజీపేట రిపోర్టర్ ప్రవీణ్ కుమార్, ధర్మసాగర్ వార్త రిపోర్టర్ పోలుమారి ప్రపుల్ల కుమార్‌తో పాటు పలువురు ప్రముఖ రాజకీయ నాయకులు, పత్రిక ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని సిగ్నల్ జంపింగ్ అవగాహన కార్యక్రమం

**కాజీపేట్ జనవరి13(ప్రభాతవార్త)** ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ క్షేమంగా గమ్యస్థానాలకు చేరడమే మనందరి లక్ష్యం.జాతీయ రోడ్డు భద్రత మాసోత్స వాల సందర్భంగా కాజీపేట మండలం అయోధ్య పురం లోని గ్రామపంచాయతీ వద్ద మడికొండ పోలీసులు నిర్వహించారు.ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను కచ్చితంగా పాటించి రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలని మడికొండ ఇన్స్పెక్టర్,పుల్యాల.కిషన్ గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు.జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా అయోధ్యపురం గ్రామంలోని మంగళవారం రోజున అవగాహన కార్యక్రమం స్థానిక పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్,పుల్యాల.కిషన్,ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్,పుల్యాల.కిషన్ మాట్లాడుతూ, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం తప్పనిసరిగా పాటించాలని, మద్యం సేవించి వాహనం నడపరాదని, అతివేగం రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణమని తెలిపారు. రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని, చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాంతక ప్రమాదాలకు దారి తీస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## అంతరాష్ట్ర క్రికెట్ టోర్నీ విజేతగా కొంగాల జట్టు

### ధనసరి సూర్య చేతుల మీదుగా విజేతలకు బహుమతి



**ప్రభాత వార్త వాజేడు ములుగు** జిల్లా వాజేడు మండల పరిధిలోని కొంగాల గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా కేపీఎల్ ( కొంగాల ప్రీమియర్ లీగ్ ) ఆధ్వర్యంలో నిర్వహించిన అంతా రాష్ట్ర క్రికెట్ టోర్నీ మెంట్ 15 రోజులపాటు నిర్వహించారు. ఈ టోర్నమెంట్లో 30 జట్లు పాల్గొన్నాయి ఫైనల్ మ్యాచ్ కొంగాల, చర్ల (భద్రాద్రి కొత్తగూడెం జిల్లా) మధ్య జరగగా కొంగాల జట్టు విజయం సాధించి మొదటి స్థానంలో నిలిచింది. రన్నరప్ గా చర్ల జట్టు రెండో స్థానంలో నిలిచింది. జగన్నాపురం జట్టు వాజేడు జట్టుపై ఘనవిజయం సాధించి మూడో స్థానంలో నిలిచింది. ఈ టోర్నీ లో అత్యధిక ప్రదర్శన కనబరిచిన క్రీడాకారులకు బహుమతులు బహుకరించారు మొదటి స్థానంలో నిలిచిన కొంగాల జట్టుకు క్రికెట్ టోర్నీ కప్పుతో పాటు 50 వేల రూపాయల నగదు మంత్రి సీతక్క తనయుడు ధనసరి సూర్య, వాజేడు ఎస్సై జక్కుల సతీష్, కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ చేతుల మీదుగా అందజేశారు. అదేవిధంగా రెండవ స్థానంలో నిలిచిన చర్ల జట్టుకు భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు బహుకరించిన 30 వేల రూపాయలు క్రికెట్ టోర్నీ కప్పును అందజేశారు మూడో స్థానంలో నిలిచిన జగన్నాథపురం జట్టుకు కొంగాల సర్పంచ్ చేతుల మీదుగా పదివేల రూపాయలు టోర్నీ కప్పును అందజేయడం జరిగింది. ఈ టోర్నీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వరంగల్ ప్రైవేట్ వైద్యశాల వైద్యాధికారి కొంగాల గ్రామస్తులకు లక్ష రూపాయల ఉచిత వైద్యం అందిస్తామని ప్రకటించడం జరిగింది. దీనితో అక్కడి ప్రజలు ప్రశంసల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా దసరా సూర్య మాట్లాడుతూ కొంగాల గిరిజన గ్రామం పై నాకెంతో మక్కువ అని ప్రతి ఆట ఇక్కడ నిర్వహించే క్రికెట్ టోర్నీకి నా వంతు సహకారం అందిస్తానని అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు ఇక్కడ ప్రజలకు అందే విధంగా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు అక్కడికి వచ్చిన మహిళలను అభినందిస్తూ సంక్రాంతి పండుగ సందర్భంగా పదివేల రూపాయలు స్వచ్ఛందంగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూత్ లీడర్ దాట్లకాళీ కృష్ణ, సురేష్, కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు గౌరారపు సర్వేశ్వరరావు,గుమ్మడిదొడ్డి సర్పంచ్ బొదేబోయిన భరత్,చెన్నం ఎల్లయ్య,కొంగాల ఉప సర్పంచ్ తోట నగేష్,ఆలం శ్రీకాంత్,రాహుల్, సునీల్,బన్నీ,ఆలం సాయి,ఆలం చింటూ తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద జాతీయ యువజన అవార్డుకి ఎంపికైన సత్య ప్రకాష్ రావు

**జనవరి 13, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని కర్ణాటక కు చెందిన భారత్ మాత అభినందన్ సంఘటన్ వారు స్వామి వివేకానంద జాతీయ యువజన అవార్డు 2026 కు తనను ఎంపిక చేసినట్లు నయీమ్ నగర్ కు చెందిన సర్కార్ బడి పంతులు కూరపాటి సత్య ప్రకాష్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. స్వామి వివేకానంద చూపిన నిస్వార్థ సమాజ సేవ, మానవ విలువలు, మానవ సంబంధాలు, శాంతి, విశ్వ మానవా వలి సోదర భావం అభివృద్ధి చేయుటలో తన యొక్క కృషి అభినందనీయమని భారత్ మాత అభినందన్ సంఘటన వారు పేర్కొన్నట్లు ఆయన తెలిపారు. ఈ అవార్డు రావడం వల్ల తనపై బాధ్యత ఇంకా పెరిగిందని, ప్రస్తుత తరుణంలో అంతరించిపోతున్న విలువలను పెంపొందించుటకు కృషి చేస్తానని సత్య ప్రకాష్ రావు తెలిపారు.

# ముఖ్యమంత్రి గారు మా బకాయిలు చెల్లించండి

జనవరి 13, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్



:ముఖ్యమంత్రి గారు మా బకాయిలు చెల్లించండి అంటూ తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులు హనుమకొండ ప్రెస్ క్లబ్ లో ప్రెస్ మీట్ పెట్టి తమ ఆవేదనను వెలిబుచ్చారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలకపాత్ర పోషించి తెలంగాణ రాష్ట్రం వచ్చే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడి బస్సులు అక్కడ ఆపేసి తెలంగాణ కోసం మా ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాటం చేశామని చివరికి ఇప్పటికీ అనేకమంది ఉద్యోగులు కేసులపై నడుస్తున్నాయని తమ ఆవేదన వెలిబుచ్చారు. మేము రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆర్టీసీ డిపోలలో వివిధ హోదాలలో పనిచేసి రిటైర్డ్ అయిన ఉద్యోగులం. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించి డిపో అభివృద్ధిలో మరియు ఆర్టీసీ అభివృద్ధిలో మా యొక్క పాత్ర సింహభాగం ఉండే విధంగా పోషించి ఆర్టీసీనీ నిలబెట్టాము అని విశ్రాంతి ఉద్యోగుల నాయకులు పట్టాభి లక్ష్మయ్య పాసికంటి మనోహర్ లు అన్నారు. అయితే తాము రిటైర్ అయిన తర్వాత 2017 నుండి ఇప్పటివరకు (09 సం"ల కాలం) రిటైర్మెంట్ సెటిల్మెంట్లు సంస్థ ద్వారా రావలసినవి రాకపోవడం మూలంగా రకరకాల ఇబ్బందులు పడుతున్నాం అని అన్నారు. ముఖ్యంగా ఆర్ పి ఎస్ 2017 అరియర్స్ , 2017 ఏప్రిల్ నుండి 2024 ఏప్రిల్ వరకు రావాల్సిన గ్రాట్యుటి, లీవ్ ఎన్కాష్మెంట్ డిఫరెన్స్ మరియు 2024అక్టోబర్ నుండి 2025 డిసెంబర్ వరకు రావాల్సిన లీవ్ ఎన్కాష్మెంట్ డబ్బులు, సి సి ఎస్ సెటిల్మెంట్లు, ఆగస్టుఖి2025 నుండి డిసెంబర్ఖి 2025 వరకు రావలసిన గ్రాట్యుటీ లాంటి బకాయిలు చట్ట ప్రకారం వెంటనే చెల్లించాల్సి ఉండగా, సమయభావంతో తాత్సర్యం చేసుకుంటూ, ఇప్పటివరకు చెల్లించలేదు. వీటికి తోడు వచ్చే అర కొర పెన్షన్ పత్రాలలో కొన్ని సూక్ష్మ లోపాలు ఉన్నాయని వాటిని ఈపీఎఫ్ఓ వారు తిరస్కరణకు గురిచేసి ఇబ్బందులు పెడుతున్నారు అని అన్నారు. అంతేకాక హయ్యర్ పెన్షన్ కోసం డీ.డీ.లు చెల్లించిన కొందరికి " హయ్యర్ పెన్షన్ " 20 నెలల గడచిననూ ఇంకా సాంక్షన్ చేయడం లేదు. సంస్థ యాజమాన్యం 2013, 2017 వేతన వివరాలను ఈపీఎఫ్ఓ కు పంపకుండా పెన్షన్ పెరిగే అవకాశం లేకుండా చేయడం వల్ల పూర్తిగా నష్టపోతున్నాం అని అన్నారు. ఆర్టీసీలోని రిటైర్డ్ ఉద్యోగులందరం అప్పులు తీరక, అధిక వడ్డీలు చెల్లించలేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతూ కొందరు అకాల మరణం చెందుతున్నారు. పిల్లల పెండ్లిలకు, చదువులకు, అనారోగ్య కారణాలవల్ల చేసిన అప్పులు తీరక మానసిక వేదన చెందుతూ కాలం వెళ్లబుచ్చుచున్నాము అని అన్నారు. ఈ ప్రెస్ మీట్ లో వరంగల్ రీజియన్ విశ్రాంత ఉద్యోగులు పట్టాభి లక్ష్మయ్య, పాసికంటి మనోహర్, అశోక్ రావు, వెంకటయ్య, ఎం.ఎస్.రావు, సదానందం, గూడెల్లి బిక్షపతి, విశ్వనాథం, సోమయ్య, పెద్ది రవీందర్, శివాజీ కోటగిరి, వీరన్న, యాదగిరి స్వామి, ఎల్లయ్య, హయగ్రీవ చారి, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# ఐలోని మల్లన్న శరణు శరణు

. వేలాదిగా తరలివస్తున్న భక్తజనం

నేడు భోగి పర్వదినం

ఐనవోలు,ప్రభాతవార్త

చారిత్రక శైవ క్షేత్రం ఐలోని శ్రీ మల్లికార్జున స్వామి ఆలయం లో మంగళవారం ధ్వజారోణ వేడుక ఘనంగా నిర్వహిం చారు.ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేసి ఆలయ శిఖరంపై కాషాయ ధ్వజం ఎగురవేసి దేవతలను ఆ హ్వానించారు.వేద పండితుల మంత్రోచ్ఛరణలతో కార్యక్ర మాన్ని వైభవోపేతంగా జరిపిం చారు.దీంతో మల్లన్న సన్నిధికి ముక్కోటి దేవతలు చేరుకుం టారనేది భక్తుల విశ్వాసం.స్వామివారికి నూతన వస్త్రాలంకర ణ,విఘ్నేశ్వర పూజ,పుణ్యా వ చనము,ధ్వజారోహణము,మ హాన్యాస పూకపూర్వక ఏకా దశ రుద్రాభిషేకం తదితర కార్యక్రమాలను నిర్వహించగా భక్తులు భక్తిశ్రద్ధలతో తిలకిం చారు.ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలు కనువిందు చేశాయి. మిరుమిట్లు కొలిపే దీప కాంతు లు రాత్రి వేళల్లో సైతం మిట్ట మధ్యాహ్నం తలపించేలా మా రింది. పట్నాలు వేసి..బోనాలు వండి వివిధ ప్రాంతాల నుంచి వచ్చి న భక్తులు ఆలయ ప్రాంగణం లో విడిది చేసి పట్నాలు వేసి భక్తిశ్రద్ధలతో బోనం వండి స్వా మివారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు..మహిళలు బోనాలపై దీపాలు వెలిగించి శివతాండవం చేస్తూ ఆలయం చుట్టూ ప్రదక్షి ణలు చేశారు.స్వామివారిని దర్శిం చుకుని ఒడిబియ్యం వస్త్రాలు, ముత్తయిదు సామగ్రి ముట్ట చెప్పారు.ఒగ్గు పూజారులు పట్నాలు వేసి పూర్వీకులను స్తుతించారు.ఆరాధ్య దైవాన్ని



దర్శించుకునేందుకు భక్తులు రాష్ట్ర నలుమూలల నుండి తరలి రావడంతో ఆలయ ప్రాంగణమంతా భక్తజన సంద్ర మైంది.శివశక్తుల పూనకాలు, నృత్యాలు,ఒగ్గు పూజారు డప్పు చప్పులతో,డమరుక నాదాలతో ఆలయం మార్మో గింది. భక్తుల దర్శనానికి ఎలాం టి ఇబ్బందులు కలగకుండా ఆ లయ అధికారులు తగు జాగ్ర త్తలు తీసుకున్నారు.విధుల్లో ఆయా శాఖ అధికా రులు... రెవెన్యూ,ఎక్సైజ్, వైద్య ఆరో గ్య,పంచాయతీరాజ్,ఆర్డబ్ల్యూ ఎస్,పోలీస్ శాఖ,తదితర శాఖ ల అధికారులు జాతరలో విధు లు నిర్వహిస్తున్నారు కార్యనిర్వహణాధికారి కందుల సుధాకర్,చైర్మన్ క మ్మగొని ప్ర భాకర్,ఎస్ఐ శ్రీని వాస్,ఉప ప్ర ధానార్చకులు పాతర్లపాటి ర వీందర్ ముఖ్య అర్చకులు పా తర్లపాటి శ్రీనివాస్,ఐనవోలు మధుకర్ శర్మ,వేదపండితులు గట్టు పురుషోత్తం శర్మ,విక్రాంత్ వినాయక్ జోషి,అర్చకులు నందనం భాను ప్రసాద్ శర్మ నందనం మధు,ఉప్పుల శ్రీని వాస్,పాతర్లపాటి నరేష్ శర్మ, మడికొండ దేవేందర్ అర్చక సిబ్బంది,ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు

# మున్సిపల్ ఎన్నికల్లో పోటీకి జనసేనపార్టీ సిద్ధం

**ఉమ్మడి వరంగల్ ఎన్నికల ఇంచార్జ్ మాదిరెడ్డి దామోదర్ రెడ్డి**

**జనవరి 13, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

: రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో జనసేనపార్టీ పోటీ చేస్తుందని జనసేనపార్టీ రాష్ట్ర నాయకులు, ఉమ్మడి వరంగల్ జిల్లా ఎన్నికల ఇంచార్జ్ మాదిరెడ్డి దామోదర్ రెడ్డి పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లాలో ఉన్న అన్నీ మున్సిపాలిటీల్లో అభ్యర్థులు సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. ఈ మేరకు పార్టీ ఉమ్మడి జిల్లా ముఖ్య నాయకులతో ఆయన భేటీ అయ్యారు. అనంతరం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో విలేకరులతో మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న జనసేన పార్టీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రతిబింబించేలా ముందుకు సాగుతుందని తెలిపారు. ప్రజలకు జవాబుదారీతనం కలిగిన పాలన అందించడమే జనసేన పార్టీ ప్రధాన లక్ష్యమని వ్యాఖ్యనించారు. గెలుపే లక్ష్యంగా జనసైనికులు పోరాటానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అధినేతకు తెలంగాణ పట్ల, వరంగల్ చరిత్ర పట్ల అపార గౌరవం ఉన్నట్లు పేర్కొన్నారు. పార్టీ యువజన విభాగం రాష్ట్ర అడ్ హాక్ కమిటీ సభ్యులు, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ గాదె పృథ్వీ మాట్లాడుతూ, ఉమ్మడి వరంగల్ జిల్లాలో పార్టీ సంస్థాగతంగా బలోపేతమైందని, మున్సిపల్ ఎన్నికలకు పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. యువత, మహిళలు, సామాన్య ప్రజల సమస్యలను ఎన్నికల అజెండాగా తీసుకుని పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. రాబోయే మున్సిపల్ ఎన్నికలు ప్రజలకు నిజమైన ప్రత్యామ్నాయం అందించే అవకాశమని జనసేన పార్టీ ప్రజల మద్దతుతో విజయవంతంగా ముందుకు సాగుతుందని పార్టీ నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు ఆంజినేయులు గౌడ్, నర్సంపేట నియోజకవర్గం ఇంచార్జ్ శివకోటి యాదవ్, తూర్పు, పశ్చిమ పిఓసిలు గడ్డం రాకేష్, శేషాద్రి సందీప్, ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు సనత్ కుమార్, బర్ల శివ, ముస్కు రమేష్, కొలిపాక వంశీ కృష్ణ, ప్రదీప్, రవితేజ, ఎండీ అసిఫ్,బైరి వంశీ, తాళ్లపెల్లి బాలు గౌడ్, జన్ను ప్రవీణ్, సంతోష్,ఓర్సు రాజేందర్, డేవిడ్, స్వర్గం హరిదర్, కొల్లూరి అనుదీప్,షేక్ ఆన్సర్, ఇల్లందుల రాజు, జీవన్ తదితరులు పాల్గొన్నారు.







## 2047 వికసిత్ భారత్ లక్ష్యంగా బీ జే పి ప్రభుత్వం.

...కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్...

..హన్మకొండ బ్యూరో.జనవరి13.(ప్రభాత వార్త)



హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి వారిని కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ దర్శించుకున్నారు. స్వామివారికి ప్రీతి పాత్రమైనడి గుమ్మడికాయ మొక్కు చెల్లించుకొని మీడియాతో మాట్లాడారు. కోరిన కోరికలు తీర్చే కొరమీసాలతో కొలువైన దేవుడు వీరభద్రస్వామి అని, ఏ కష్టాలు, కోరికలు ఉన్న స్వామి వారిని మొక్కుకుంటే తీరుతాయన్నారు. సమాజానికి, దేశానికి, ప్రజలకు ద్రోహం చేసే వారిని సంహారం చేసి గుణపాఠం చెప్పి, అలాంటి వారిని మార్చే దేవుడు వీరభద్రస్వామి అన్నారు. రాష్ట్రంలో ,దేశంలో ప్రజలందరూ సుభిక్షంగా సంతోషంగా ఉండాలని నిండు మనసుతో స్వామి వారిని మొక్కుతున్ననన్నారు. ఎలాంటి చెడు లేకుండా, ఎలాంటి శత్రుత్వం లేకుండా దేశం, సమాజం మంచిగా ఉండాలని ఆకాంక్షి ంచారు. 2047 వికసిత్ భారత్ లక్ష్యంగా దృఢ సంకల్పంతో పనిచేస్తున్న ప్రధాని మోడీకి స్వామి వారి ఆశీర్వాదం ఉండాలని కోరారు. అగ్ర రాజ్యాల్లో భారత దేశాన్ని చేర్చాలని ప్రయత్నం చేస్తున్న ప్రధానికి స్వామి వారు శక్తిని, సామర్థ్యాన్ని ఇవ్వాలన్నారు. స్వామివారి ఆశీస్సులతో భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలన్నారు. వీరభద్ర స్వామి ఈ ప్రాంతానికే దేవుడు కాదని తెలంగాణ, ఆంధ్రా, ఇతర రాష్ట్రాల నుండి వేలాది మంది భక్తులు వస్తారన్నారు. దేవాలయంలో ఉన్న చిన్న చిన్న సమస్యలు పరిష్కరించి, దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. సంక్రాంతి అంటే పంటల పండుగే కాదు సనాతాన ధర్మంతో ముడిపడిన పండుగ అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు పెట్టిన వారికి, గెలిచిన వారికి, పాల్గొన్న వారికి అభినందలు తెలిపారు.

## రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమం

**ధర్మసాగర్ జనవరి 13 (ప్రభాతవార్త)**



:హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో అరైవ్ ఎలీవ్ రోడ్ సేఫ్టీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం ధర్మసాగర్ సిఐ శ్రీధర్ రావు గ్రామ సర్పంచ్ మాచర్ల జ్యోతి ఏలియ ఆధ్వర్యంలో ఆటో మరియు కార్ టూవీలర్ వాహన డ్రైవర్లకు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫోన్ మాట్లాడుతూ బండి నడపకూడదని మద్యం సేవించి వాహనం నడపరాదని పరిమితికి మించి వాహనాలలో ప్రయాణించోద్దని కార్ నడుపుతూ సిట్ బెల్ట్ పెట్టుకోవాలని క్షేమంగా గమ్య స్థానాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# వైద్య అధికారులతో సమీక్ష సమావేశం

వరంగల్ సిటి జనవరి13 ప్రభాతవార్త

వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు అధ్యక్షతన మంగళవారం వైద్యాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జరిగినది.డాక్టర్ బి సాంబశివరావు మాట్లాడుతూ జిల్లాలో కొత్తగా వచ్చిన డిప్యూటీ సివిల్ సర్జనులకు సహకరించాలని సూచించారు.ఆశా కార్యకర్త నుండి వైద్యాధికారి వరకు ఫలితాలు రాబట్టాలని తెలిపారు.డాక్టర్ సయ్యద్ ఇఫ్తార్ అహ్మద్ సంక్రమిత అసంక్రమిత వ్యాధుల నివారణ ప్రోగ్రాం అధికారి మాట్లాడుతూ జిల్లాలో 30 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరిని స్క్రీనింగ్



చేసి వారిలో ఉన్న అసంక్రమిత వ్యాధుల ను గుర్తించి తగిన పరీక్షలు చేసి టార్గెట్ ను మార్చి 31 వరకు పూర్తి చేయాలని తెలిపారు.డాక్టర్ ప్రసన్నలక్ష్మి మాత శిశు సంరక్షణ ప్రోగ్రాం అధికారి మాట్లాడుతూ జిల్లాలో ప్రతి గర్భిణీ స్త్రీ చికిత్స లు అందిస్తూ మాతా శిశు మరణాలు లేకుండా చూడాలని కోరారు.గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే చర్యలు తీసుకుంటాము.డాక్టర్ సరిత క్షయ వ్యాధి నివారణ ప్రోగ్రాం అధికారి మాట్లాడుతూ జిల్లాలో క్షయవ్యాధి లక్షణాలతో బాధపడుతున్న వారిని ప్రతి ఒక్కరిని గుర్తించి పరీక్షలు నిర్వహించి తగిన చికిత్స లు అందించాలి అన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు పల్లె దావకాన డాక్టర్లు డిప్యూటీ డెమో అనిల్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

# వరంగల్ వార్త

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

వరంగల్ సిటి జనవరి13 ప్రభాతవార్త



ఇటీవల అనారోగ్య సమస్యలతో బాదపడుతూ మరణించిన కుమ్మరి యాకూబ్ కుటుంబాన్ని గ్రేటర్ వరంగల్ మూడవ డివిజన్ కాంగ్రెస్ సినియర్ నాయకులు జన్ను అరుణాకర్ పరామర్శించారు.అనంతరం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సహకారంతో మేరకు యాకూబ్ కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మృతుడి కుటుంబానికి అన్ని విధాల సహాయ సహకారాలు అందచేస్తానని తెలిపారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జన్ను సుధాకర్ ,గ్రామ అధ్యక్షులు బోయిని ఐలయ్య,చిలుక రవికుమార్,లింగం శ్రీనివాస్,జన్ను బాబు,జన్ను రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ లకు అభివృద్ధి కార్యక్రమాలనిర్వహణ

### పంచాయితి రాజ్ చట్టం పై 5 రోజుల శిక్షణ

గీసుగొండ ప్రభాతవార్త.



జాతీయ ఆదర్శ గంగదేవిపల్లి గ్రామములోని ఈటీసీ హాసన్పర్తి అనుసంధాన ట్రైనింగ్ సెంటర్ ను పరిశీలించిన "జిల్లా పంచాయితి అధికారి కటకం కల్పన" ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ శృతి హర్షిత,ఎం పి ఓ పాక శ్రీనివాస్ జిల్లా ట్రైనింగ్ మేనేజర్ "కూసం రాజమోలి,స్థానిక సర్పంచ్ కూసం స్వరూప, యన్ ఐ అర్ డి నిమ్మల శేఖర్,పంచాయితి కార్యదర్శి రమ్య కుమారి, ప్రశాంత్,క్లస్టర్ ఆపరేటర్ వేల్పుల సురేష్ పాల్గొన్నారు.మొదటి విడతలో జిల్లాలోని గీసుకొండ,సంగెం, చెన్నారావుపేట గ్రామాలకు సంబంధించిన 84 మందికి ఈ నెల 19 నుండి 23 వరకు శిక్షణ ఇవ్వనున్నట్లు" డిపిఓ కటకం కల్పన "తెలిపారు.

## రాష్ట్రస్థాయి సైన్స్ సెమినార్‌లో ఆదర్శ విద్యార్థిని మెరుపులు

**-ప్లాస్టిక్ కాలుష్య నిర్మూలనపై సృతజ 'వినూత్న' ప్రదర్శన**

**-రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానం పట్ల అభినందనల వెల్లువ**

కాటారం, జనవరి 13, ప్రభాతవార్త

కామారెడ్డిలో ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో రాష్ట్ర స్థాయి సైన్స్ సెమినార్ విభాగంలో మండలకేంద్రంలోని ఆదర్శ హైస్కూల్ విద్యార్థిని సృజన ద్వితీయ స్థానంలో నిలిచింది. ప్లాస్టిక్ కాలుష్యాన్ని నియంత్రించడంపై అద్భుతమైన ప్రదర్శన ఇచ్చి రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచింది. ఎన్నో వ్యాధులకు కారణమవుతున్న ప్లాస్టిక్ కాలుష్యాన్ని నిర్మూలించేందుకు వినూత్నమైన ఆలోచనలను వివరించింది. సృజనకు కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, డిఎస్ఓ స్వామిలు బహుమతులు అందజేశారు. రాష్ట్రస్థాయిలో ద్వితీయ విజేతగా నిలిచిన సృజనను, గైడ్ టీచర్లు అక్బర్, జ్యోతి, బిఎ రావులను ఆదర్శ హై స్కూల్ చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ కృషితలు అభినందించారు.



## కాటారం యువకుడికి ప్రభుత్వ ఉద్యోగం

**-ప్రభుత్వ ల్యాబ్ టెక్నీషియన్‌గా పాడి అనిల్ కుమార్ ఎంపిక**

**-రామగుండం మెడికల్ కాలేజీలో గ్రేడ్-2 ల్యాబ్ టెక్నీషియన్‌గా నియామకం**

**-నియామక పత్రం అందజేసిన ఆరోగ్యశాఖ సబ్ డైరెక్టర్**

**-మేదరి సంఘం ఆధ్వర్యంలో కాటారంలో హర్షాతిరేకాలు...**

కాటారం, జనవరి 13, ప్రభాతవార్త



ప్రభుత్వ కొలువులో గ్రేడ్ 2 ల్యాబ్ టెక్నీషియన్‌గా పాడి అనిల్ కుమార్ ఎంపికయ్యాడు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం గుమ్మల్లపల్లి గ్రామానికి చెందిన పాడి చిన్న ఆశాలు చిన్న కుమారుడు పాడి అనిల్ కుమార్‌కి గ్రేడ్-2 ల్యాబ్ టెక్నీషియన్‌గా తెలంగాణ ప్రభుత్వంలో రామగుండం (గోదావరిఖని) మెడికల్ కాలేజీలో నూతన విధులు నిర్వర్తించేందుకు నియామక పత్రాన్ని తెలంగాణ ఆరోగ్య శాఖ సబ్ డైరెక్టర్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈసందర్భంగా పాడి అనిల్ కుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వ కొలువులో ప్రజలకు సేవ చేయాలి అనుకునే నా లక్ష్యం నెరవేరిందని సంతోషం వ్యక్తం చేస్తూ, ఇంత గొప్ప అవకాశాన్ని కల్పించిన తెలంగాణ ప్రభుత్వానికి, ప్రభుత్వ ఉద్యోగాన్ని సంపాదించడానికి ప్రోత్సహించిన నా కుటుంబానికి నా బంధు మిత్రుల కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాడి అనిల్ కుమార్‌కి వారి తల్లితండ్రులకు తెలంగాణ మేదరి మహేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు జోర్రీగల శ్రీనివాస్, మేదరి సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు గైని రమేష్, ఉద్యోగ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రేపాల వేణుగోపాల్, యువ జన రాష్ట్ర కోశాధికారి చిలువేరు శ్రీధర్, కాటారం మండల అధ్యక్షులు పాడి రాజయ్య, ప్రధాన కార్యదర్శి మదిరె రమేష్, మద్దులపల్లి ఉప సర్పంచ్ పాడి రమేష్‌లతో పాటు మేదరి కుల సంఘ నాయకులు, కుల స్థులు హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలియ చేశారు.

## స్వామివారిని దర్శించుకున్న డిసీసీ అధ్యక్షులు బట్టు కర్ణాకర్

మహదేవపూర్, జనవరి 13, ప్రభాతవార్త



కాళేశ్వరం పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి వారిని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బట్టు కర్ణాకర్ కుటుంబ సమేతంగా దర్శించుకు న్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. శ్రీ శుభానందదేవి ఆలయంలో ప్రత్యేక కుంకుమార్చన చేశారు. అనంతరం అర్చకులు స్వామివారి శేష వస్త్రాలతో సన్మానించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు లేతకరి రాజబాబు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు

**సి ఐ.విశ్వేశ్వర్**

గీసుగొండ ప్రభాతవార్త.

గీసుగొండ మండలంలో ని "పోతరాజు పల్లె "గ్రామానికి చెందిన ఎర్ర సుమన్ తండ్రి గణేష్ ,వయస్సు 27 సంవత్సరములు ,కులము మాదిగ ,వృత్తి కూలి ఇచ్చిన ఫిర్యాదు మేరకుదాడీ చేసిన వ్యక్తుల (నేరస్థుల) వివరాలు..1. గొర్రె రాకేష్ శీ/్న:రవి2. మయిన్3. భాస్కర్4. స్వామిఅందరు పోతురాజుపల్లి గ్రామానికి చెందిన వారే. తేదీ 11.01.2026 రోజున పోతురాజు పల్లి గ్రామానికి చెందిన గాదె ఎల్లయ్య మరణించగా ఫిర్యాది వారి కులస్తులు కలిసి మృతుడిని బొంద తీసి పెట్టినారు. అట్టి బొంద తీసిన విషయంలో నేరస్తులు ఫిర్యాది తో గొడవపడి కొట్టినారు. తిరిగి అదే రోజు రాత్రి సుమన్ ఇంటి వద్ద ఉండగా నేరస్తులు అక్కడికి వెళ్లి తన ఇంటి పక్క మోరి వద్దకు తీసుకొని వచ్చి మళ్లీ బూతు మాటలు తిట్టుకుంటూ చేతులతో, ఇనుపరాడ్డుల తో ఫిర్యాది దారుని తల మీద దవడ పై కొట్టి ఎడమ కన్నుపై చాతిపై పిడి గుద్దులు గుద్ది మోరి వద్దనే వదిలి పోగా తెల్లవారు జామున తన తండ్రి గణేష్ చూసి ఫిర్యాదుని 108 అంబులెన్స్ లో హాస్పిటల్ కి తరలించినాడు. ఫిర్యాదు చికిత్స పొంది ఈరోజు పోలీస్ స్టేషన్ కి వచ్చి దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేయడమైనది అని గీసుగొండ సిఐ విశ్వేశ్వర్ తెలిపారు.

## అనారోగ్య పరిస్థితుల వల్ల వ్యక్తి ఆత్మహత్య

గీసుగొండ ప్రభాతవార్త.

గీసుకొండ మండలంలోని మరియపురం గ్రామానికి చెందిన..రంగసాల మల్లయ్య శీ/్న: శంకరయ్య, వయస్సు: 50 సం.లు, కులం:ఆరే, వృత్తి: ఊకల్ సొసైటీ వాచ్మెన్ . తేదీ 12.01.2026 రోజున ఉదయం 08:00 గంటలకి మృతుడు డ్యూటీ ముగించుకొని ఇంటికి వచ్చినాడు. మధ్యాహ్నం 02:00 గంటలకు మృతుడికి చాతిలో నొప్పి వచ్చి కింద పడిపోగా 108 అంబులెన్స్ లో వరంగల్ ఎంజిఎం హాస్పిటల్ కి తరలించారు. అక్కడ డాక్టర్లు అన్ని పరీక్షలు చేసిన తర్వాత మృతుడి ఆరోగ్యం నిలకడగా ఉండడంతో సాయంత్రం డిశ్చార్జ్ చేశారు .మృతుడు తన ఆరోగ్య పరిస్థితి గురించి తన భార్యతో చెప్పుకొని రాత్రి బాధపడ్డాడు. రాత్రి అందాద11:30 గంటలకు మృతుడి భార్య బాత్రూం పోవుటకు బయటికి రాగా మృతుడు ఇంటి తలుపులు బిగించుకొని ఇంట్లో చీరతో స్లాబ్ రాడుకుఉరివేసుకున్నాడు. మృతుడి భార్య ఎంత పిలిచినా, అరిచినా కూడా తలుపులు తీయకపోవడంతో పక్కన ఉన్నవారు వచ్చి తలుపులు పగల గొట్టి చూడగా మృతుడు ఉరివేసుకొని చనిపోయాడు. మృతుడి భార్య సునీత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగింది అని గీసుగొండ సిఐ విశ్వేశ్వర్ తెలిపారు.

# కలెక్టర్‌ను కలిసిన జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**



స్పెషల్ఆఫీసర్ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ హైదరాబాద్ నుండి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి వసుంధర దేవి, జితేందర్ రెడ్డి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ని మంగళవారం కలిశారు. ఈసందర్భంగా2025- 26సంవత్సరం గాను ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రగతిని ఈ సందర్భంగా డీఐఓ వివరించారు. 2025 -26సంవత్సరం ప్రారంభంలోనే జిల్లాలోని ఏడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొత్తం 32టీఎస్ఎస్‌పీసీ నియమించడం జరిగిందని, విద్యార్థులకు అందరికీ ఉచితవిద్యను అందిస్తూ నాణ్యమైన బోధనతో అన్వోధులైన అధ్యాపకులతో ప్రతీప్రభుత్వ జునియర్ కళాశాలలో విద్యార్థులు అడ్మిషన్లను మెరుగయ్యాయన్నారు. ఈ విద్యాసంవత్సరం కళాశాలకు మైనర్‌రిపేర్లకు సుమారు ఐదుకోట్ల 60లక్షల రూపాయలు మంజూరయ్యాయని, ప్రతి కళాశాలకు ఇంటిగ్రేటెడ్ సీసీ కెమెరాలు మంజూరై ప్రతి తరగతి గదిలో అమర్చడం జరిగిందన్నారు. ఫిజిక్స్ వాలా ద్వారా విద్యార్థులకు డిజిటల్ క్లాసెస్, ఎంసెట్, జెఈ కోచింగ్ ఇవ్వడం జరుగుతుందని, బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ హైదరాబాదులో కమాండ్ కంట్రోల్‌రూమ్ ఏర్పడడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని ప్రతీకళాశాలలో కంట్రోల్‌రూమ్ ద్వారా బోధనను పర్యవేక్షించడం జరుగుతున్నదన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూతన పద్ధతిలో డిజిటల్ క్లాసెస్ బోధనకై ప్రతీకళాశాలకు 2ఐఎఫ్‌బీ, 2ఐడీఎఫ్‌లు బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ పంపిణీ చేశారన్నారు. ప్రతి కళాశాలకు 50వేల సైన్స్ ల్యాబ్ పరికరాలు కొనేందుకు మంజూరు చేయడం జరిగినదని, ప్రతీవిద్యార్థికి స్టడీ అవర్స్ ఉదయం, ఈవినింగ్ హార్స్‌లో స్టడీఅవర్స్ నిర్వహిస్తూ వీక్లీటెస్టులు నిర్వహించడం, టేస్టులు అసైన్మెంట్లు నిర్వహించడం జరుగుతుందన్నారు. అట్టి ప్రోగ్రెస్‌ని విద్యార్థులకు తల్లిదండ్రులకు తెలియపరచడం జరుగుతున్నదన్నారు. ఈసంవత్సరం నుండి ప్రతిప్రభుత్వ కళాశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో మెగా పేరెంట్స్ మీటింగ్ సమావేశం కళాశాలలో ఏర్పాటు చేస్తూ విద్యార్థుల ప్రగతిని తెలియపరచడం జరుగుతున్నదన్నారు. జిల్లాలోని ప్రభుత్వ కళాశాలలకు మరెన్నో మౌలిక వసతులు కల్పిస్తూ అభివృద్ధి చెందుతున్నాయన్నారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రతీరెండు నెలలకు ఒకసారి కళాశాల ప్రిన్సిపల్‌తో సమావేశం ఏర్పాటు చేస్తూ విద్యార్థుల ప్రగతిని తెలుసుకుంటూ పలుసూచనలు ఇస్తూ రిజల్ట్స్ ఇంప్రూవ్మెంట్‌కి తగు సూచనలు ఇస్తున్నారని, నేటికీ అనుగుణంగా అభివృద్ధి చెందుతున్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు అధిక సంఖ్యలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్ పొంది ఉన్నత స్థానాలకు చేరుకోగలరని డిఐఈఓ జితేందర్‌రెడ్డి తెలిపారు.

# జిల్లా ఉద్యమంలో పల్లా ఎక్కడా..!?

**- అవకాశవాద రాజకీయాలు కాదు**

**- జనగామ అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం**

**- డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**



జనగామ జిల్లా ఉద్యమం జరుగుతున్నప్పుడు పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఎక్కడ ఉన్నారని... ఉద్యమంలో పాల్గొన్న ఒక్క ఫోటో అయినా ఉందా అని జనగామ డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి ప్రశ్నించారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి జిల్లా పునర్విభజన గురించి చేసిన అర్థరహిత వ్యాఖ్యలపై మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి మాట్లాడుతూ జనగామ జిల్లా మారుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎక్కడా, ఎప్పుడూ మాట్లాడలేదని స్పష్టం చేశారు. అయినప్పటికీ అబద్ధపు మాటలను ప్రచారంచేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయడం భయంతో చేసిన తప్పుడు రాజకీయానికి నిదర్శనమని తీవ్రంగా విమర్శించారు.

వాస్తవాలు లేనప్పుడు అబద్ధాలే ఆయుధంగా మారతాయని, అలాంటి రాజకీయాలను జనగామ ప్రజలు పూర్తిగా తిరస్కరించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఉద్యమాలపై మాట్లాడే నైతికహక్కు ఉద్యమంలో పాల్గొన్నవారికే ఉంటుందని, ఉద్యమానికి దూరంగా ఉన్నవారికి కాదన్నారు. కాంగ్రెస్‌పార్టీ నాయకులు రోడ్డెక్కిపోరాటం చేసిన రోజుల్లో పల్లా రాజేశ్వర్‌రెడ్డి అధికార గదుల్లో సౌకర్యంగా కూర్చున్నారు. కేసీఆర్‌కు అత్యంత సన్నిహితంగా ఉన్నరోజుల్లో కూడా జనగామ జిల్లా గురించి ఒక్కమాట కూడా మాట్లాడని వ్యక్తి ఈరోజు జనగామ జిల్లాపై కపట ప్రేమ నటిస్తున్నారన్నారు. ఎమ్మెల్సీగా ఉన్నంతకాలం పల్లా రాజేశ్వర్‌రెడ్డి జిల్లాకు ఒక్కరూపాయి నిధికూడా తీసుకరాలేదని, కడియం శ్రీహరి ప్రతీ గ్రామానికి అన్నిరంగాలకు నిధులు మంజూరు చేయించారన్నారు.

జిల్లా కాంగ్రెస్‌పార్టీ హయాంలోనే జిల్లా అభివృద్ధి మరింత వేగంగా జరుగుతుందని స్పష్టం చేశారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలను కైవసం చేసుకుని ఘనవిజయం సాధించబోతుందని ధీమావ్యక్తంచేశారు. అనంతరం పీసీసీ సభ్యులు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ మాట్లాడుతూ జనగామ జిల్లా ఉద్యమ సమయంలో ఉద్యమ నాయకులంతా కలిసి పల్లా రాజేశ్వర్‌రెడ్డి దగ్గరికి వెళ్తే ఏవిధంగా ప్రవర్తించారనేది ఆయన మర్చిపోయినాకూడా ఉద్యమ నాయకులెవరూ కూడా మర్చిపోలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ హయంలో జనగామ జిల్లా మరింత బలపడుతుంది అని ఆయన ధీమా వ్యక్తంచేశారు. జనగామజిల్లా గురించి కాంగ్రెస్ నాయకులే ఎక్కువ పోరాటం చేశారని గుర్తు చేశారు. సమావేశంలో టిపిసిసి మెంబర్ చెంచారపు శ్రీనివాసరెడ్డి, అధ్యక్షులు లోక్కుంట్ల ప్రవీణ్, మాజీ మార్కెట్ ఛైర్మెన్, ఎర్రమల్ల సుధాకర్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ వేమళ్ల, సత్యనారాయణ రెడ్డి, డాక్టర్ రాజమౌళి, ఆర్‌టీఏ మెంబర్ అభి గౌడ్, మహిళాకాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికేఇందిరా, వంగాల మల్లారెడ్డి, ఆలేటి సిద్ది రాములు, కొత్త కరుణాకర్‌రెడ్డి, ఉడతరవి, జక్కుల వేణు, బోట్ల శ్రీనివాస్, బీసీ బోట్ల నర్సింగరావు, పిట్టల సతీష్, చింతకింది మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి రిజిస్ట్రేషన్‌లపై పూర్తి విచారణ జరపాలి

**బచ్చన్నపేట, జనవరి 13 ప్రభాతవార్త :**



బచ్చన్నపేట మండలంలో భూభారతి రిజిస్ట్రేషన్‌లపై పూర్తి విచారణ చేయాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర నాయకులు తుప్పతి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఇటీవల జనగామ జిల్లాలో భూ భారతి రిజిస్ట్రేషన్‌లలో భాగంగా కొంతమంది డాక్యుమెంట్ రైటర్లు మీసేవ నిర్వాహకులు ప్రభుత్వ ఖజానాకు గండికొట్టి వందలల్లో చలాన్లు కట్టి, వేలల్లో కట్టినట్టు చలాన్లను ఎడిట్‌చేసి తహశీల్దార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్లు జరిగిన నేపథ్యంలో ప్రభుత్వ ఖజానాకు కోట్లలో టోకరా వేసిన నేపథ్యంలో, బచ్చన్నపేటలో రైతులు స్లాట్ బుక్ చేసుకుందామని మండలంలోని డాక్యుమెంట్ రైటర్ల దగ్గరికి వస్తుండడంతో స్లాట్‌తోపాటు అదనంగా రెవెన్యూ అధికారులకు వేలల్లో ముట్టజెప్పాలని వసూళ్ల దందా జరుగుతుంది. సామాన్య రైతు రిజిస్ట్రేషన్‌కు వస్తే ఇలా రెవిన్యూ అధికారులపేర్లు చెప్పి అడ్డగోలు వసూళ్లకు పాల్పడుతున్న వారిపై కఠినచర్యలు తీసుకోవాలని భూభారతిలో చాలాన్లు అన్ని సక్రమంగానే ఉన్నాయా లేదా చూడడంతోపాటు రెవెన్యూ అధికారులపేరు చెప్పి డాక్యుమెంట్ రైటర్లు చేస్తున్న వసూళ్ల దందా రెవెన్యూ అధికారులపాత్రపై క్షుణ్ణంగా విచారణ జరపడంతోపాటు గత 2సంవత్సరాల నుండి జరిగిన అన్నిరిజిస్ట్రేషన్లపై విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నారు.

## జనగామ వార్త



### జిల్లా ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

**జనగామ టౌన్, జనవరి 13 ప్రభాతవార్త :**



ప్రకృతితో ముడిపడి ఉన్న పండుగలన్నిటిలో తెలుగువారికి ముఖ్య మైన సంక్రాంతి పండుగ సందర్భంగా అందరికీ భోగి, సంక్రా తి, కనుమ శుభాకాంక్షలు అని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. భోగితో భోగభాగ్యాలు, సంక్రాంతితో ఆనందాలు, కనుమతో కొత్త సంతోషాలు ప్రతీ ఇంటా నిండాలని కలెక్టర్ కోరారు. ముంగిళ్లలో అందమైన రంగవల్లులు, లోగిళ్లలో ఆనందపు వెలుగులు, జంగమ దేవరుల జేగంటలు, హరిదాసుల కీర్తనలు, భోగభాగ్యాలు, సిరి సంపదలూ వెరసి అందరి జీవితాల్లో ఈ పండుగ తెచ్చే నూతనవైభవం వెల్లి విరియాలని ఆశిస్తూ, అందరికీ భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

### గృహజ్యోతి లబ్ధిదారులకు శుభాకాంక్షలు లేఖలు అందించిన విద్యుత్‌శాఖ



**జనగామ టౌన్, జనవరి 13 ప్రభాతవార్త :**

గృహజ్యోతి లబ్ధిదారులకు ఉప ముఖ్యమంత్రి నూతన సంవత్సరం, సంక్రాంతి శుభాకాంక్షల లేఖలను విద్యుత్‌శాఖ అధికారులు ఆయా కుటుంబాల వద్దకు వెళ్లి అందజేసే కార్యక్రమం మంగళవారం నిర్వహించినట్లు విద్యుత్‌శాఖ జనగామ పట్టణ ఏఈ బి.సౌమ్య తెలిపారు. ఈసందర్భంగా వినియోగదారుల పేరు, సర్వీస్ కనెక్షన్ నెంబర్‌లతో వ్యక్తిగతంగా అడ్రస్ చేసిన ఈ లేఖలను విద్యుత్ శాఖ అధికారులు స్వయంగా అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఓ శ్రీనివాసులు, ఏడీఈ డి.వేణు గోపాల్, ఏఏఓ బి.ఐలయ్య, సబ్ ఇంజనీర్ ఎం.మనోహర్, సిబ్బంది పాల్గొన్నారు.

### ప్రయాణీకులు జాగ్రత్తగా వెళ్లాలి..

**- డీసీపీ రాజమహేంద్రనాయక్**

**రఘునాథపల్లి, జనవరి 13 ప్రభాతవార్త :**

హైదరాబాద్-వరంగల్ జాతీయ రహదారులు గల కోమళ్ళ టోల్‌గేట్ వద్ద రఘునాథపల్లి పోలీసులు తనదైనశైలిలో వాహనదారులకు



ప్రమాదాలపై అవగాహన కల్పించారు. తరచుగా ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో పోలీసులు ప్రత్యేకదృష్టి కేంద్రీకించారు. మంగళవారం రూరల్ సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి నాయకత్వంలో కార్యక్రమం చేపట్టగా ముఖ్యఅతిథిగా జనగామ డిసిపి రాజమహేందర్ నాయక్ పాల్గొని మాట్లాడుతూ ఐలోని, కొమురవెల్లి, మేడారం జాతరకు వెళ్లే భక్తులు ప్రయాణికులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పోలీస్ సూచనలు పాటించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్సై నరేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




# మున్సిపల్ ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపించాలి

**నర్సంపేట, జనవరి 13, ప్రభాతవార్త**

నిరంతరం ప్రజా సమస్యల కోసం పోరాడే సిపిఎం అభ్యర్థులను రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలిపించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఈసంపెల్లి బాబు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోని ఆ సమస్యల పరిష్కారం కోసం పోరాడే సిపిఎం పార్టీ అభ్యర్థులను మున్సిపల్ ఎన్నికల్లో ఓట్లు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు.అధికారం కోసం మాత్రం ప్రత్యేక దృష్టి పెట్టి డబ్బులు ఇతర ప్రలోభాలతో ఓట్ల కోసం వచ్చే అభ్యర్థులను చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. సిపిఎం నర్సంపేట మున్సిపాలిటీ పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం పట్టణ కమిటీ సభ్యులు కందికొండ రాజు అధ్యక్షతన గ్రీన్ రిసార్ట్ లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఈసంపెల్లి బాబు మాట్లాడుతూ పాలకుల విధానాలతో వ్యవసాయం దివాలా తీసి గ్రామీణ ప్రజలు పట్టణాలకు వలస వస్తున్నారని ఈ గ్రామంలో పట్టణాల్లో జనాభా పెరిగిపోతుందని అందుకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పించి పట్టణ ప్రజలను ఆదుకోవడంలో గడిచిన 10 సంవత్సరాలు పాలక పార్టీలు విఫలం అవుతున్నాయని, అందులో భాగంగా నర్సంపేట గ్రామపంచాయతీ నుంచి మున్సిపాలిటీగా అప్గ్రేడ్ అయిన వార్డుల్లో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిందని ప్రభుత్వ



అసైన్డ్ స్థలాల్లో పేదలు దశాబ్దాల తరబడి నివాసముంటున్న రెగ్యులరైజ్ చేయకుండా అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఇంటి నిర్మాణ అనుమతులు ఇంటి నెంబర్లు కావాలంటే అనేక ఇబ్బందులు పెడుతున్నారని అండర్ డ్రైనేజీ వ్యవస్థ లేక వర్షాలు పడితే చెరువులను తలపించేలా రోడ్లన్నీ జలమయంగా మారుతున్నాయని వందల కోట్ల రూపాయలు అభివృద్ధి కోసం కేటాయించి ఖర్చు చేస్తున్నామని మాటలు చెప్పిన గత ప్రభుత్వాలు ఏమాత్రం అభివృద్ధి చేయలేదని అన్నారు. అధికారులకు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అయినా నర్సంపేట పట్టణ అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. మాదన్నపేట నాగుర్లపల్లె ముతోజిపేట మహేశ్వరం రాజ పల్లె , రాములు నాయక్ తండా , పర్శునాయక్ తండా గ్రామాలను ఎక్కువగా అభివృద్ధి చేయాలని అన్నారు. విలీనం చేసిన ఆయా గ్రామాల ఉనికిని ప్రశ్నార్ధకం చేశారని, గ్రామీణ ఉపాధి హామీ పథకం వర్తించకుండా చేసి ఆయా గ్రామాల ఉపాధిని కొల్లగొట్టారని ఆరోపించారు. ఆ గ్రామాలకు గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మున్సిపల్ ఎన్నికల్లో రాజకీయ విలువలు కలిగి నీతి నిజాయితీగా ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేసే అభ్యర్థులను గెలిపించుకుంటే తప్ప అభివృద్ధికి బాటలు పడవని ఆ దిశలో సీపీఎం కృషి చేస్తున్నదని పార్టీ ప్రభావం ఉన్న ప్రతి చోట పోటీ చేసేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోరబోయిన కుమారస్వామి, పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్, పట్టణ కమిటీ సభ్యులు బెంబేలి మలాలరావు, కట్కూరు శ్రీనివాస్ రెడ్డి బుర్రి ఆంజనేయులు, ఎండి ఫరీదా, వజ్జంతీ విజయ, ఉదయగిరి నాగమణి , రుద్రరాపు లక్ష్మీ, కలకోటి అనిల్, బిట్ర స్వప్న, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్వర్యంలో బ్లాంకెట్ల పంపిణి



**నర్సంపేట, జనవరి 13, ప్రభాతవార్త**

గోక లక్ష్మి జ్ఞాపకార్థం నర్సంపేట పట్టణంలో అవసరార్థులకు బ్లాంకెట్స్ ను ఓరుగల్లువరంగల్ లైన్స్ క్లబ్ జిల్లా అధ్యక్షులు లయన్ గోకా నాగేశ్వరరావు, లయన్ గోక నీరజ పంపిణి చేశారు. అవసరార్థులను గుర్తించిన గోక దంపతులు తమ వంతు సహాయంగా లైన్స్ క్లబ్ ఆఫ్ ఓరుగల్లు వరంగల్ ద్వారా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు గోక నాగేశ్వరరావు తెలియజేశారు. మెల్విన్ జోన్స్ లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపక పితామహుడి జన్మదిన వేడుకలు కూడా ఈ కార్యక్రమంలో వన ప్రేమి గోక రామస్వామి, గోక చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతిపై వెళుతున్న అధికారికి సన్మానం

**చెన్నారావుపేట, జనవరి 13, ప్రభాతవార్త**



పదోన్నతి పై వెళుతున్న మండల స్థాయి అధికారికి స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఇక్కడ గత కొంతకాలంగా ఎంపీఓగా శ్రీధర్ రాజు పనిచేస్తున్నారు. అతనికి ఎంపిడివోగా పదోన్నతి లభించింది. కాగా చెన్నారావుపేట నుండి ఖమ్మం కు పదోన్నతి పై వెళుతున్న క్రమంలో ఘనంగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వెంకటసాయిశివానంద్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి పదోన్నతి ఎంతో గౌరవం లాంటిదన్నారు. అలాగే ప్రజలతో మమేకం అయితేనే ఉద్యోగులకు తగిన గుర్తింపు లభిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శుల మండల అధ్యక్షుడు గొడిశాల వికాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి నిట్టు, కోశాధికారి కత్తెరపెల్లి రాజు, శ్యామ్,చేరాలు, అవినాష్, మహేష్, నరసింహా రాములు, రమేష్, ప్రమీల, మమత, శ్రీనాథ్ .సీనియర్ అసిస్టెంట్, నరేందర్, జూనియర్ అసిస్టెంట్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాలు అభివృద్ధి పథంలో నడువాలి

**నల్లబెల్లి, జనవరి 13, ప్రభాతవార్త**

ప్రతి గ్రామంలో మహిళా సంఘాలు ఆర్థికంగా ఎదిగి బలోపేతం కోసం ముందుకు సాగాలని నల్లబెల్లి గ్రామ సర్పంచ్ నాగెల్లి జ్యోతిప్రకాష్ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రానికి చెందిన మూడు గ్రామైఖ్య సంఘాలు నూతన సర్పంచ్ జ్యోతి ప్రకాష్‌తో పాటు ఉపసర్పంచ్ గుమ్మడి వేణులను సన్మానించే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ జ్యోతి ప్రకాష్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి ఎదుగుదలకు



ఆర్థిక వనరులే దోహద పడుతాయని దీనికి ప్రతి రూపాయిని పొదుపు చేసుకుంటేనే మానవ మనుగడకు దోహద పడుతుందన్నారు. మహిళా సంఘాలు ఆర్థికంగా ఎదగాలని ఆమె సూచించారు. అనంతరం సర్పంచ్ ఉపసర్పంచ్‌లకు గ్రామైఖ్య సంఘాలు ఘనంగా సన్మానించాయి. ఈ కార్యక్రమంలో గ్రామ సంఘం సహాయకులు రవీందర్, ప్రసాద్, అరుణ కమ్యూనిటీ కోఆర్డినేటర్లు యాకుబ్ గ్రామైఖ్య సంఘాల అధ్యక్ష కార్యదర్శి కోశాధికారులు పాల్గొని నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేసిన అనంతరం పంచాయతీ కార్యదర్శి ధర్మేందర్‌ను సైతం ఘనంగా సన్మానించారు.

# పలు పార్టీల నుండి బిజెపి పార్టీలో చేరిన నాయకులు

**నర్సంపేట, జనవరి 13, ప్రభాతవార్త**

నర్సంపేట మండలంలోని రాజేశ్వరరావుపల్లి గ్రామం నుండి నర్సంపేట మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నుండి కిసరి రాజేష్, ఎద్దు రాజుకుమార్, రెడ్డి కమల్ హాసన్, పిట్టల కుమార్, బిజిని వినోద్, కిసరి సంతోష్, కిసరి శేషి, రావుల నవి చందర్, విరమళ్ళ శ్రీకాంత్, పోలు ఓదెలు బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ రాణా ప్రతాప్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మోదీ చేస్తున్న అభివృధి బీజేపీ ప్రభుత్వం తీసుకొస్తున్నటువంటి పథకాలకు, నర్సంపేట లోని యువనాయకుడు రాణా ప్రతాప్ మీద విశ్వసంతో వారి అడుగులో అడుగై కదులుతున్న యువకులు వివిధ పార్టీలకు



చెందిన నాయకులుఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహ రాములు, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్రారెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ గంగిడి మహేందర్ రెడ్డి మాజీ ఎంపీటీసీ భాషబోయిన రాజు, సీనియర్ నాయకులు జర్పుల వీరన్న,మండల ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి రాము, మండల ఉపాధ్యక్షులు దుంక దువ్వ మహేష్, మండల నాయకులు సాంబయ్య మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతు ఆగ్రోస్ కేంద్రాల లైసెన్స్‌లను రద్దు చేయాలి



**నల్లబెల్లి, జనవరి 13, ప్రభాతవార్త**

మండలంలోని మూసి ఉన్న రైతు ఆగ్రోస్ కేంద్రాల లైసెన్సులను రద్దు చేయాలని కోరుతూ మంగళవారం వ్యవసాయ అధికారులకు స్థానిక రైతులు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ మండలంలోని రైతుల ఆగ్రోస్ కేంద్రాలు మూతపడి ఉండటంతో అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సబ్సిడీ ద్వారా ఎరువులు, విత్తనాలు రైతులకు అందించాల్సిన రైతు ఆగ్రోస్ కేంద్రాలు నిరంతరం మూతపడి ఉండటంతో తమకు ఇబ్బంది కలుగుతుందని ఈ సమస్యపై సంబంధిత వ్యవసాయ శాఖాధికారులు స్పందించి మూతపడిన రైతు ఆగ్రోస్ కేంద్రాల లైసెన్సులను రద్దు చేసి వారి స్థానంలో నూతన రైతు ఆగ్రోస్ కేంద్రాలను తక్షణమే పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు మేడిపల్లి రాజుగౌడ్, వైనాల మధు, తంగెళ్ల సుఖేష్, గుండాల సుమన్, ముసికె భరత్ తదితరులు ఉన్నారు.

## లక్నెపల్లి గ్రామంలో ముగ్గుల పోటి

**నర్సంపేట, జనవరి 13, ప్రభాతవార్త**

మండలంలోని లక్నెపల్లి గ్రామంలో శివాలయం ప్రాంగణంలో గ్రామ స్థాయి ముగ్గులపోటిని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో లక్నెపల్లి గ్రామ ఉప సర్పంచ్,నర్సంపేట మండల యూత్ అధ్యక్షులు గన్న. రాజేష్,గ్రామ ఉప సర్పంచ్ గాధం. రాజకుమార్, వార్డు మెంబర్లు పరాచికపు. సంతోష్,



బాధావత్. కవిత, గోడిశాల. రజిత, క్రీడల నిర్వాహాక. ఇంచార్జి. షేక్. రఫీసాబ్, పర్యవేక్షకులు. మాడుగుల. రవీందర్. తదితరులు పాల్గొని ముగ్గుల పోటీలను విజయవంతం చేశారు.

# పట్టణంలో చైనా మాంజా విక్రయాలపై కఠిన చర్యలు

**సిఐ. డి నరేష్ కుమార్**

**భూపాలపల్లి, జనవరి 13, ప్రభాతవార్త**

భూపాలపల్లి పట్టణంలో నిషేధించబడిన చైనా మాంజా విక్రయాలు, నిల్వలు, వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటామని భూపాలపల్లి పట్టణ సీఐ డి నరేష్ కుమార్ హెచ్చరించారు. మంగళవారం భూపాలపల్లి పట్టణంలో సీఐ.డి నరేష్ కుమార్, ఎఫ్ఆర్వో నరేశ్, ఎస్సై సతీష్ కలిసి పలు దుకాణాలు, వ్యాపార కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో నిషేధిత చైనా మాంజా విక్రయాలు జరుగుతున్నాయా? నిల్వలు ఉంచుతున్నారా? అనే అంశాలపై క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా, చైనా మాంజా వాడకం వల్ల



పక్షులు, జంతువులు మరియు మనుషులకు తీవ్ర ప్రమాదాలు జరుగుతున్నాయని, ముఖ్యంగా విద్యుత్ తీగలు, మెడలు కోసుకునే ప్రమాదాలు పెరుగుతున్నాయని తెలిపారు. ప్రజల ప్రాణ రక్షణ దృష్ట్యా ప్రభుత్వం చైనా మాంజాను పూర్తిగా నిషేధించిందని, ఎవరైనా వ్యక్తులు లేదా షాపులు నిషేధిత చైనా మాంజాను విక్రయించినా, నిల్వ ఉంచినా లేదా వినియోగించినా, వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సీఐ డి నరేష్ కుమార్ హెచ్చరించారు. కేసులు నమోదు చేసి, జరిమానాలు విధించడంతో పాటు అవసరమైతే అరెస్టులు కూడా చేయబడతాయని తెలిపారు. భూపాలపల్లి పట్టణ ప్రజలు, వ్యాపారులు ఈ విషయంలో పూర్తిగా సహకరించాలని, నిషేధిత చైనా మాంజాను విక్రయించకుండా, వాడకుండా ఉండాలని సీఐ డి నరేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఎవరైనా అక్రమంగా చైనా మాంజా విక్రయాలు చేస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**గిద్దె ముత్తారం సర్పంచ్**

**బుర్ర చంద్రకళ**

**చిట్యాల, జనవరి 13 ప్రభాతవార్త :**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం అనేక పథకాలను రూపొందించి, అమలుపరుస్తున్నట్లు మండలంలోని గిద్దె ముత్తారం గ్రామ సర్పంచ్ బుర్ర చంద్రకళ రవీందర్, ఉప సర్పంచ్ నువ్వునావత్ సమ్మయ్య, మాజీ జెడ్పిటిసి ఓరం సమ్మయ్య లు అన్నారు. గ్రామంలో మంగళవారం మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం దసరా పండుగ



సందర్భంగా ఇచ్చిన చీరలను రైతులు తమ పంటలకు దిష్టిబొమ్మలుగా అమర్చారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆలస్యంగా నైనా నాణ్యమైన చీరలను మహిళా సోదరీమణులకు కానుకగా ఇచ్చారని స్పష్టం చేశారు. గ్రామ దీపిక ఎగోలపు అపర్ణ, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

# అక్రమ మట్టి తవ్వకాలను చేపట్టింది బిఆర్ఎస్ పార్టీ

**కాంగ్రెస్ నాయకుల ధ్వజం**

**ఇసుక, మట్టి, భూ దందాలకు**

**కేరాఫ్ అడ్రస్ గా మారిన బి ఆర్**

**ఎస్ పార్టీ నేతలు**

**నికాసైన వ్యక్తి ఎమ్మెల్యే గండ్ర**

**సత్యనారాయణ రావు**

**చిట్యాల జనవరి 13: ప్రభాతవార్త :**

మండలంలోని కైలాపూర్ గ్రామ శివారు వెలిశాల గుట్టలను ఆంధ్ర వలస పాలకులకు అంటగట్టి అక్రమాలకు పాల్పడిన పార్టీ బి ఆర్ ఎస్ పార్టీ నేతలు అని మండలంలోని కాంగ్రెస్ జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి ముకిరాల మధు వంశీకృష్ణ, నాయకులు పుల్లూరి సతీష్, తదితర నాయకులు ధ్వజమెత్తారు. ఈ మేరకు మంగళవారం శాంతినగర్ గుట్టల వద్ద ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. వెలిశాల గుట్టలుగా నామకరణంగా ఉన్న సీలింగ్ భూములను అప్పటి బిఆర్ఎస్ పార్టీ నాయకులు దొంగ చాటుగా అక్రమ పట్టాలు చేయించి, మండలానికి చెందాల్సిన వనరులను ఆంధ్ర పాలకులకు అప్పగించారని ఆరోపించారు. మండలానికి చెందాల్సిన వనరులను నిరుపేద బడుగు బలహీన వర్గాల ప్రజలు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల కోసం వాడుకుంటున్నారని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో నికాసైన వ్యక్తి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, కాంగ్రెస్ జిల్లా నేత



ముకిరాల మధు వంశీకృష్ణ, ఎస్ఐ శ్రావణ్ కుమార్ లపై అసత్యపు ఆరోపణలు చేస్తున్న విషయాన్ని కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధు వంశీకృష్ణ ల ఆంధ్ర ప్రాంతానికి చెందిన బి ఆర్ కె చానల్ చేసిన ఆరోపణలను కాంగ్రెస్ నాయకులు ముక్తకంఠంతో ఖండించారు. బి ఆర్ ఎస్ పార్టీ హయాంలో నాయకులు అనేక అక్రమాలకు పాల్పడుతూ మండల ప్రజలకు చెందాల్సిన వనరులను దోచుకుని సొమ్ము చేసుకున్నారని ఆరోపణలు గుప్పించారు. హర్ష కాంట్రాక్టర్ పేరుతో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి బంధువులు మండల వనరులను దోపిడీ చేశారని మండిపడ్డారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కు అరగుంట భూమిలేదని, వందలాది ఎకరాల భూమిలను మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పట్టాలు చేసుకుని నిరుపేద ప్రజల నోళ్ల లో మట్టి కొట్టారని మండిపడ్డారు. కొంతమంది మాజీ నక్సల్స్ లను ఇరగ వాడుకుని వందలాది ఎకరాలను కాజేశారని ఆరోపణలు గుప్పించారు. అప్పటి బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సీలింగ్ లో ఉన్న వెలిశాల గుట్టలను అక్రమ పట్టాలుగా మార్చిన హీనమైన చరిత్ర మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిది అని తీవ్రంగా మండిపడ్డారు. దయ్యాలు వేదాలు వల్లించిన చందంగా బిఆర్ఎస్ పార్టీ నాయకుల దుస్థితి నెలకొందని అన్నారు. అక్రమ మొరం దందాలకు పాల్పడింది గత ప్రభుత్వమని ఆరోపించారు. మండలంలో ఉన్న ప్రకృతి ప్రసాదించిన వనరులు వంద శాతం నిరుపేద, బడుగు బలహీన వర్గాలకు చెందాల్సిందేనని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఆయాంలో అక్రమాలకు, భూ దందాలకు అవకాశాలు ఉండబోవని పునర్ఘాటించారు. అలాగే అక్రమాలకు పాల్పడే, పార్టీల నాయకుల, వ్యతిరేకులను బొంద పెడతామని పేర్కొన్నారు. వెలిశాల గుట్టలపై బి ఆర్ ఎస్ నాయకులు చేస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. అక్రమాలకు పాల్పడినట్లు నిరూపించడానికి ఏ సవాలు కైనా సిద్ధమని హెచ్చరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొక్కుల సదానందం, చిలుకల రాజ కొమురయ్య, సర్పంచ్ లు కోడారి అశోక్, మటిక సుజాత రవీందర్, కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు గంగాధరి రవీందర్, జిల్లా మండల నాయకులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, కటుకూరి నరేందర్, యూత్ అధ్యక్షుడు అల్లకొండ కుమార్, యూత్ టౌన్ అధ్యక్షుడు అల్లం రాజు, చిలుకల సదానందం, వేణు, ఆసంపల్లి సదానందం, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జయశంకర్ వార్త



భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# రేపాకలో విద్యుత్ శాఖ అధికారుల ప్రజా బాట

**రేగొండ జనవరి 13 ప్రభాతవార్త :**




మండలంలోని రేపాక గ్రామంలో విద్యుత్ శాఖ అధికారులు మంగళవారం ప్రజా బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యుత్ ప్రమాదాల నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు. డిజిటల్ చెల్లింపులపై అవగాహన కల్పించారు. విద్యుత్ కనెక్షన్ల సమస్య ఉన్నచోట వాటిని పరిశీలించి పరిష్కరించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ డీఈ పాపి రెడ్డి మాట్లాడుతూ ఎలాంటి విద్యుత్ సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రజలకు నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్ ను అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు చెప్పారు. విద్యుత్ శాఖ ఏఈ రాజు, లైన్ ఇన్స్పెక్టర్ రామ్ చందర్, లైన్ మెన్ రజాక్, అసిస్టెంట్ లైన్ మెన్ గట్టు శ్యాం, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కిష్టయ్య, సర్పంచ్ స్వప్న తిరుపతి, సిబ్బంది రంజిత్, దేవేందర్, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన జిల్లా విద్యాశాఖ అధికారి

**భూపాలపల్లి, జనవరి 13, ప్రభాతవార్త**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భూపాలపల్లి నందు టెక్నికల్ సర్టిఫికెట్ కోర్స్ డ్రాయింగ్ హైయర్, లోయర్, టైలరింగ్ ఎంబ్రాయిడరీ హయ్యర్ పరీక్షలు నాల్గవరోజు జిల్లా విద్యాశాఖ అధికారి యం. రాజేందర్ సందర్శించారు. ఉదయం మరియు సాయంత్రం పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి యం.రాజేందర్ తెలిపారు. డ్రాయింగ్ లోయర్ గ్రేడ్ 159 మంది దరఖాస్తు చేసుకోగా 113 మంది హాజరైనట్లు 46 మంది గైర్హాజరు అయినట్లు డ్రాయింగ్ హయ్యర్ గ్రేడ్ 50 మంది దరఖాస్తు చేసుకోగా 46 మంది హాజరైనట్లు 4 గురు గైర్హాజరైనట్లు తెలియజేశారు. పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ విధించి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పరీక్ష కేంద్రంలో త్రాగునీరు విద్యుత్తు వంటి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. వీరి వెంట ఏ ఎస్ ఓ రామకృష్ణ, చీఫ్ సూపరింటెండెంట్ రామ్ ధన్, డిపార్ట్మెంటల్ అధికారి సతీష్, పరీక్షల సహాయకులు కుసుమ కృష్ణమోహన్, సిట్టింగ్స్ స్కాడ్ రంగు అనూష ఉన్నారు

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు సింగరేణి కాలరీస్ హై స్కూల్ విద్యార్థులు ఎంపిక

**భూపాలపల్లి, జనవరి 13, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 9వ తేదీన నిర్వహించిన జిల్లా స్థాయి ఎంపికలకు సింగరేణి కాలరీస్ హై స్కూల్ విద్యార్థులు అండర్12 బాలుర విభాగంలో బ్యాక్ త్రో ఈవెంట్ లో శివకుమార్ అదేవిధంగా అండర్ 12 బాలుర విభాగంలో లాంగ్ జంప్ ఈవెంట్లో రిశ్వంత్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనారు. ఎంపికైన విద్యార్థులు ఈనెల 18వ తేదీన ఆదిలాబాద్ లో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలలో పాల్గొననున్నారు. ఎంపికైన విద్యార్థులను సింగరేణి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీ రాణి , ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ శైలజ మరియు ఉపాధ్యాయులు అభినందించారు.

# సమ్మెబాటలో నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులు



మహబూబాబాద్ టౌన్,జనవరి13,ప్రభాతవార్త: గత నాలుగు నెలలుగా వేతనాల రాకపోవడంతో ఎదురుచూసి అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నామని ఎన్‌హెచ్ఎం జిల్లా కోఆర్డినేటర్ ఉమాకర్ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, డియంహెచ్‌వోకు సంబంధిత నోటీసులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నెల 13నుండి 21వ తేదీలో తమకు వేతనాలు చెల్లించాలని కోరారు. ఎన్‌హెచ్ఎం రాష్ట్ర సంఘం పిలుపులో భాగంగా ఈ నెల 22న సమ్మెకు వెళ్తున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని ప్రతి నెల 1వ తేదీన వేతనాలు ఇవ్వాలని కోరారు. జిల్లాలోని అన్ని పిహెచ్‌సిలో సంబంధిత అధికారులకు సమ్మె నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, జ్యోతి, శ్రీకాంత్, అరుణ, లలిత, పవన్, నితిన్, రవి, శ్రీనివాస్‌రావు, నిలోహన, సౌమిత్, రాజ్‌కుమార్, రాజ్యలక్ష్మి, అరుణ్, శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.



మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## 26వ వార్డులో ముగ్గుల పోటీలు

మహబూబాబాద్ టౌన్,జనవరి13,ప్రభాతవార్త:



సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం పట్టణంలోని సిగ్నల్ కాలనీ 26వ వార్డులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పొన్నం మాధవి అధ్యక్షతన ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ మహిళల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడం కోసమే ముగ్గుల పోటీలు నిర్వహించారన్నారు. కుల, మతాలు, పార్టీలకు అతీతంగా అభివృద్ధిలో ముందుకు సాగుతూ ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో నిర్వహించాలన్నారు. అనంతరం పోటీలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.2వేలు, రెండవ బహుమతి రూ.1500, మూడవ బహుమతి ముగ్గురికి వెయ్యి చొప్పున, పోటీలో పాల్గొన్న 120మందికి కన్సోలేషన్ బహుమతులు ప్రధానం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా కార్యదర్శి చెన్నూర్ విజయలక్ష్మి, సీనియర్ నాయకులు సత్యమనోరమ, దుద్దెల రామ్మూర్తి, 26వ వార్డు అధ్యక్షులు బండి వెంకన్న, వెంకన్న, వీరన్న, పద్మ, శోభ, రమ్య, జమున, పద్మ, శ్రీదేవి, కాలనీవాసులు పాల్గొన్నారు.

## వార్త దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

**-ఎమ్మెల్యే కోరం కనకయ్య**

బయ్యారం,జనవరి13,ప్రభాతవార్త:



ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా వార్త దినపత్రిక నిలువాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. మంగళవారం బయ్యారం మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్ కార్యాలయంలో వార్త దినపత్రిక వార్షిక క్యాలెండర్‌ను ఎమ్మెల్యే కోరం కనకయ్య, సొసైటి మాజీ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్తూ సమస్యలను పరిష్కరించడంలో వార్త దినపత్రిక ముందు వరుసలో ఉందని అభినందించారు. రానున్న రోజుల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి పెద్దఎత్తున తీసుకెళ్లేందుకు వార్త దినపత్రిక దోహదపడాలన్నారు. ఈ కార్యక్రమంలో గార్ల,బయ్యారం సీఐ రవీందర్, ఎస్సై తిరుపతి, కొత్తపేట సర్పంచ్ ప్రవీణ్‌నాయక్, తిరుమల ప్రభాకర్‌రెడ్డి, సూరం సుధాకర్‌రెడ్డి, వెంకటపతి, నాగేశ్వరరావు, సంపత్, శ్రీనివాస్, శ్రీను, బయ్యారం ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు సుమన్‌రెడ్డి, ఇంద్రారెడ్డి, వెంకట్రావు, కపిల్, నర్సయ్య, యూసుఫ్, వినయ్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి సందర్భంగా కొత్తపేటలో ముగ్గుల పోటీలు

బయ్యారం,జనవరి13,ప్రభాతవార్త:

సంస్కృతి, సాంప్రదాయాలకు ముగ్గుల పోటీలు ప్రతిబింబం అని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. బయ్యారం మండలంలోని కొత్తపేట గ్రామ పంచాయతీ ఆవరణలో మంగళవారం సర్పంచ్ భూక్య ప్రవీణ్‌నాయక్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన మహిళలకు ఎమ్మెల్యే కోరం కనకయ్య చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటి చైర్మన్ మధుకర్‌రెడ్డి, ఉప సర్పంచ్ వీరభద్రం, వార్డు సభ్యులు సరేష్, రాంబాబు, చుక్కయ్య, సాల్కి, మహిళలు పాల్గొన్నారు.



## కళ్యాణలక్ష్మి, సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

**-ఎమ్మెల్యే కోరం కనకయ్య**

బయ్యారం,జనవరి13,ప్రభాతవార్త:



మండలకేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో తహశీల్దారు నాగరాజు, ఎంపిడిఓ దీపిక అధ్యక్షతన కళ్యాణలక్ష్మి, సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిన నాటి నుండి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. మండలంలో ఇప్పటి వరకు 541మంది లబ్ధిదారులకు ఐదు కోట్ల 48లక్షల, 63వేల, 568రూపాయల చెక్కులను ఆయా పథకాల్లో భాగంగా పంపిణీ చేసినట్లు తెలిపారు. మంగళవారం 51మందికి కళ్యాణలక్ష్మి చెక్కులు, 29మందికి సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసినట్లు తెలిపారు. అనంతరం సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్‌చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బయ్యారం సర్పంచ్‌లు శాంతి, ప్రవీణ్‌నాయక్, జయంతి, మాజీ సొసైటి చైర్మన్ మధుకర్‌రెడ్డి, సీఐ రవీందర్, ఎస్సై తిరుపతి, సర్పంచ్‌లు, నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## వ్యవసాయ భూమిలో అక్రమంగా ఫెన్సింగ్

**-న్యాయం చేయాలంటూ బాధితుని పిర్యాదు**

చిన్నగూడూరు,జనవరి13,ప్రభాతవార్త:

చిన్నగూడూరు గ్రామానికి చెందిన రైతు నీలం శంకరయ్య గ్రామ రెవెన్యూ పరిధిలో మొగ్యతండాకు వెళ్లే దారిలో ఉన్న భూమిని గత 40ఏళ్ల కిందట కొనుగోలు చేసి నాటి నుండి సేద్యం చేస్తున్నట్లు తెలిపారు. నాలుగేళ్ల కిందట పామాయిల్ తోట వేసి సాగుచేస్తున్నానన్నారు. గత అర్ధరాత్రి కొంతమంది దుండగులు గేట్ తాళం పగులగొట్టి అక్రమంగా లోనికి ప్రవేశించి పామాయిల్ తోటను ధ్వంసం చేసి తోట మధ్యలో ఫెన్సింగ్ వేసి కబ్జాకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి విషయంపై స్థానిక పోలీస్ అధికారికి, తహశీల్దారుకు పిర్యాదు చేసినట్లు తెలిపారు. తనకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా రైతు కోరాడు.



## జిల్లాలో యూరియా కొరత లేదు

**-జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సరిత**

మహబూబాబాద్ అగ్రికల్చర్,జనవరి13,ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లాలో యూరియా కొరత లేదని రైతులు ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి సరిత తెలిపారు. మంగళవారం స్థానిక ప్రాథమిక వ్యవసాయ శాఖ ద్వారా అందిస్తున్న యూరియా పంపిణీని సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు అవసరం మేరకే యూరియా వినియోగించుకోవాలని, అధిక మోతాదులో వాడడం వలన భూసారం దెబ్బతింటుందని తద్వారా దిగుబడులు తగ్గుతాయన్నారు. అదేవిధంగా ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తద్వారా ప్రభుత్వ పథకాలకు అర్హులవుతారన్నారు. టెక్నికల్ ఏవో శ్రీదేవి, మండల వ్యవసాయ అధికారి తిరుపతిరెడ్డి, ఏఈవో బాలాజి, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఆర్టీఐ పిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా శివకుమార్

గార్ల,జనవరి13,ప్రభాతవార్త:



హైద్రాబాద్‌లో జరిగిన సమావేశంలో సమాచార హక్కుచట్టం పరిరక్షణ కమిటీ జాతీయ ఉపాధ్యక్షులు ఏటి ఆంజనేయులు ఆధ్వర్యంలో వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు శ్రీనివాస్ ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు ఎలిగండ్ల వెంకటేష్ సూచనలతో రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ శివకుమార్‌ను నియమించారు. ఈ సందర్భంగా శివ కుమార్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఇంతటి బాధ్యతను అప్పగించినందున జాతీయ, రాష్ట్ర కమిటీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు.

# రొడ్డు బాదనుండి విముక్తి కల్పించాలి : మాజీ ఎంపిపి ఎర్రబెల్లి మాధవి

## కాచికల్ టు మేచరాజుపల్లి రొడ్డు నిర్మాణం పూర్తి చేయాలి

నెల్లికుదురు,జనవరి 13, ప్రభాతవార్త

మండలంలో కాచికల్ నుండి మేచరాజుపల్లి తారు రొడ్డు నిర్మాణం పనులను తక్షణమే పూర్తిచేసి, రొడ్డు రవాణాను సులభతరం చేయాలని మాజీ ఎంపిపి ఎర్రబెల్లి మాధవినవీన్‌రావు డిమాండ్ చేశారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ..... మండల కేంద్రానికి దూరంగా గ్రామం మేచరాజుపల్లి ఐనందున మండల కేంద్రంలోని వివిధ కార్యాలయాల్లో వివిధ పనుల నిమిత్తం ప్రతిరోజు మేచరాజుపల్లి గ్రామం నుండి ప్రజలు ఎర్రబెల్లిగూడెం, కాచికల్ మీదుగా మండల కేంద్రానికి చేరుకుంటారు. ఈ క్రమంలో ఈ రొడ్డును అతి ముఖ్యమైనదిగా బావించి నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం రూ.13కోట్లతో కాచికల్‌నుండి మేచరాజుపల్లి 9కిలోమీటర్లకు మంజూరి చేసి, పనులు చేపట్టింది. బిఆర్ఎస్ ప్రభుత్వం ఆయాంలో మొదలైన రొడ్డు పనులు మద్యమద్యలో ఉన్నటువంటి కల్వర్టులను మాత్రమే పూర్తి చేసి, రోడ్డును వేయడం పనులు ప్రారంభించి రొడ్డు తవ్వకాలు, గుంతలు గుంతలతో పనులను చేస్తున్న సమయంలో ప్రభుత్వం మారి, కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో రొడ్డు నిర్మాణం



పనులల్లో పురోవృద్ధి లేక నిలిచిపోయిన గుంతల రొడ్డుద్వార వాహనాలు వెళ్ళాలంటే ఇబ్బందిగా మారిందన్నారు .ప్రస్తుతం మండల కేంద్రం నెల్లికుదురుకు చేరుకోవాలంటే మేచరాజుపల్లి, అన్నారం, తొర్రూరు నుండి నెల్లికుదురు చేరుకోవాల్సి వస్తుందని, దీనితో సమయంతోపాటు ఆర్థికంగా వాహనదారులకు బారం పడ్తుందన్నారు.ప్రభుత్వంలో బాద్యులైన స్దానిక ఎంపి, ఎమ్మెల్యేలు ప్రత్యేక చొరుకచూపి నిలిచిపోయిన రొడ్డు నిర్మాణంను తక్షనమే పూర్తి చేయించి, ప్రజలను రొడ్డు ఇబ్బంది నుండి విముక్తి చేయాలని కోరారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన చర్లపల్లి సర్పంచ్

బయ్యారం,జనవారి13,ప్రభాతవార్త:



మండలంలోని చర్లపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ బానోత్ బాలకృష్ణ గత డిసెంబర్ 14న స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీచేసి గెలుపొందారు. బాలకృష్ణ కాంగ్రెస్ పార్టీలో చేరగా మంగళవారం చర్లపల్లి గ్రామంలో మాజీ సొసైటి చైర్మన్ మధుకర్‌రెడ్డి, ఎమ్మెల్యే కోరం కనకయ్యలు అతనికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రవీణ్‌నాయక్, తిరుమల ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్, నాగేశ్వరరావు, వెంకటపతి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## లక్ష్మిపురంలో ఎరువుల విక్రయ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే.

బయ్యారం,జనవరి13,ప్రభాతవార్త:



మండలంలోని వెంకటాపురం గ్రామపంచాయతీ లక్షి ్మపురంలో ఎరువుల కేంద్రాన్ని సొసైటీ మాజీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ రావు, వ్యవసాయ అధికారి రాజుతో కలిసి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇక రైతు తిప్పలు తప్పినట్లు చెప్పారు. లాభాపేక్ష లేకుండా తక్కువ ధరలకే రైతులకు ఎరువులు, పురుగు మందులు రైతన్నల సాగుకు అవసరమైనవన్నీ ఎరువుల విక్రయాలు అందుబాటులోకి తెచ్చినట్లు వెల్లడించారు. అదేవిధంగా బయ్యారం సొసైటి ఆధ్వర్యంలో ఇప్పటికే ఉన్న గంధంపల్లి, ఉప్పలపాడు, కంబాలపల్లి కేంద్రాలకు అదనంగా ఏర్పాటు చేసిన నాల్గవ అదనపు ఎరువుల విక్రయ కేంద్రం అని తెలిపారు. ఈ కొత్త విక్రయ కేంద్రం ద్వారా ఇసుకమేది, మిర్యాలపెంట, వెంకటాపురం, నారాయణ పురం నాలుగు మారుమూల ఏజెన్సీ గ్రామాల రైతులకు ఎరువుల అవసరాలు తీరనున్నాయి. ఈ గ్రామపంచాయతీల పరిధిలో సుమారు 6342ఎకరాల వ్యవసాయ భూమి ఉండగా, దాదాపు 1746మంది రైతులు లబ్ధి పొందనున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్ లు, రైతులు, ఏఈవోలు పాల్గొన్నారు.

## రోడ్డుకు మరమ్మతులు చేయించిన సిపిఎం నాయకుడు

బయ్యారం,ప్రభాత వార్త,జనవరి 13.



బయ్యారం మండలం జగ్గుతండా గ్రామపంచాయతీ పరిధిలో గల గుండ్రతిమడుగు వెళ్లే ప్రధాన రహదారి అయినా సంత రోడ్డు గుంతల మయంగా మారిన రోడ్డు పై ప్రయాణికులు వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ నేపథ్యంలో స్థానిక సిపిఎం నాయకులు అంగిరేకుల నాగేశ్వరావు స్థానిక నాయకులతో కలిసి రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు చేశారు. ఈ సందర్భంగా అటు వైపు వెళ్లే ప్రయాణికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగ్గు తండా వార్డు సభ్యులు గూగులోత్ రూపేష్, గడ్డం, వెంకట్ రెడ్డి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేయూలో నిర్వహించే జాతీయ సెమినార్‌కు ఆహ్వానం

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 13 ప్రభాతవార్త :



కాకతీయ యూనివర్సిటీ రాజనీతిశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో కేయూ సెనేట్ హాల్ లో ఫిబ్రవరి 16,17 తేదీలలో భారతదేశంలో సరళీకరణ అనంతరం జన రంజక విధానాలు అనే అంశంపై రెండురోజుల పాటు నిర్వహించే జాతీయ సెమినార్‌కు రావలసిందిగా ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ కోదండరాం, ప్రొఫెసర్ కె.శ్రీనివాస్, ప్రొఫెసర్ కంచఐలయ్య, వీక్షణం చీఫ్ ఎడిటర్ ఎన్. వేణుగోపాల్ ను కాకతీయ యూనివర్సిటీ రాజనీతీశాస్త్ర విభాగం అధ్యాపక బృందం కలిసి సెమినార్‌కు సంబంధించిన బ్రోచర్లు అందించి సాధారంగా ఆహ్వానించారు. కాకతీయ విశ్వవిద్యాలయంలో రెండురోజుల పాటు జరిగే ఈ జాతీయ సెమినార్‌లో విద్యార్థులు, రీసెర్చ్‌స్కాలర్స్, అధ్యాపకులు పెద్ద సంఖ్యలో హాజరు కాబోతున్నట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో కె.యు.రాజనీతీ శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ సంకీనేని వెంకటయ్య, బోర్డు ఆఫ్ స్టడీస్ చైర్మన్ డాక్టర్ గడ్డం క్రిష్ణ, అధ్యాపకులు డాక్టర్ వి.సత్యనారాయణ, డాక్టర్ డాక్టర్ పి.నాగారాజు, డాక్టర్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## ప్రజలకు అరైవ్ అలైవ్‌పై పోలీసుల అవగాహాణ : ఎస్సై చిర్ర రమేష్‌బాబు

నెల్లికుదురు,జనవరి 13, ప్రభాతవార్త




తెలంగాణ రాష్ట్రప్రభుత్వం దేశంలోనే తొలిసారిగా రొడ్డు ప్రమాధాల నివారణే లక్ష్యంగా డిజిపి శివధర్‌రెడ్డి నేతృత్వంలో పోలీసుశాఖ చేపడుతున్న వినూత్న కార్యక్రమం అని స్దానిక ఎస్సై చిర్ర రమేష్‌బాబు తెలిపారు. మంగళవారం స్దానిక విశ్రాంతి భవనంలో వాహాన చోదుకులు, ప్రజలతో ఏర్పాటు చేసిన సమావేశంలో రొడ్డు భద్రతలు, తీసుకోవాల్సిన బాద్యతలపై ప్రతిజ్ఞ చేయించిన అనంతరం ఎస్సై స్దానిక తహాశీల్దార్ నరేష్‌తో కలిసి మాట్లాడుతూ...జనవరి 13 నుండి 24వరకు జిల్లా పరిధిలో ఎస్పీ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్లలో అమలులోకి వచ్చిందన్నారు. రొడ్డు ప్రమాదాలు జరుగకుండా తీసుకొవల్సిన జాగ్రత్తలు, రొడ్డు ప్రమాధాల్లో కుటుంబంలో యజమాని రొడ్డు ప్రమాధానికి గురైతే అకుటుంభం రోడ్డున పడేతీరు వంటి అనేక అంశాలపై క్లుప్తంగా ఎస్సై వివరించారు. ప్రమాదాల నుండి తప్పించుకోవడానికి ప్రతి ఒక్కరు హెల్మేంట్ ధరించాలని, మద్యం సేవించి వాహానాలను నడిపి ప్రమాధాలను తెచుకొవద్దని సూచించారు. 'అరైవ్ అలైవ్' అనేది కేవలం నినాదం మాత్రమే కాదని, రొడ్డు భద్రతకోసం ప్రతి ఒక్కరి బాగసామ్యంతో ముందుకు సాగే ఉద్యమం అని పిలుపునిచ్చారు పలువరు పాల్గొన్నారు.

## కల్లుగీత కార్మిక సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



నరసింహుల పేట జనవరి 13 ప్రభాతవార్త

మండల కేంద్రంలో మంగళవారం కల్లుగీత కార్మిక సంఘం నూతన క్యాలెండర్ను స్థానిక అంబేద్కర్ సెంటర్లో ఎస్సై సురేష్ నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కేజీ కేస్ మండల అధ్యక్షులు రామన్న గౌడ్ చలమల్ల యాదగిరి రవి ప్రభాకర్ ఉప సర్పంచ్ రామ్మూర్తి ఉపేందర్ సీతారాములు రమేష్ వెంకన్న రామ్మూర్తి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికుల హామీలను అమలు చేయాలి

నరసింహుల పేట, జనవరి 13, ప్రభాతవార్త

గీత కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని మండల గీత కార్మికుల సంఘం అధ్యక్షులు రామన్న గౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశమైన మాట్లాడుతూ గీత కార్మికులందరికీ 4వేల రూపాయలు పింఛన్లు పెంచి ఇవ్వాలని కొత్తగా దరఖాస్తు చేసుకున్న అర్హులైన గీత కార్మికులందరికీ పెంచలన వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సంఘ బాధ్యతలు మోహన్ గౌడ్ యాదగిరి రవి ప్రభాకర్ రామ్మూర్తి ఉపేందర్ సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి వేడుకలకు సిద్ధమైన పల్లెలు

### నేడు భోగితో ప్రారంభం కానున్న సంబురాలు





గూడూరు, జనవరి 13, ప్రభాతవార్త

పల్లెల్లో మూడు రోజుల పాటు సందడి చేసే అతి పెద్ద పండుగ సంక్రాంతి పండుగ అన్న విశయం అందరికి తెలిసిందే. ప్రతి సంవత్సరం పుష్య మాసంలో సూర్యుడు మకర రాశిలో ప్రవేశించే సమయాన్ని మకర సంక్రమణంగా చెప్పుకునే క్రమంలో సంక్రాంతి పండుగ సంబురాలు జరుపుకోవడం ఆనవాయితి. పాడి పంటలు చేతికొచ్చే సమయంలో జరుపుకునే ఈ పండుగను రైతు పండుగగా కూడా చెప్పుకుంటారు. కాగా ఈ సంవత్సరం ఈ సంక్రాంతి సంబురాలను ఈనెల 14 నుండి 16 వరకు జరుపుకోనున్నారు. ఇప్పటికే ప్రభుత్వం విద్యా సంస్థలకు సెలవులు ఇవ్వడంతో గ్రామాలన్నీ సందడిగా మారాయి. ఆటల పోటీలు, గాలిపటాల ఎగిరివేతలు, ముగ్గుల పోటీలతో హంగామా చేస్తున్నారు. కబడ్డీ, క్రికెట్ క్రీడోత్సవాలను పోటాపోటీగా నిర్వహిస్తున్నారు. సంక్రాంతి పండుగ జరుపుకునే ఈ మూడు రోజులు పల్లెల్లో సందడే సందడి. తొలిరోజు భోగి పండుగతో సంక్రాంతి సంబురాలు ప్రారంభమవుతాయి. ఆరోజు అంటే ఈనెల 14న ప్రతి రైతు ఇంట గోపూజలతో పాటు వైష్ణవాలయాల్లో గోదాదేవి కళ్యాణోత్సవం నిర్వహిస్తారు. పవిత్ర ధనుర్మాస ముగింపును పురస్కరించుకొని రంగనాథస్వామి, గోదాదేవి కళ్యాణాన్ని నిర్వహించడం ఆనవాయితి. అమ్మవారు రచించిన తిరుప్పావయ్ పాశురాలతో ముప్పయ్ రోజుల పాటు వ్రతాన్ని ఆచరించిన భక్తులు గోదా కళ్యాణం నాటితో ఆ వ్రతాన్ని విరమిస్తారు. స్థానిక శ్రీలక్ష్మీనారాయణస్వామి ఆలయంతో పాటు మండలంలోని మదనాపురం గ్రామంలో ఉన్న గోదా, లక్ష్మీ సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో గోదా కళ్యాణ వేడుక ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అదేవిధంగా ఈనెల 15న సంక్రాంతి, 16న కనుమ పండుగ జరుపుకోనున్నారు. పండుగ సందర్భంగా ప్రతి ఇంట పిండి వంటల ఘుమఘుమలు గుబాళిస్తున్నాయి. అందంగా అలంకరించిన గంగిరెద్దుల ప్రదర్శనకు కుడా ఆ సామాజికవర్గ కుటుంబాలు సిద్ధమయ్యాయి. ఇంటింటికి వెళ్లి గంగిరెద్దును ఆడించి ఇంటిల్లిపాదిని దీవించి కానుకలు అడుక్కొని వెళతారు. తమ ముంగిళ్లను రంగురంగుల సంక్రాంతి ముగ్గులతో నింపేందుకు ఆడపడుచులు సిద్ధమవుతుండగా మార్కెట్లో రకరకాల రంగు ముగ్గు పొడులను పోటీ పడి విక్రయిస్తున్నారు. మొత్తానికి ఈ మూడు రోజులు సంక్రాంతి పండుగను కన్నుల పండుగగా జరుపుకునేందుకు మండలంలోని గ్రామాలన్నీ సిద్ధమయ్యాయి. ఆలయాలు ఆధ్యాత్మికశోభను సంతరించుకుంటున్నాయి. సంక్రాంతి సందర్భంగా మండలంలోని మచ్చర్ల శివారు అటవీ ప్రాంతంలోని దేవునిగుట్టపై మల్లిఖార్జునస్వామి జాతర కూడా ఈనెల 14 నుండి మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించనున్నారు.




## గుడుంబా పట్టివేత-ఇద్దరి అరెస్టు

గూడూరు, జనవరి 13, ప్రభాతవార్త

గూడూరు పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతంలో మంగళవారం గుడుంబా దాడులు నిర్వహించినట్లు స్థానిక ఎక్సైజ్ సిఐ భిక్షపతి తెలిపారు. ఈ సందర్భంగా గుడుంబా విక్రయిస్తున్న ఇద్దరు మహిళలను అరెస్టు చేసి వారి నుండి 6 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఆ ఇద్దరు మహిళలను అదేరోజు గూడూరు తహసిల్దార్ నాగభవాని ముందు బైండోవర్ చేసినట్లు సిఐ తెలిపారు. గుడుంబా తయారు చేసినా, విక్రయించినా చట్టపరంగా చర్యలు తప్పవని ఆయన తెలిపారు.

## రోడ్డు భద్రతా సూత్రాలపై అవగాహన

గూడూరు, జనవరి 13, ప్రభాతవార్త



వాహనాలపై ప్రయాణిస్తున్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పోలీసుల ఆధ్వర్యంలో మంగళవారం మండల వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈమేరకు సభలు, సమావేశాలు, గ్రూపు చర్చలు ఏర్పాటు చేసి సుఖ ప్రయాణం ద్వారా క్షేమంగా ఇంటికి చేరడానికి పాటించాల్సిన రోడ్డు భద్రతా సూత్రాల గురించి వివరించారు. మండలంలోని అన్ని గ్రామాల వారికి అవగాహన కలిగించేందుకు క్లస్టర్ల వారీగా ఈ అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. గూడూరు మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్ఐ గిరిధర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఆధ్వర్యంలో చేపట్టిన 'అరైవ్-అలైవ్' కార్యక్రమం గురించి ప్రజలకు పూర్తి స్థాయిలో వివరించడానికి వాహనదారులు, అద్దె వాహనాల డ్రైవర్లతో అవగాహన సమావేశాలు ఏర్పాటు చేసి ఆయా గ్రామాల ప్రముఖుల సమక్షంలో సూచనలు చేయడం జరుగుతున్నదని అన్నారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు క్షేమంగా ఇంటికి చేరే విధంగా ప్రయాణాల పట్ల జాగ్రత్తలు పాటించాలని, ద్విచక్రవాహనదారులు విధిగా హెల్మెట్‌లు ధరించాలని, అవసరమైన అన్ని రక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. గూడూరు సమావేశంలో స్థానిక సర్పంచ్ వాంకుడోతు సునితకొమ్మాలునాయక్‌తో పాటు పలువురు పాల్గొన్నారు. గ్రామాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమాల్లో ఎఎస్ఐలు బిచ్యా, వెంకట్రాంలతో పాటు హెచ్‌సిలు, పిసిలు పాల్గొన్నారు.

## అమ్మవారిపేట మినీ మేడారం జాతర పై సమీక్ష

కాజీపేట్ జనవరి13(ప్రభాతవార్త)





లక్షలాది మంది భక్తులకు తాగునీరు, పారిశుధ్యం, తాత్కాలిక మరుగుదొడ్లు, విద్యుత్ సరఫరా వంటి మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి.ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, అధికారులు, కమిటీ సభ్యుల సమిష్టి కృషితో జాతరను ఘనంగా నిర్వహించాలన్న ఎమ్మెల్యే నాగరాజుహన్మకొండ జిల్లా కాజీపేట మండల పరిధిలోని మినీ మేడారంగా ప్రసిద్ధిగాంచిన అమ్మవారిపేట శ్రీ సమ్మక్క-సారలమ్మ జాతరను భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా, సంప్రదాయబద్ధంగా, భక్తిశ్రద్ధలతో పాటు అత్యంత భద్రతతో నిర్వహించేందుకు వర్ధన్నపేట శాసనసభ్యులు, విశ్రాంత ఐపీఎస్ అధికారి, కేఆర్ నాగరాజు అధికార యంత్రాంగంతో కలిసి సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. తొలుత శ్రీ సమ్మక్క సారక్క అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే నాగరాజు, అనంతరం జాతరకు సంబంధించిన వాల్ పోస్టర్ ను ఎమ్మెల్యే నాగరాజు, మేయర్ సుధారాణిఆవిష్కరించారు. ఈ సమీక్ష సమావేశంలో నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్అధికారులు, రెవెన్యూ శాఖ, పోలీస్ శాఖ, ఆర్!!బి శాఖ, ఆర్టీసీ శాఖ, విద్యుత్ శాఖ, వైద్య ఆరోగ్య శాఖల అధికారులు పాల్గొని జాతర ఏర్పాట్లపై విస్తృతంగా చర్చించారు. జాతరకు వచ్చే లక్షలాది మంది భక్తులకు తాగునీరు, పారిశుధ్యం, తాత్కాలిక మరుగుదొడ్లు, నిరంతర విద్యుత్ సరఫరా, వైద్య శిబిరాలు, అంబులెన్స్ సేవలు, అగ్నిమాపక ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, ప్రత్యేక ఆర్టీసీ బస్సుల నిర్వహణ వంటి అన్ని మౌలిసదుపాయాలను పకడ్బందీగా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే అధికారులను స్పష్టంగా ఆదేశించారు. భక్తుల భద్రతే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత అని ఎమ్మెల్యే కేఆర్ నాగరా జు స్పష్టం చేశారు. జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖను ఆదేశించారు. జాతర నిర్వహణలో అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి, చిన్న సమస్య కూడా పెద్దదిగా మారకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ముఖ్యంగా రద్దీ నియంత్రణ, మహిళలు, వృద్ధులు, చిన్నారులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అమ్మవారి జాతర జరిగే ప్రదేశంలో కొంత భాగం ప్రైవేటు వ్యక్తులకు చెందిన భూమిగా ఉన్నందున, ఆ సమస్యను శాశ్వతంగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. దేవాదాయ శాఖకు సంబంధించిన భూమి ఎక్కడైనా అందుబాటులో ఉంటే, రెవెన్యూ మంత్రి దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లి, జాతరకు అవసరమైన అదనపు భూమిని కేటాయించే విధంగా పూర్తి స్థాయిలో కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. సమీక్ష అనంతరం అమ్మవారిపేట జాతర కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, జాతర కమిటీ సభ్యులకు కండువాలు కప్పి, సంప్రదాయాలను గౌరవిస్తూ, క్రమశిక్షణతో, భక్తుల సేవే లక్ష ్యంగా పనిచేసి ఈ పవిత్ర జాతరను విజయవంతం చేయాలని కోరారు. ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, అధికారులు, జాతర కమిటీ సభ్యుల సమిష్టి కృషితోనే ఈ జాతర మరింత వైభవంగా జరుగుతుందని అన్నారు. ఈ సమీక్ష సమావేశంలో స్థానిక కార్పొరేటర్ జలగం అనిత, రంజిత్ రావు, 43వ డివిజన్ కార్పొరేటర్, అరుణ విక్టర్, జాతర కమిటీ చైర్మన్, పూడూరు బిక్షపతి, కమిటీ సభ్యుల ౹ప్రజాప్రతినిధులు, ప్రజలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వార్త పత్రిక 2026 క్యాలెండర్ ఆవిష్కరించిన జంగా.

కాజీపేట్ జనవరి13(ప్రభాతవార్త)



వార్త పత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్, జంగా. రాఘవరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాఠకులకు ఉపయోగ పడే విధంగా సమాచారంతో పాటు సమాజ హితాన్ని ప్రతిబింబించేలా క్యాలెండర్‌ను రూపొందించడం అభినందనీయమని తెలిపారు. ప్రజలతో పత్రికకు మరింత సన్నిహిత సంబంధం ఏర్పడేలా ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొంటూ, నూతన సంవత్సరంలో వార్తాపత్రిక మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా వార్త బ్యూరో, చెరుకు వేణు ప్రసాద్, హనుమకొండ టౌన్ రిపోర్టర్ శ్రీనివాసరావు, కాజీపేట రిపోర్టర్, మాతంగి. ప్రవీణ్, ధర్మసాగర్ వార్త రిపోర్టర్, పొలుమారి ప్రఫుల్ల కుమార్‌తో పాటు పలువురు ప్రముఖ రాజకీయ నాయకులు, పత్రిక ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**-పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**

**-రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి**

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం మహబూబాబాద్ పట్టణంలోని పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, జిల్లా ఎస్పి శబరీష్, జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ లెనిన్‌వత్సల్‌టొప్పొ, ఎమ్మెల్యే మురళినాయక్, ఎంపి బలరాంనాయక్, డిసిసి అధ్యక్షులు భూక్య ఉమ లతో కలసి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఇల్లందురోడ్‌లో 17వ వార్డులో 55లక్షలతో సిసి రోడ్లు, డ్రైనేజి కాలువలు, పైప్‌లైన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. బంధంచెరువు సుందరీకరణ పనులకు 7కోట్లు, 19వ వార్డులో 64లక్షల వ్యయంతో శంకుస్థాపనలు చేశారు. 33వ వార్డులో 44లక్షల వ్యయంతో సిసిరోడ్లు, డ్రైనేజి నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. 23వ వార్డులో 59లక్షలతో సీసీరోడ్లు, డ్రైనేజి నిర్మాణాలకు శంకస్థాపన చేశారు. 11వ వార్డులో 12కోట్లతో నందన గార్డెన్‌లో గార్డెన్ రోడ్డు, హస్తినాపురం కాలనీ అభివృద్ధి, డ్రైనేజి పనులకు శంకుస్థాపనలు చేశారు. 32,18వ వార్డులో ఒక



కోటి రూపాయలతో బొడ్రాయి సెంటర్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. 14వ వార్డులో ఒక కోటితో బస్టాండ్ రోడ్ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.

-ఈ సందర్భంగా స్థానిక పి ఎస్ ఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక సంక్షేమ పథకాలు ప్రతి పేదవానికి అందించామని అన్నారు. గత పదేండ్లు తెలంగాణలో కుటుంబ పాలన సాగిందని విమర్శించారు. గత ప్రభుత్వ పథకాలు ఏ ఒక్కటి కూడా తీసేయలేదన్నారు. ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి రూ. 2లక్షల రుణమాఫి చేశామన్నారు. గత ప్రభుత్వం ఏ ఒక్కరికి గృహాన్ని నిర్మించిన దాఖలాలు లేవని, అనేక ప్రగల్భాలు పలికారని ఏ ఒక్క పథకాన్ని అందించలేదన్నారు. ఇందిరమ్మ ఇండ్లలో భాగంగా ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇళ్లు ఇచ్చామన్నారు. గత



ఎన్నికల్లో ఇచ్చిన హామి మేరకు పారదర్శకంగా అర్హులందరికి ఇళ్లు ఇచ్చామన్నారు. గత ప్రభుత్వంలో హాస్టల్ విద్యార్థులకు కనీసం కాస్మోటిక్ చార్జీలు కూడా ఇవ్వలేదన్నారు. నేటి ఈ ప్రజా ప్రభుత్వంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మించి కాస్మోటిక్ చార్జీలను పెంచామని అన్నారు. గత పదేండ్లలో ఏ ఒక్కరికి రేషన్‌కార్డు కూడా ఇవ్వలేకపోయారని కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులందరికి రేషన్‌కార్డులు అందజేసి సన్నబియ్యం అందజేస్తున్నామ న్నారు. రాష్ట్రంలో జిల్లాల విభజన సరైన రీతిలో జరుగలేదని శాస్త్రీయంగా పరిశీలించి జిల్లాల విభజనను పరిశీలిస్తామని ముఖ్యమంత్రి చెప్పగా రాష్ట్రాన్ని అగ్నిగుండంగా మారుస్తామని అవాకులు, చెవాకులు పెలుతున్నారని మండిపడ్డారు. ఇది ప్రజా ప్రభుత్వమని కాంగ్రెస్ పార్టీ నిరంతరం ప్రజల పక్షానా పోరాడే పార్టీ అన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బంది లేకుండా యూరియా పంపిణీ

**-జిల్లా వ్యవసాయ అధికారి జే.బాపు రావు**

**మల్హర్‌రావు, జనవరి 13, ప్రభాతవార్త**



మండలంలోని కొయ్యూరు, వల్లెంకుంట గ్రామాలలోని మన గ్రోమోర్ సెంటర్, హాక ఫార్మర్ సర్వీస్ సెంటర్, ఆగ్రోస్ రైతు సేవ కేంద్రాలను మంగళవారం జిల్లా వ్యవసాయ అధికారి జె.బాపురావు సందర్శించారు. విక్రయ కేంద్రాలలో యూరియా నిలువలను, స్టాక్ రిజిస్టర్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ..జిల్లాలో ప్రస్తుతం అన్ని మండలాల వ్యవసాయ ప్రాథమిక కేంద్రాలు, హాక, ఆగ్రోస్ కేంద్రాలలో సరిపడ యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఆందోళన చెందవద్దని తెలిపారు.



అదేవిధంగా విక్రయ కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా, ఈపాస్ మిషన్ ద్వారా రైతు యొక్క ఆధార్ నెంబర్ నమోదు చేసి మాత్రమే యూరి యా విక్రయించాలని దుకాణ నిర్వాహకులకు సూచించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన, ఎరువులను బ్లాక్ మార్కెట్లకు తరలించి అధిక ధరలకు విక్రయించిన వారిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయ అధికారి హెచ్చరించారు.

## శ్రీపాదరావు విగ్రహం వద్ద పార్కింగ్ ఫీజు వసూలు నిలిపివేయాలి

**-కాళేశ్వరం తొలి గ్రామసభలో తీర్మాణించిన వైనం**

**మహదేవపూర్, జనవరి 13, ప్రభాతవార్త**



మండలంలోని కాళేశ్వరం గ్రామ పంచాయతీ తొలి గ్రామసభలో శ్రీపాదరావు విగ్రహం వద్ద పార్కింగ్ ఫీజుల వసూలు నిలిపివేయాలని తీర్మాణం చేసినట్లు వెల్లడించారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలో పర్యాటకులు, భక్తుల వాహనాల పార్కింగ్ ఫీజు వసూళ్లపై నెలకొన్న వివాదానికి సంబంధించి ఇటీవల జరిగిన గ్రామసభలో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈనెల 9న నిర్వహించిన గ్రామసభలో స్థానిక ప్రజలు పార్కింగ్ వసూళ్ల తీరుపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రస్తుతం శ్రీపాదరావు విగ్రహం వద్ద పార్కింగ్ ఫీజు వసూలు కేంద్రం ఉండడం వల్ల గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామంలోని స్థానికుల ఇంటికి వచ్చే బంధువులను కూడా ఆపి, ఆధార్ కార్డులు చూపించాలని లేదా ఫోన్ చేసి మాట్లాడిపించాలని సిబ్బంది వేధిస్తున్నారని గ్రామస్థులు సభ దృష్టికి తీసుకువచ్చారు. ఇలా చేయడం వల్ల ఇంటికి వచ్చే అతిధుల మనోభావాలు దెబ్బతింటున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీపాదరావు విగ్రహం ప్రధాన కూడలి వద్ద వాహనాలను ఆపి ఫీజు వసూలు చేయడం వల్ల తీవ్ర ట్రాఫిక్ అంతరాయం కలుగుతోందని ప్రజలు ఫిర్యాదు చేశారు. దీనివల్ల నిత్యం రాకపోకలకు ఇబ్బందిగా మారుతోందని పేర్కొన్నారు. గ్రామసభలో చర్చించిన అనంతరం ప్రజలందరూ ఏకగ్రీవంగా ఒక తీర్మాణాన్ని ఆమోదించినట్లు తెలిపారు. ప్రస్తుతం శ్రీపాదరావు విగ్రహం వద్ద నిర్వహిస్తున్న వసూలు కేంద్రాన్ని తక్షణమే తొలగించాలని, వాహనాలను గోదావరి తీరం వద్ద గ్రామ పంచాయతీ కేటాయించిన నిర్ధేశిత పార్కింగ్ స్థలంలోను నిలపాలని, పార్కింగ్ ఫీజు వసూలు కూడా కేవలం ఆ పార్కింగ్ ప్రదేశంలోనే చేపట్టాలని, రోడ్లపై వాహనాలు నిలపడం వల్ల కలిగే ట్రాఫిక్ ఇబ్బందులను నివారించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈమేరకు గ్రామసభ నిర్ణయాన్ని అమలు చేయాలని కోరుతూ సంబంధిత అధికారులకు నోటీసు ద్వారా తెలియజేశారు. గ్రామస్థుల సౌకర్యాన్ని, వచ్చే భక్తుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ మార్పులు తక్షణమే అమలు చేయాలని గ్రామసభ డిమాండ్ చేసింది.

## రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

**-'ప్రాణం విలువ తెలుసలుకోండి..రోడ్డు నియమాలు పాటించండి'**

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**

**-గొల్లబుద్ధారంలో 'ఎరైవ్ ఎలైవ్' అవగాహన సదస్సు**

**భూపాలపల్లి రూరల్, జనవరి 13, ప్రభాతవార్త**

"ఎరైవ్ ఎలైవ్" రోడ్ సేఫ్టీ కార్యక్రమంలో భాగంగా భూపాలపల్లి మండలంలోని గొల్లబుద్ధారం గ్రామంలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంతెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "ఎరైవ్ ఎలైవ్" రోడ్ సేఫ్టీ కార్యక్రమంలో భాగంగా, జనవరి 13 నుండి 24 వరకు జిల్లాలో నిర్వహిస్తున్న ప్రత్యేక అవగాహన కార్యక్రమాలలో భాగంగా,



మంగళవారం భూపాలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని గొల్లబుద్ధారం గ్రామంలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడి వారికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా మానవ నిరక్ష్యం వల్లే జరుగుతున్నాయని, ముఖ్యంగా హెల్మెట్ ధరించకపోవడం, అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించడం వంటి కారణాల వల్ల ప్రాణనష్టం జరుగుతోందని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రిపుల్ రైడింగ్ చేయరాదని, అనుమతించిన వేగ పరిమితిని మించకుండా వాహనాలు నడపాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి వాహనదారుడు తనతో పాటు ఇతరుల ప్రాణ భద్రతను కూడా దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్ నియమాలను ఖచ్చితంగా పాటించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా ఆహ్వానించి, ప్రమాదాల కారణంగా వారు ఎదుర్కొంటున్న మానసిక వేదన, ఆర్థిక ఇబ్బందులను వారి అనుభవాల ద్వారానే ప్రజలకు తెలియజేయడం జరిగింది. ఈ సంఘటనలు ప్రజల్లో రోడ్డు భద్రతపై మరింత చైతన్యం తీసుకువచ్చేలా ఉపయోగపడ్డాయని ఎస్పీ తెలిపారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, చిన్న నిరక్ష్యం కూడా కుటుంబాలను జీవితాంతం బాధలోకి నెట్టే ప్రమాదం ఉందని పేర్కొంటూ, రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రతి ఒక్కరూ సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవాలన్నదే "ఎరైవ్ ఎలైవ్" కార్యక్రమం ప్రధాన లక్ష్యమని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి రవాణాశాఖ అధికారి సంధాని, ఫారెస్ట్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్ అధికారులు, పోలీస్ అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాళేశ్వరంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**-ముఖ్యఅతిథిగా హాజరైన డిసీసీ అధ్యక్షులు బట్టు కర్ణాకర్**

**మహదేవపూర్, జనవరి 13, ప్రభాతవార్త**

కాళేశ్వరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు జ్ఞాపకార్థం ప్రతి సంక్రాంతికి కాళేశ్వరంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు లేతకరి రాజబాబు మంగళవారం ప్రకటనలో తెలిపారు. విజేతగా నిలిచిన జట్టుకు మొదటి బహుమతిగా రూ.10,016/-, రెండవ బహుమతిగా రూ.5016/- నగదు అందజేస్తామని వారు తెలిపారు. టోర్నమెంట్ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బట్టు కర్ణాకర్ హాజరై ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయిస్తూ కరచాలనం చేశారు. మండల అధ్యక్షులు అక్బర్ ఖాన్, వామన్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కామిడి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు గందెసిరి సత్యనారాయణ, షేక్ జానీ, మైనార్టీ సబ్ డివిజన్ అధ్యక్షులు అస్సర్ ఖురేషి, యూత్ నాయకులు షేక్ షకీల్, మాచర్ల అరుణ్, మాచర్ల కిరణ్, కొండ్రా రాజబాబు, పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు, ఉపాధి పనులను వేగవంతం చేయాలి

**-మహాముత్తారం ఎంపీడీఓ నిశాంత్**

మహాముత్తారం, జనవరి 13, ప్రభాతవార్త



మండలంలోని సింగంపల్లి, కనుకునూరు గ్రామాలను మహాముత్తారం ఎంపీడీఓ నిశాంత్ మంగళవారం సందర్శించారు. ఈ పర్యటనలో ఆయన ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల పురోగతిని సమీక్షించారు. ఇందిరమ్మ ఇండ్లు, ఉపాధి హామీ పనుల పురోగతిపై స్థానిక అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ పనులలో కూలీల సంఖ్యను పెంచాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను లబ్ధిదారులు, పంచాయతీ కార్యదర్శులు వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. సింగంపల్లి గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణం పురోగతిని పరిశీలించి, త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. కనుకునూరు గ్రామంలో వర్షాలకు గండి పడిన మద్ది రామక్క చెరువును సందర్శించి, మరమ్మతు పనులను వెంటనే పూర్తి చేయాలని ఎంపీడీఓ ఆదేశాలు జారీ చేశారు.

## గ్రామాల అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి

**-సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షునిగా కొండగొర్ల బాపు నియామకం**

**-మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు కృతజ్ఞతలు తెలిపిన బాపు**

మహాముత్తారం, జనవరి 13, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షునిగా కొండగొర్ల బాపు నియమితులయ్యారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు ఈ నియామకం జరిగినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. తనపై నమ్మకంతో మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షునిగా బాధ్యతలు అప్పగించినందుకు కొండగొర్ల బాపు హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మండలంలోని సర్పంచ్‌లందరినీ సమన్వయం చేసుకుంటూ, గ్రామాల అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన ఈసందర్భంగా పేర్కొన్నారు. మండల అధ్యక్షునిగా బాపు నియామకం పట్ల స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, సర్పంచ్‌లు సంతోషం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## రోడ్డు నిబంధనలు పాటించి ప్రాణాలు కాపాడుకోవాలి

**-మహదేవపూర్ ఎస్సై కె.పవన్ కుమార్**

**-సూరారం గ్రామంలో 'అరైవ్ - అలైవ్'**

మహదేవపూర్, జనవరి 17, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆదేశాల మేరకు రోడ్డు సేఫ్టీ వారోత్సవాల సందర్భంగా మహదేవపూర్ మండలంలోని సూరారం గ్రామంలో (అరైవ్ అలైవ్) ప్రోగ్రామ్ నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్న అంశాల మీద యువతకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజలు, యువతకు బండి నడిపేటప్పుడు అన్ని పేపర్స్ కలిగి ఉండాలని, తప్పక హెల్మెట్ ధరించాలని, ఎక్కువ స్పీడ్‌గా బండ్లు నడుపొద్దు అని అవగాహన కల్పించడం జరిగింది. అలాగే రోడ్డు భద్రత నిబంధనలను ఉల్లంఘిస్తే భారీ జరిమానాలు తప్పవని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహదేవపూర్ ఎస్ఐ కె.పవన్ కుమార్, రెండవ ఎస్ఐ సాయి శశాంక్, సిబ్బంది, గ్రామ సర్పంచ్, వార్డు మెంబర్లు, యువత తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిబంధనలు పాటిద్దాం క్షేమంగా ఇంటికి చేరుకుందాం

**-జిల్లా అదనపు ఎస్పీ నరేష్, కాటారం డీఎస్పీ సూర్యనారాయణ**

**-కాటారంలో ఘనంగా 'ఎరైవ్ ఎలైవ్' రోడ్డు భద్రతా వారోత్సవాలు**

కాటారం, జనవరి 17, ప్రభాతవార్త



ఎరైవ్ ఎలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమంలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆదేశాల మేరకు భూపాలపల్లి అడిషనల్ ఎస్పీ నరేష్, కాటారం డిఎస్పీ ఎ.సూర్యనారాయణ ఆధ్వర్యంలో కాటారం ఎస్సై-2 కోడూరి రాజశేఖర్ మంగళవారం నుండి 10 రోజుల పాటు నిర్వహించనున్న ఎరైవ్ ఎలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి అడిషనల్ నరేష్ గారు, కాటారం డిఎస్పీ ఎ.సూర్యనారాయణ మాట్లాడుతూ..రోడ్డు భద్రత పట్ల అవగాహన కల్పిస్తూ, తగిన సూచనలు తెలియజేశారు. రోడ్డుపైన ప్రయాణించే ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనం నడపాల్సిన సూచిస్తూ, ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత పట్ల అవగాహన ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా భూపాలపల్లి అడిషనల్ ఎస్పీ నరేష్ అందరితో రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమంలో కాటారం మండల డాక్టర్ల బృందం, పాలిటెక్నిక్ కళాశాల లెక్చరర్స్, ఎన్‌జీఓ ప్రతినిధులు, కాటారం మండల సర్పంచులు, కాటారం గ్రామ ప్రజలు సుమారు 100 మంది, కాటారం పోలీస్ సిబ్బంది హాజరైనారు.

## మహిళల సృజనాత్మకతకు వేదికగా ముగ్గుల పోటీలు

**-ఒడిపిలవంచ సర్పంచ్ నరివెద్ది మాధవి**

**-సర్పంచ్ చేతుల మీదుగా విజేతలకు బహుమతుల ప్రధానం**

కాటారం, జనవరి 17, ప్రభాతవార్త

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మంగళవారం కాటారం మండలంలోని ఒడిపిలవంచ సర్పంచ్ నరివెద్ది మాధవి ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. మన సంప్రదాయాలను, కళలను గౌరవించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ పోటీల్లో గ్రామంలోని యువతులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను చాటారు. తెల్లవారుజాము నుంచే మహిళలు పంచాయతీ ఆవరణకు చేరుకుని రంగురంగుల ముగ్గులు, గొబ్బెమ్మలతో ఆ ప్రాంతాన్ని శోభాయమానంగా తీర్చిదిద్దారు. చుక్కల ముగ్గులు, గీత ముగ్గులు, సామాజిక అంశాలపై అవగాహన కల్పించే చిత్రాలను ముగ్గుల రూపంలో ప్రదర్శించి ఆకట్టుకున్నారు. ఈసందర్భంగా సర్పంచ్ నరివెద్ది మాధవి మాట్లాడుతూ..తెలుగువారి సంస్కృతిలో ముగ్గులకు ప్రత్యేక స్థానం ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి, మహిళల్లో ఉత్సాహం నింపడానికి ప్రతి ఏటా ఇలాంటి పోటీలను భవిష్యత్‌లో నిర్వహించడం జరుగుతుందన్నారు. పండుగ సంబరాలు గ్రామస్తులందరి మధ్య సోదరభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. పోటీల అనంతరం ఉత్తమ ముగ్గులను ఎంపిక చేసి విజేతలకు బహుమతులను సర్పంచ్ చేతుల మీదుగా ప్రధానం చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అపర్ణ, ఉపసర్పంచ్ మహేందర్, వార్డు సభ్యులు నరివెద్ది మమత-లక్ష్మీనారాయణ, ఫీల్డ్ అసిస్టెంట్ దండు మురళి, గ్రామస్తులు మేడ పోచయ్య, శ్యామసుందర్, అబ్బోజు సంతోష్ అయ్యగారు, కొత్త మూర్తి, దంద్రు దేవేందర్, సుధాకర్, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



## గడి హనుమాన్ నగర్‌లో పేకాట ముఠా భగ్నం

**-ఏడుగురు అరెస్ట్..రూ.8,370 స్వాధీనం**

**-కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు**

**-వివరాలు వెల్లడించిన ఎస్సై పవన్ కుమార్**

మహదేవపూర్, జనవరి 17, ప్రభాతవార్త

మహదేవపూర్ గ్రామంలోని గడి హనుమాన్ నగర్ వాడలో కొందరు వ్యక్తులు పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు వెంటనే ఎస్ఐ కె.పవన్ కుమార్, తన సిబ్బందితో యుక్తంగా గడి హనుమాన్ వాడలో పెట్రోలింగ్ చేస్తుండగా కొంత మంది వ్యక్తులు పేకాట ఆడుతూ కనిపించారు. పోలీసులను చూసి పారిపోతుండగా మొత్తం 7 గురి వ్యక్తులను పట్టుకున్నారు. వారి వద్ద నుండి 8,370/- రూపాయలు, పేక ముక్కలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## రెవెన్యూ జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డిని కలిసిన జిల్లా జిపిఓల సంఘం నేతలు

భూపాలపల్లి రూరల్, జనవరి 17, ప్రభాతవార్త



ఉద్యోగుల జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డిని కలిసిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా జిపిఓల సంఘం నేతలు హైదరాబాదులో అశోక హోటల్‌లో జరిగిన రాష్ట్ర సంఘం కార్యవర్గ సమావేశానికి జిల్లా నుండి జిపిఓల సంఘం అధ్యక్షుడు బందెల జితేందర్, ప్రధాన కార్యదర్శి ఇనుగాల కృష్ణమూర్తి, రాష్ట్ర కార్యదర్శి బండి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సమావేశంలో పాల్గొని అనంతరం రెవిన్యూ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డిని, జిపిఓల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గరికె ఉపేందర్ రావు లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇట్టి సమావేశంలో ఉద్యోగుల జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి జిపిఓలను ఉద్దేశించి మాట్లాడుతూ..ప్రతి జిల్లాలో డివిజన్ స్థాయిలో, మండల స్థాయిలో జిపిఓల కార్యవర్గాన్ని ఎన్నుకొని తద్వారా రెవెన్యూ శాఖ బలోపేతానికి కృషి చేస్తూ సమర్థవంతంగా ప్రజలకు రెవెన్యూ సేవలు అందిస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని సూచించారు. వీరి వెంట గణపురంమండల జీపీఓల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

## కొత్తపల్లిలో 'ప్రజా బాట'.. ప్రజల చెంతకు పాలన...

**-విద్యుత్ శాఖ డిఈ నాగరాజు, సర్పంచ్ కన్నీరు అరుణ-స్వామి**

**-గృహజ్యోతి, ఉచిత విద్యుత్ పథకాలపై అవగాహన**

కాటారం, జనవరి 17, ప్రభాతవార్త



కాటారం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో జరిగిన ప్రజా బాటలో భాగంగా సమస్యలను విద్యుత్ శాఖ అధికారులు తెలుసుకున్నారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఇంధన శాఖల మంత్రి ఆదేశానుసారం గృహజ్యోతి, వ్యవసాయ ఉచిత విద్యుత్ వినియోగదారులకు ప్రభుత్వం అందిస్తున్నందున నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపే పత్రాలను అందజేసి లబ్ధిదారులకు వివరించారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ డిఈ నాగరాజు, సర్పంచ్ కన్నీరు అరుణ-స్వామి మాట్లాడుతూ..అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూడటమే తమ లక్ష్యమని, విద్యుత్ రంగానికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ సామాన్యులపై భారం పడకుండా చూస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏఈ ఉపేందర్, లైన్‌మెన్ గూడ శ్రీనివాస్, సిబ్బంది, గ్రామస్థులు, నాయకులు, పాల్గొన్నారు.

## కొగిల్వాయిలో వ్యవసాయ విద్యార్థుల సందర్శన దామెర మండలం

జనవరి 14,ప్రభాత వార్త.



దామెర మండలంలోని కొగిలివాయి గ్రామంలో వ్యవసాయ కళాశాల వరంగల్ విద్యార్థులు సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చుక్క వనిత , ఉప సర్పంచ్ ప్రశాంత్, అసిస్టెంట్ ప్రొఫెసర్ కిషోర్ కుమార్ , రైతులు వెంకన్న, సురేష్, గోల్కొండ శ్రావణ్, తేలిక సుధీర్, రంగారెడ్డి, రామకృష్ణ ఏఈఓ, కళాశాల విద్యార్థులు పాల్గొనడం జరిగింది. కళాశాల విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని రైతులతో వారు చేస్తున్నటువంటి వ్యవసాయ పద్ధతులను మరియు యాజమాన్య పద్ధతులను తెలుసుకోవడం జరిగింది . దీనిలో భాగంగా వరి, మిరప పంట, మొక్కజొన్న మరియు పసుపు పంటలను సందర్శించి రైతులకు పలు సలహాలు సూచనలు చేయడం జరిగింది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి. వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలు పాటించి అధిక దిగుబడులు సాధించాలి అని తెలియజేయడం జరిగింది.

## వీరభద్ర స్వామి దర్శించుకున్న దేవాదాయ రీజినల్ జాయింట్ కమిషనర్

భీమదేవరపల్లి: జనవరి 13 (ప్రభాత వార్త )



శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాల్లో భాగంగా దేవాదాయ సంయుక్త కమిషనర్ రామ కృష్ణ రావు స్వామివారిని దర్శించుకున్నారు. అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి , కోడెను కట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు ఆశీర్వాదం తీసుకున్నారు. దేవాలయాన్ని సందర్శించి జాతర ఏర్పాట్లను పరిశీలించి ఆలయ కార్య నిర్వహణ అధికారి కిషన్ రావు కి సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ అశోక్ ముఖర్జీ, అర్చకులు రాజయ్య ,మొగిలిపాలెం రాంబాబు, వినయ్ శర్మ పాల్గొన్నారు.

## వైభవంగా వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాలు

భీమదేవరపల్లి: జనవరి 13 (ప్రభాతావార్త)



కొత్తకోండ వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాల్లో నాలుగవ రోజులో భాగంగా స్వామివారికి ఏకాదశి మంగళవారం రోజున స్వామివారికి లక్ష బిల్వర్చన , మహాలింగార్చన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అశోక్ ముఖర్జీ, కార్యనిర్వాహణాధికారి పి కిషన్ రావు, ధర్మకర్తలు, అర్చకులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# క్రీడలు శారీరిక,మానసిక దృఢత్వాన్ని పెంపొందిస్తాయి

జనవరి13 ప్రభాతవార్త

దామెర మండలంలో క్రికెట్ పోటీల కార్యక్రమానికి ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్ ఐపిఎస్, పరకాల ఎసిపి సతీష్ బాబు ముఖ్య అతిథిలుగా చేరుకొని పోటీలు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు శారీరిక మానసిక దృఢత్వాన్ని పెంపొందిస్తాయి అని అన్నారు.అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,పోలీస్ శాఖ ఆధ్వర్యంలో దామెర పోలీసు వారు రోడ్డు భద్రత కార్యక్రమంలో వరంగల్ ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్,పరకాల ఏసిపి సతీష్ బాబు,పరకాల రూరల్ సీఐ రంజిత్ రావు, దామెర ఎస్సై కొంక అశోక్ గారు, దామెర పోలీసు సిబ్బంది,క్రీడాకారులు,విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు భద్రత యొక్క ప్రాధాన్యత అతివేగం,మద్యం సేవించి వాహనాలు నడిపితే కలిగే నష్టాలు,హెల్మెట్ యొక్క ప్రాధాన్యత,తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు డ్రైవింగ్ అనుమతి ఇస్తే జరిగే



నష్టాల గురించి,ట్రాఫిక్ నియమాల పై వివరించారు.ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించడం వల్ల రోడ్డు ప్రమాద రహిత రాష్ట్రాన్ని నిర్మించగలమని అన్నారు. రోడ్డు భద్రతను ఒక ప్రజా ఉద్యమంగా మార్చాలని ప్రజల భద్రతే మా బాధ్యత అని తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

హసన్ పర్తి, జనవరి 13, ప్రభాతవార్త.

మంగళవారం ఉదయం 6 గంటల సమయంలో హసన్ పర్తి ప్రధాన రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో హసన్ పర్తి కే చెందిన పెద్దోళ్ళ శ్రీనివాస్ అనే కూరగాయల వ్యాపారి మృతి చెందాడు. పోలీసులు, స్థానికుల వివరాల ప్రకారం హసన్ పర్తి గ్రంథాలయం సమీపంలో కూరగాయల వ్యాపారం చేసుకుంటూ జీవనం గడుపుతున్న పెద్దోళ్ల శ్రీనివాస్ యధా ప్రకారం మంగళవారం ఉదయం వరంగల్ మార్కెట్ కు వెళ్లి కూరగాయలు కొనుగోలు చేసి టాటా ఏసీ (గళి08గనీ3265) వాహనంలో తిరిగి వస్తున్న క్రమంలో హసన్ పర్తి లో నారాయణ థియేటర్ సమీపంలో కరీంనగర్ నుంచి హనుమకొండ వైపు వెళుతున్న లారీ (తిశ27, 7719) ఎదురుగా వచ్చి ఢీకొట్టడంతో టాటా ఏసీ లో ఉన్న పెద్దోళ్ల శ్రీనివాస్(48) అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానిక పోలీసులు తెలిపారు. టాటా ఏసీ లో ఉన్న కూరగాయలు రోడ్డుపై చల్లాచెదురు కావడంతో వాటిని చూసి స్థానికులు బోరుమన్నారు. మృతుడు శ్రీనివాస కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నట్లు స్థానికులు తెలిపారు. ప్రతిరోజు ఎంతోమంది వినియోగదారులతో మంచి స్వభావంతో కలుపుగోలుగా మిగిలిన శ్రీనివాస్ హఠాత్తుగా మరణించిన విషయం తెలుసుకున్న గ్రామస్తులు పెద్ద ఎత్తున సంఘటన స్థలానికి చేరుకొని బోరుమన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నగరంలోని ఎంజీఎం కు తరలించి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అనంతరం ప్రధాన రహదారిపై ఉన్న టాటా ఏసీ ని, లారీని తొలగించి వాహనదారులకు ఇబ్బంది కలగకుండా పోలీసులు చర్యలు తీసుకున్నారు.

## కార్మిక హక్కులను హరిస్తున్న బిజెపి

### విద్యుత్ బిల్లు వెనక్కి తీసుకోవాలి

హసన్ పర్తి,, జనవరి 13, ప్రభాతవార్త.

కార్మిక కర్షక హక్కులను బిజెపి ప్రభుత్వం హరిస్తున్నదని రైతు సంఘంజిల్లా కార్యదర్శి ఏం చుక్కయ్య మంగళవారం ఆగ్రహం వ్యక్తం చేశాడు. సిఐటియు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కార్మిక,కర్షక పోరుయాత్ర,జీపుజాతా మంగళవారం హసన్పర్తి మండలంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ముగింపు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా చుక్కయ్య మాట్లాడుతూ... వ్యవసాయ రంగాన్ని సర్వనాశనం చేసే సీడ్ బిల్లు (విత్తన బిల్లు) ముసాయిదాను, విద్యుత్ బిల్లును వెనక్కి తీసుకోవాలని, జిఆర్ఎంజి చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జనవరి 19న దేశవ్యాప్తంగా అన్నిగ్రామాల్లో, మండలాల్లో ఆందోళనలు జయప్రదం చేయాలని, కార్మిక సంఘాలను అరికట్టడానికి, కార్మిక వర్గ ఉద్యమాన్ని నియంత్రించేందుకు నాలుగు లేబర్ కోడ్‌లను కేంద్రం రూపొందించిందనీ లేబర్ కోడ్‌లను పార్లమెంటులో ఆమోదించినప్పటి నుండి దేశ కార్మికులు ఐదు భారీ సార్వత్రిక సమ్మెలను నిర్వహించారు. 25 కోట్ల మంది కార్మికులు పాల్గొన్నారు అని ఆయన తెలిపారు. ఫిబ్రవరి 12న జరిగే సార్వత్రిక సమ్మెతో పాలక వర్గాన్ని



గద్దదించాలని పిలుపునిచ్చాడు పిలుపునిచ్చాడు. అన్ని వ్యూహాత్మక ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రజా సేవలను ప్రైవేటీకరించడం, దేశీయ, విదేశీ బడా కార్పొరేట్‌లకు విక్రయించే ఎజెండాను మోడీ ప్రభుత్వం కొనసాగిస్తోందని. తద్వారా స్వదేశీ పారిశ్రామిక వృద్ధి, స్వావలంబన, ఆర్థిక వ్యవస్థను ప్రమాదంలో పడేస్తోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలోవ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మరాజుల రాములు,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొట్లచక్రపాణి సిఐటియు. జిల్లా పుల్ల అశోక్ , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు వేలు రజిత సిఐటియు నాయకులు ఉడుత శ్రీవాణి, సందెలబిక్షపతి బొంకురి నాగరాజు, లోకి శ్రీను,శ్రీలత రజిత కమలరజితపాల్గొన్నారు.

# యువత,విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహించాలి

కాజిపేట్ జనవరి13(ప్రభాతవార్త)

58వ జాతీయ సీనియర్ ఖోఖో క్రీడా పోటీల నిర్వహణ భాగంగా తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫిట్ కార్పొరేషన్ చైర్మన్, కోకో సంఘం రాష్ట్ర అధ్యక్షుడుజంగా.రాఘవరెడ్డి మంగళవారం మాట్లాడుతూ ఖో ఖో ఆట అనేది ఒక జట్టుఆట,ఇందులో ఛేజింగ్, డిఫెండింగ్ ఉంటాయి.ఇది చాలా వేగంగా, ఉత్సాహంగా సాగే ఆట అని కాబట్టి ఇది పూర్తి స్థాయి శారీరక మానసిక వ్యాయామంలా పనిచేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే డ్రగ్స్ నివారణ కోసం యువతరం డ్రగ్స్ వైపు పోకుండా,వాట్సాప్,ఫేస్బుక్,ఇన్స్టాగ్రామ్ అలవాటు పడకుండా క్రీడల వైపు మళ్ళించడం కోసం యువతరంలో నైపుణ్యాన్ని వెలుకి తీయడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తుంది. క్రీడలలో కూడా రిజర్వేషన్ శాతం పెంచడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయనుంది.ఖో ఖో ఆట శరీరానికి చాలా మంచిది, ఎందుకంటే ఇది వేగంగా పరుగెత్తడం,తప్పించుకోవడం, వ్యూహాలు పన్నడం వంటివి కలిగి ఉంటుంది. ఇది శారీరకంగా దృఢంగా చేస్తుంది, కండరాల బలం పెంచుతుంది, వేగం, చురుకుదనం, ఏకాగ్రత, సహకారం, సామాజిక నైపుణ్యాలను మెరుగుపరుస్తుంది, గుండె ఆరోగ్యానికి మంచిది, మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది, మరియు ఓర్పునుపెంచుతుంది.ఫిట్‌నెస్ మెరుగుపరచడానికి,జట్టుగా కలిసి ఆడేందుకు, మానసిక ఉల్లాసం కోసం యువత ఖో ఖో కబడ్డీ,తెలుగు రాష్ట్రాలలో ముఖ్యంగా ఆడేఆట,జట్టుకృషి,వేగం,శక్తిని,పెంచుతుంది.సామాజిక నైపుణ్యాలు జట్టుగా కలిసి పనిచేయడం, నాయకత్వం,నేర్పుతుంది.యువతకు ప్రోత్సాహం మంచి శిక్షణతో రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించే అవకాశం.ఉంది అన్నారు. కాబట్టి యువతరం మత్తువీడిమైదానంలోకి రావాలనిపిలుపునిచ్చారు.

